08-02Pg1exHMNWJQE:Layout 1 2/8/23 12:26 AM Page 1

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 8, పేజీలు : 10+6 వెల : 6.50

గడపగడపకూ వెళ్లండి: ఎంపీలకు ప్రధాని సలహా

అదానీ కోసం రూల్స్ మార్చేశారు: రాహుల్

5లో



చావులోనూ వీడని బంధం

# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

## టర్కీలో 4 వేలు, సిరియాలో రెండువేలు దాటిన మృతులు

### ఆస్పత్రుల్లో విలవిల్లాడుతున్న వేలాదిమంది

### బాధితులకు అండగా భారత్ నుంచి సహాయక బృందాలు

### మృతుల సంఖ్య 20 వేలు దాటవచ్చని డబ్ల్యుహెచ్ఒ అంచనా

**అంకారా, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియాదేశాల్లో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య మంగళవారానికి భారీగా పెరిగింది. సోమవారం తెల్లవారుజామున మొదటి ప్రకంపనలు రాగా, ఆ తర్వాత 200కుపైగా సార్లు వరుస ప్రకంపనలు సంభవించడంతో ఆ రెండు దేశాల ప్రజలు ఊపిరి బిగపట్టుకొని జీవిస్తున్నారు. మంగళవారం రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 5 వేలకుపైగా నమోదైంది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. శిథిలాలను తొలగించేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) పేర్కొంది. 20 వేలమందికిపైగా మరణించి ఉంటారని అంచనా వేసింది. ఒక్క టర్కీలోనే ఇప్పటివరకు 4 వేలకుపైగా మరణించారని ఓ సహాయక సంస్థ తెలిపింది. సిరియాలో మరణాలసంఖ్య 1600 దాటిందని తెలిపింది. టర్కీలో 20వేల మంది, సిరియాలో 2వేలమంది గాయపడ్డారని పేర్కొంది.వరుస ప్రకంపనాలతో ఇరుదేశాల్లోనూ వేలాదిభవంతులు నేలమట్టమయ్యాయి. ≫2

## రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ అంచనాలను అనుసరించి రూ.4,42,442 కోట్లు అప్పు కలిగి ఉంది.తాజాగా 2023 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రకారం ఈ లెక్కలను చెబుతున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి రాజ్యసభలో వెల్లడించారు.రాష్ట్రం అప్పుల గురించి తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాచారం అందించారు.2019లో రాష్ట్ర అప్పులు రూ.2,64,451 కోట్లు ఉంది. 2020లో రూ.3,07,671కోట్లు .2021లో రూ.3,53,021 కోట్లు,2022 సవరించిన అంచనాల తరువాత రూ.3.83,718 కోట్లు ఉంది.2019 తరువాత పోల్చితే ఏపీ అప్పులు గణనీయం పెరిగాయని పార్లమెంటు వెలుపల మీడియాతో ఎంపీ కనకమేడల వ్యాఖ్యానించారు. 2019తో పోల్చితే ప్రస్తుతం ఏపీ అప్పు దాదాపుగా రెండింతలు పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.ఏపీ ≫2

# 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్



**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** అప్పులతో ఆంధ్రప్రదేశ్ పేరును మారుమోగిస్తున్న ముఖ్యమంత్రికి నా ప్రత్యేక శుభాకాంక్షలు అంటూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. వ్యక్తిగత ఆస్తుల పెంపుదలను పెంచుకునే ప్రయత్నం చేస్తూనే ఉండాలని, రాష్ట్ర ప్రగతి, ఆర్థిక వ్యవస్థ ఏమైనా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మరో ప్రకటన చేస్తూ రోజుకు 205.75 కోట్ల అప్పులు తీసుకుని వస్తున్నారని, దీనిపై రోజుకు 65 కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నారని వివరించారు. ఉద్యోగులకు జీతాలు. పెన్షనర్లకు పింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రపాలన సాగుతోందని ఆయన అన్నారు. దీనిపై కాగ్ పూర్తి స్థాయి సమాచారాన్ని వెల్లడించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెల్లడి చేయాలని ఆయన కోరారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకువస్తున్న అప్పులు, ప్రభుత్వ గ్యారెంటీతో వచ్చే అప్పులు కూడా కలిపి లెక్కవేస్తే ఆ మొత్తం 5 వందల కోట్ల రూపాయలు దాటినా ఆశ్చర్యపోనవసరంలేదని ఆయన అన్నారు. ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు అప్పులు చేస్తు ≫2

# 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?



### యేడాదిగా ఎక్కడి పనులు అక్కడే

### టిటిడి నుంచి ఊసేలేని నిధులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలక్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా మళ్లీ ఆగిపో వడంతో "బాలాజీ రిజర్వాయర్"కు నీరుచేరేదె ప్పటికో?! వినియోగంలోకి ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడు తిరుపతి వాసుల్లో చర్చనీయాంశంగా మారింది. గత తెలుగుదేశం ప్రభుత్వం నుంచి బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు మొదలుపెట్టారు. 2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అటు ప్రభుత్వం ఇటు టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు సాగి ఆగిపోయాయి. ఈ పనులు ఏ కారణంతో ఆగాయనేది అధికారవర్గాలు సమాచారం ఇవ్వలేకపోతున్నా రిజర్వాయర్‌కు అడుగడుగునా అడ్డంకులు తగిలి ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి లేకపోలేదనేది జనంలో చర్చ. ప్రసిద్ధ ప్రపంచ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు దేశ విదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు రోజువారీగా వస్తుంటారు. పెద్దసంఖ్యలో భక్తుల అవసరాలకు నీటిసరఫరా జరగాలి. వర్షాభావ పరిస్థితుల్లో కొండపై జలాశయాల్లో సరిపడే నీరులేకపోతోంది. దీంతో ఇదే నీటిఎద్దడి 2015లోనూ తిరుమలలో ఎదుర్కొన్నారు. అలాగే నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ పనులు 2018లోనే మొదలయ్యాయి. మళ్లీ ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయి. 2019వ సంవత్సరం తరువాత వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భం డ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధారతీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రధాన రిజర్వాయర్లలోని నీరు ఏడాది వరకు సరిపోతుంది. దేవుని ఆశీస్సులతో మళ్లీ ఈ ఏడాది వర్షాలుకురిస్తే జలాశయాలకు పూర్తిస్థాయిలో నీరుచేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బాలాజీరిజర్వాయర్ గురించి పక్కనపెట్టేశారు. ప్రస్తుతం తిరుమలకు ఐదు ప్రధాన జలాశయాల నీటిని అవసరాలకు ≫2

# పెట్టుబడుల వరద



## రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమలు

## కృష్ణాజిల్లా మల్లవోలులో ఇథనాల్ తయారీ

## పూడికమడకలో కొత్త ఎనర్జీ పార్కు: సీఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి7 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా పెట్టుబడులకు ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆసక్తి చూపుతున్నాయనిసంస్థల నిర్మాణం చేపట్టనున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిశ్రమలు పెట్టేవారికి మౌలిక సదుపాయాల కల్పనతో సహా ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు..సీఎం జగన్ అధ్యక్షతన సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆయన పలుఅంశాలపై స్పష్టతను ఇచ్చారు. పలు భారీ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలను ఆమోదించారు. అనుకున్న సమయంలో ప్రతిపాదిత పరిశ్రమలు పూర్తి చేసిన వారికి సహకారం ఇవ్వాలన్నారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలో 3300 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తూ కృష్ణా జిల్లా మల్లవోలులో ఇథనాల ఇంధనం తయారీ ముందుకు వచ్చిన విశాఖ అవిశా పుడ్స్, ప్యూయల్స్‌కు సమావేశం ఆమోదం తెలిపింది.ఈ పరిశ్రమపెట్టుబడికి రూ.498.84కోట్లు అవుతుంది. కడియం వద్ద రూ.3400కోట్లు పెట్టుబడితో ఆంధ్ర పేపర్స్ మిల్లు ప్రతిపాదనకు సమావేశంలో ఆమోదం తెలిపారు.ఈ పరిశ్రమ ద్వారా 2100మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.అనకాపల్లి జిల్లా పూడికమడకలో న్యూ ఎనర్జీ పార్కును రెండు విడతల్లో రూ.1,10,000 కోట్లు పెట్టుబడితో నిర్మించడానికి అనుమతినిచ్చారు.ఇందువలన మొత్తం రెండు విడతల్లో 61000 మందికి ఉపాధి లభిస్తుంది.వీటి వలనకలిగే ప్రయోజనం ప్రజలకు తెలియాలన్నారు.సమావేశంలో సీఎం జగన్ మాట్లా డుతూ శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు,ఫర్రో అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915,43 కోట్లు,పుంగనూరులో 171.96 కోట్లు పెట్టుబడుల వస్తున్నాయి.మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది.ఉక్కు, ఇంధన రంగం,ఎలక్ట్రానిక్,మారెట్కింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులును పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో తాజాగా సుమారు రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.గతంలో అనుమతించిన కడపలో రూ. 29,985 కోట్లు స్టీల్ నిర్మాణంతో రాయలసీమ ముఖచిత్రం మారుతుందన్నారు.స్టీల్‌ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయన్నారు.తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు,అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.ఈ సమావేశంలో తొలుత సీఎం జగన్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమతించిన ప్రతిపాదనలను అనుసరించి రాష్ట్రం పారిశ్రామికరణ దిశలో ముందడుగులు వేస్తోంది. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ముందుకు నడిపించేందుకు అత్యంత ఆసక్తిని పలు రాష్ట్రాలకు చెందిన సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు.సమావేశంలో కడప జిల్లా సున్నపురాళ్ళపల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది.రెండు విడతల్లో ≫2

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!



అప్పర్‌భద్ర లిఫ్ట్ వద్ద సొరంగం నిర్మిస్తున్న దృశ్యం

### ఎడారిగా మారనున్న రాయలసీమ

### హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి ఆయకట్టకు దెబ్బ

### సీమకు తూట్లు పొడిచిన బిజెపి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** కర్ణాటకలో తుంగభద్ర జలాశయంకు ఎగువ భాగంలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300కోట్లు కేటాయించడంతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం , కడప జిల్లాల నీటి వనరులకు సమస్యగా మారనుంది. ఒక్క అనంతపురం జిల్లాలోని హెచ్‌ఎల్‌సి ఆయకట్టు, కర్నూలు జిల్లాలోని ఎల్‌ఎల్‌సి ఆయకట్టు దశాబ్దాల కాలం నుంచి సమస్యలో ఇరుక్కుపోయింది. తుంగభద్ర జలాశయం నుంచి నిర్ణయించిన కోటా నీరే రాక హెచ్ ఎల్సి, ఎల్‌ఎల్‌సి ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాల్లో హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి ఆయకట్టు రైతులతోపాటు మిగతా రైతుల్లో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీశైలం జలాశయం, లోతట్టు ప్రాంతం నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా హంద్రీనీవాసుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఓ మోస్తారు నీరు అందిస్తోంది. సాగు నీటితోపాటు తాగునీటి అవసరాలు కూడా హంద్రీనీవా జలాశయం కొండంత అండగాఉంది. ఒకవైపు హెచ్‌ఎల్‌సి, మరోవైపు హంద్రీనీవా పథకం వల్ల అనంతపురం జిల్లాలో సాగునీటి వనరులు మెరుగవుతున్నాయి. రెండు మూడేళ్లుగా నిధుల లేమితో హంద్రీనీవా ముందుకు అడుగులు పడటం లేదు. హెచ్‌ఎల్‌సి ఆధునీకరణ కావడం లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే గోరు చుట్టుపై గొడ్డలి వేటన్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లుకేటాయించడంతో రాయలసీమ రైతుల్లో భయానక వాతావరణం నెలకొంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విజయవంతం అయితే తుంగభద్ర జలాశయానికి నీరు తగ్గుతుంది. ఆ ప్రభావం రాయలసీమతోపాటు ఆంధ్ర, తెలంగాణపై కూడా పడే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయానికి నీరు తగ్గే అవకాశం ఉంది. అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం కొన్నేళ్లుగా నిర్మాణం సాగుతోంది. ఇప్పుడు కొత్తగా భద్ర నదిపై అప్పర్‌భద్ర ప్రాజెక్టును కర్ణాటక కట్టలేదు. కొన్నేళ్లుగా నిబంధనలను ఉల్లంగిస్తూ ఆంధ్ర, కర్ణాటక విజ్ఞప్తులను పెడ చెవిన పెడుతూ అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి సొరంగాలను కూడా పూర్తి చేస్తోంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టును మరింత విస్తరించి నాలుగు జిల్లాల్లో నీటి వనరులను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్రం 5,300 కోట్లు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఎన్నికలు ముంచుకొస్తున్నందున నాలుగురాష్ట్రాల్లో మెజార్టీ సీట్లు సాధించాలన్న లక్ష్యంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వంతపాడినట్లు కనిపిస్తోంది. కర్ణాటకలో అప్పర్ ≫2

# శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

## రోజుకు 1075 దర్శన టిక్కెట్లు

## ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం

**సచివాలయం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** శ్రీశైలం వెళ్లేభక్తులు, యాత్రికులు, ప్రయాణికులకు ఎటువంటి అవాంతరం లేని దర్శనం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ (ఏపిఎస్ ఆర్టీసీ) ఆకర్షణీయమైన ప్రత్యేక ప్యాకేజీని ఫిబ్రవరి 9, 2023 నుండి అమలులోకి రానున్నదని ఏపి ఎస్‌ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. దేవాదాయశాఖ ద్వారా వచ్చే యాత్రికులు, భక్తులు, ప్రయాణికులకు స్పర్శ, శీఘ్ర, అతి శీఘ్రదర్శన సౌకర్యాలు కల్పిస్తారన్నారు. అయితే ఈ రోజు వరకూ కూడా ఇలా దేవాలయాలను సందర్శించే భక్తులు ఆలయ కౌంటర్‌లో లేదా దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా దర్శన టికెట్‌లను కొనుగోలు చేయవలసి ఉంటుంది. అయితే ఈనెల 9నుండి ఏపిఎస్ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు ప్రతి రోజు 1075దర్శన టిక్కెట్లు కేటాయించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం తెలిపారన్నారు. దీని వలన ఏపిఎస్‌ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఏపిఎస్‌ఆర్టీసీ వైబ్‌సైట్ ద్వారా లేదా బస్సు లోపల ఈ దర్శన టిక్కెట్‌లను పొంది దర్శనానికి వెళ్ల వచ్చునన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలానికి ప్రతి రోజు 95 బస్సు సర్వీసులను ఏపిఎస్‌ఆర్టీసీ నడుపుతుందన్నారు. దర్శనానికి వెళ్లేభక్తులు 15 రోజులు ముందుగానే ఈ టిక్కెట్‌లను బుక్ చేసుకోవచ్చునన్నారు. కనిష్టంగా ఒక రోజు ముందు వరకూ ఈ అడ్వాన్స్ టిక్కెట్లు ఆర్టీసీ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోనే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం ఒకముఖ్యమైన పుణ్యక్షేత్రం. శ్రీశైలంలో ఉన్న శ్రీ భ్రమ రాంబమల్లికార్జున దేవాలయం శివుని పన్నెండు జ్యోతిర్లింగాలల్లో ఒకటి మరియుపద్దెనిమిది శక్తి పీఠాలలో ఒకటి అన్నారు. తిరుపతి వెళ్లే ≫2



ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద జి-20 బృందం

# 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

## వేలాడే స్తంభాన్ని చూసి హర్షం

## ఆలయం అద్భుతమన్న ప్రతినిధులు

**లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని జి-20 విదేశీప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం పావగడ నుండి లేపాక్షి ఆలయ సందర్శనకు జి-20 విదేశీ ప్రతినిధులు విచ్చేశారు.ముందుగా లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలలతో వారిని సత్కరించి పూర్ణకుంభంతో జి-20 విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఆ తరువాత లేపాక్షి ఆల యంలోకి వెళ్లిన జి-20 విదేశీ ప్రతినిధులకు అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్యప్రకాష్,కమలహాసన్ ≫2



మంగళవారం లేపాక్షి ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న జి-20బృందం

# 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

లు లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయ నిర్మాణం, కట్టడాలు, సభామండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి వున్న ప్రాధాన్యత, కుడ్య వర్ణచిత్రాలు, శిల్పసందప, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, న్యాటమండపం, సీతమ్మపాదం,భోజనశాల, వేలాడే స్తంభం, 680 స్తంభాలు, తదితర వివరాలను జి-20 విదేశీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ సందర్భంగా లేపాక్షిఆలయాన్ని సందర్శించిన జి-20 విదేశీ ప్రతినిధులు ఆలయం అద్భుతమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి తెలుసుకుని ఆశ్చర్యచకితులయ్యారు. రాతిపైన చెక్కిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణం కాలం నాటి చరిత్ర తెలుసుకోగా జటాయువు పక్షి విగ్రహం చూసి పరవశులయ్యారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం, వేలాడే స్తంభం, తదితర స్థలాల్లో జి-20 విదేశీ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. లేపాక్షి ఆలయం సందర్శన సందర్భంగా తిలకించిన దృశ్యాలను వారి సెల్‌ఫోన్లలో బంధించారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లేపాక్షి ఆలయం నుండి బయలుదేరి వెళ్ళి అతి పెద్ద ఏకశిలానంది విగ్రహాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు తిలకించారు. జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్‌కలెక్టర్, అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు వీడ్కోలు పలికారు. జి-20 విదేశీ ప్రతినిధులు లేపాక్షి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ డాక్టర్ గోపినాథ్‌జన, డివైఎస్ఎఇ కె.వీరాంజినేయులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు డివిబోయి, పి.శ్రీనివాసరావు, ఎ.భానుప్రకాష్ వర్మ, అనంతపురం సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ పి.బాలకృష్ణారెడ్డి,ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పిలు భవ్య కిషోర్, టిడి. యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

భక్తులు, యాత్రికుల కోసం ముందస్తు రిజర్వేషన్ టిక్కెట్‌లతో పాటు 1000 శీఘ్ర దర్శన టిక్కెట్‌లను ఏపిఎస్ఆర్టీసీ ఇప్పటికే అందిస్తుందన్నారు. అదే విధంగా ప్రముఖ దేవాలయమైన శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం సరికొత్త ప్యాకేజీని ఏపిఎస్ఆర్టీసీ అందుబాటులోకి తీసుకు వస్తుందని ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442కోట్లు

ప్రభుత్వం చేస్తున్న అప్పులు మితిమీరి ఉంటున్నాయన్నారు. రుణం తెచ్చిన నిధుల వినియోగం కుడా సక్రమంగాలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని పూర్తిగా దివాళాతీయించే దిశలో సీఎం జగన్ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం అప్పుల చిట్టాను పార్లమెంటు సాక్షిగా విప్పి చెప్పిందన్నారు. ఈ పరిస్థితులకు ఏపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు.

# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి బాధితులు ఆర్తనాదాలు చేస్తుండటంతో పరిస్థితి భయానకంగా మారింది. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓచోట ఏడేళ్ల బాలికను శిథిలాల నుంచి రెస్క్యూ సిబ్బంది బయటకు తీయగా..ఆ బాలిక బయటకు రాగానే మా అమ్మ ఎక్కడ..? అని అడగటంతో రెస్క్యూ సిబ్బంది నివ్వెర పోయారు.

**తీవ్రంగా దెబ్బతిన్న లిమాక్ ఓడరేవు, గ్యాస్ పైపు లైన్లు :** మధ్యధరా సముద్రంలోని టర్కీ నగరం ఇసికందరన్‌లోని లిమాక్ ఓడరేవు భూకంపం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ కంటైనర్లను ఉంచిన ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. దాంతో, భారీగా అగ్ని కీలలు ఎగిసి పడుతున్నాయి. టర్కీలోని విద్యుత్ వ్యవస్థ, సహజవాయు పైపు లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గాజాయాంటెప్, హాటే, కహ్రామన్మరాస్ ప్రావిన్సులకు పైపులైన్ ద్వారా జరిగే గ్యాస్ సరఫరాలను నిలిపివేసినట్లు టర్కీ ప్రభుత్వరంగ పైపులైన్ ఆపరేటర్ బోటాస్ తెలిపింది. కహ్రామన్మరాస్‌లోని పైపులైన్ భూకంప కేంద్రానికి అత్యంత సమీపంలో ఉండటంతో తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపింది. దాంతో, ఆస్పత్రులు, ఆహారశాలలకు గ్యాస్ సరఫరా, విద్యుత్ పునరుద్ధరణకు అత్యవసర సేవల కింద చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. తమ మొబైల్ విద్యుత్ ప్లాంట్లను ఆయా ప్రదేశాలకు పంపినట్లు టర్కీ విద్యుత్ కార్పొరేషన్ తెలిపింది.

**కూలిన జైలు భవనం, పారిపోయిన ఐఎస్ ఉగ్రవాదులు :** సిరియాలో భూకంపం ఓవైపు అక్కడి ప్రజల జీవితాల్లో విషాదం నింపగా..మరోవైపు భూకంపానికి ఓ జైలు భవనం కూలిపోగా.. అదే అదనుగా భావించిన ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు జైలు అధికారులపై తిరగబడి పారిపోయారు. నైరుతి సిరియాలోని రాజో ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అక్కడి జైలులో దాదాపు 2వేలమంది ఖైదీలున్నారు. వారిలో దాదాపు 1300మంది ఐఎస్ ఉగ్రవాదులే. భూకంపానికి జైలు భవనం కూలిపోవడంతో అందులోని ఖైదీలు కొందరు తిరగబడ్డారు. ఆ క్రమంలో 20మంది ఐఎస్ ఉగ్రవాదులు పారిపోయారని జైలు అధికారులు తెలిపారు. జిహాదీలను విడిపించడం కోసం కొన్ని వారాల క్రితం అక్కడి రాఖా జైలుపై దాడి జరిగింది. వారాల వ్యవధిలోనే భూకంపం రావడంతో తాజా ఘటన జరిగింది.

**టర్కీ, సిరియాలకు భారత సహాయక బృందాలు:** భారీ భూకంపంతో అల్లకల్లోలంగా మారిన టర్కీ, సిరియా దేశాల్లోని ప్రజల్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం తనవంతు సాయాన్ని అందిస్తోంది. శిథిలాల్లో చిక్కుకున్న బాధితుల్ని వెలికి తీసేందుకు నిపుణులైన ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు, వారికి అవసరమైన పరికరాలు, బాధితులకు ఔషధాలు, ఇతర సామగ్రిని భారత ప్రభుత్వం పంపిస్తోంది. ఇప్పటికే కొన్ని బృందాలు టర్కీకి చేరుకున్నాయి. మంగళవారం ఉదయం వాయుసేనకు చెందిన సి17ఐఎఎఫ్ విమానంలో 50మంది సిబ్బందితోపాటు అవసరమైన సామగ్రినిపంపించారు. ఆ తర్వాత కాసేపటికే రెండో విమానం కూడా బయలుదేరింది. వైద్యులు, ఇతర సహాయక సిబ్బందితో మరో రెండు విమానాలను కూడా పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టర్కీ, సిరియాల్లో సహాయక చర్యలను భారత విదేశాంగశాఖ పర్యవేక్షిస్తోంది. టర్కీ, సిరియాలకు సహాయక బృందాలను పంపిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) ఇప్పటికే ప్రకటించింది.

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!

భద్ర, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తుంగ, భద్ర నదుల నుంచి నీటిని తోడి కర్ణాటకలోని చిత్ర దుర్గ, తుమకూరు, దావనగెరె, చిక్కమంగళూరు జిల్లాలకు సాగు నీటిని అందించాలన్న లక్ష్యంగా ఉన్నారు. 2,25,515 హెక్టార్లకు సాగు నీరు అందించాలని పథకం రూపొందించారు. అందులో భాగంగా 367 చెరువులను కూడా నింపనున్నారు. భద్ర నదిపై కర్ణాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలుబండ డైవర్స్ స్కీం కింద ఉన్న ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ విషయంలో ఆంధ్రతోపాటు తెలంగాణ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విమర్శనాత్మకంగా మారింది. తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు హెచ్ఎల్‌సి, కర్నూలు జిల్లాకు ఎల్ఎల్‌సి ఉంది. తుంగభద్ర జలాశయంకు రాబోయే రోజుల్లో నీరుతగ్గితే.. ఆ ప్రభావం హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సిపైనే కాకుండా హంద్రీ నీవాపై కూడా పడే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాలోని 26,75,764 ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో 1,45,236 ఎకరాలకు సాగు నీరు అందుతోంది. హెచ్ఎల్‌సి ద్వారానే సాగు నీరు అందుతోంది. ఈ మధ్య కాలంలో హంద్రీనీవా వల్ల హెచ్ఎల్‌సి ఆయకట్టు పరిస్థితి, అనంత రైతుల పరిస్థితి మెరుగవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు రాయలసీమ రైతులకు ఉపయోగపడే విధంగా తుంగభద్ర వరద కాలువ లాంటి పథకాన్ని ప్రవేశ పెట్టి అందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి ప్రత్యామ్నాయంగా కర్ణాటక రైతులకు ఉపయోగపడే విధంగా ఏమైనాచర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో రాయలసీమ బిజెపి నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయని సీమ ప్రజానీకం నిలదీసే రోజులు దగ్గరున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుత లోక్‌సభ సమావేశాలు జరుగుతున్నందున వైసీపీ, టీడీపీ లోక్‌సభ సభ్యులు ఇతరపార్టీల సభ్యులను కలుపుకుని ఈ సమస్యపై గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రమాణ స్వీకారం చేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్కరాజు రామారావు

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్కరాజు రామారావు ఎన్నికయ్యారు. మంగళవారం ఆంధ్ర రత్న భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకనాడు యువజన కాంగ్రెస్‌లో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలేనన్నారు. ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు తూచా తప్పకుండా ఆచరిస్తూ, పార్టీ ఎదుగుదలకు, పార్టీ ఉన్నతి గతులకు మీరు ఉపయోగపడితేనే పదవుల వెంట మీరు పరుగు తీయకుండా, పదవులే మీ చెంతకు వస్తాయన్నారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీకృష్ణ అల్లవారు, ఎఐసిసి కార్యదర్శులు మరియు ఏపి రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు.

# 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?

వినియోగిస్తున్నారు. ఇదేగాక కళ్యాణిడ్యామ్ నుంచి కూడా నీటిని పంపింగ్ చేసుకుంటారు. అయితే ప్రస్తుతానికి అవసరం లేనందున తిరుమలలో తాగునీటి సమస్య లేదు.

**శాశ్వతనీటి సమస్యపరిష్కారానికే 'బాలాజీరిజర్వాయర్':** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీరిజర్వాయర్‌ను చేపట్టాలని ప్రతిపాదనలు,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వ్‌ఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలాకాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తి స్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని భావించారు. ఇదే ఆలోచనతో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా బాలాజీరిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో చేపట్టి పనులు పూర్తిచేసేందుకు సుముఖత చూపారు. ఈ విషయంగా మూడేళ్ళ క్రిందట నీటిపారుదలశాఖ ఇం జనీర్లు, టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో కలసి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి కూడా ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చినా ఈ రిజర్వాయర్ నుంచి మల్లిమడుగు మీదుగా కళ్యాణిడ్యామ్‌కు తరలించి 35కిలోమీటర్ల మేర క్యాచ్‌మెంట్ ఉంటుందని, తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. టిటిడి బోర్డు ఈ రిజర్వాయర్‌కు నిధులు విడుదల చేసి ముందుచూపుతో వ్యవహరిస్తే తిరుమలకు రానున్న రోజుల్లో నీటిసమస్య ఎదురయ్యే పరిస్థితి ఉండదని ఇంజనీరింగ్ విభాగం నిపుణుల అభిప్రాయం. మరీ ఈ రిజర్వాయర్‌పై టిటిడి బోర్డు నిర్ణయం ఏమిటనేది చూడాల్సిందే.

# తెలంగాణలో తాజా కరోనా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి7:**రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,532 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3916 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,28,185మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,394 మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:07/02/23**

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 459432 | 1st Prize Rs.100000/- 943851 |
| 2nd Prize Rs.7000/- 63507 | 2nd Prize Rs.7000/- 00924 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01140 06530 16661 16985 23150 | 34482 63753 73013 73638 78362 |
| 30219 32766 53492 70934 79306 | 83939 84752 87905 91940 96316 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0375 0557 0567 2818 3122 4102 5854 | 0048 0127 0873 2277 4164 4389 5175 |
| 6175 9239 9419 | 5215 5368 6163 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1255 2579 3548 5271 5423 6202 6247 | 0072 0287 0349 0682 1525 2626 5270 |
| 8428 8669 9970 | 5752 8200 9283 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 1690 3303 4653 6214 7720 8988 | 0050 1511 2633 4511 6209 6912 8681 |
| 0245 1731 3313 4835 6237 7776 9003 | 0305 1535 2686 4692 6213 7166 8824 |
| 0309 1859 3318 4879 6607 7988 9058 | 0374 1558 2851 4813 6242 7252 8880 |
| 0311 1905 3337 4971 6728 8109 9151 | 0383 1560 2921 5042 6298 7330 8897 |
| 0329 1949 3367 5263 6819 8141 9154 | 0687 1691 3026 5527 6353 7484 9071 |
| 0732 1969 3384 5294 6872 8200 9269 | 0693 1752 3069 5591 6390 7673 9121 |
| 0752 2093 3385 5383 6934 8316 9364 | 0787 1786 3207 5672 6420 7674 9636 |
| 0809 2291 3437 5533 7116 8404 9401 | 0819 1970 3268 5718 6467 7699 9759 |
| 0835 2321 3529 5633 7177 8594 9424 | 1043 2238 3422 5732 6637 7917 9940 |
| 0872 2436 3591 5636 7343 8686 9936 | 1118 2246 3861 5797 6668 7924 9969 |
| 0881 2651 3704 5732 7479 8733 | 1170 2288 3997 5939 6698 8016 |
| 1277 2846 3942 5734 7509 8814 | 1229 2447 4014 6096 6702 8233 |
| 1343 2904 3964 5855 7523 8947 | 1414 2458 4029 6137 6753 8279 |
| 1357 2960 4010 5857 7655 8955 | 1423 2547 4185 6166 6804 8380 |
| 1457 3229 4086 5872 7676 8983 | 1477 2556 4187 6167 6829 8511 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:07/02/23**

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 682928 | 1st Prize Rs.100000/- 845965 |
| 2nd Prize Rs.7000/- 26193 | 2nd Prize Rs.7000/- 77758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11177 17366 31503 34352 48843 | 01021 06582 08977 20128 24313 |
| 63158 63889 72914 74839 82670 | 29396 31687 59944 74198 74732 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0266 0428 2284 3434 4183 4662 5076 | 0700 2707 4122 5510 6147 7530 8211 |
| 6528 8171 8827 | 8746 8905 9053 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 1665 1961 2137 2242 3802 4560 | 2245 2276 2866 3016 4449 4524 4774 |
| 7103 7917 9931 | 5857 5917 7567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1995 3271 4760 6228 7263 8933 | 0062 1501 2649 4136 6187 7881 9702 |
| 0544 2089 3392 4769 6352 7274 9025 | 0098 1535 2777 4250 6448 8037 9739 |
| 0569 2456 3454 4859 6388 7749 9100 | 0222 1625 3193 4779 6514 8087 9741 |
| 0702 2502 3852 4905 6513 7827 9147 | 0244 1634 3242 4792 6684 8098 9761 |
| 0834 2515 3995 4974 6535 7828 9185 | 0311 1668 3262 5093 6799 8157 9833 |
| 1076 2604 4049 5089 6569 8157 9396 | 0583 1720 3294 5198 6834 8665 9883 |
| 1194 2632 4088 5255 6804 8287 9565 | 0638 1737 3338 5281 6897 8702 9914 |
| 1219 2803 4092 5321 6882 8393 9688 | 0832 1842 3367 5677 7085 8721 9920 |
| 1347 2851 4266 5358 6951 8404 9714 | 0838 1845 3411 5698 7102 8931 9947 |
| 1455 2990 4349 5490 6969 8544 9933 | 1244 1858 3412 5708 7204 9001 9970 |
| 1464 2999 4350 5594 7038 8570 | 1284 1999 3438 5785 7284 9112 |
| 1599 3029 4512 5954 7087 8613 | 1304 2005 3866 5895 7294 9178 |
| 1699 3089 4522 5984 7097 8636 | 1319 2060 3920 5950 7427 9183 |
| 1711 3146 4633 6092 7162 8656 | 1382 2333 3954 5954 7460 9414 |
| 1723 3163 4718 6101 7230 8831 | 1442 2403 4071 6023 7657 9434 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:07/02/23**

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 374674 | 1st Prize Rs.50000/- 232687 |
| 2nd Prize Rs.7000/- 26223 | 2nd Prize Rs.7000/- 59746 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31509 36771 42151 53069 58044 | 36404 53492 61519 74675 88845 |
| 71419 85534 89490 92448 96545 | 88923 90696 91506 93939 97784 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0536 0583 1950 2025 3947 4129 5575 | 0129 0754 3144 3534 3790 4671 6871 |
| 6336 6386 6886 | 7091 7870 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2380 2630 4696 5070 5944 6303 6704 | 0832 4390 5087 6891 7023 7245 7467 |
| 9674 9812 9993 | 8422 8649 9808 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1662 3124 4423 6120 7123 8874 | 0069 1634 3412 4402 5689 6722 8302 |
| 0106 1759 3157 4570 6130 7144 8910 | 0125 1711 3544 4439 5723 6754 8365 |
| 0308 1851 3231 4619 6151 7332 9065 | 0135 1809 3601 4440 5775 6926 8456 |
| 0383 1865 3278 4728 6186 7621 9464 | 0321 1849 3614 4504 5853 6937 8711 |
| 0435 1953 3391 4831 6248 7806 9484 | 0433 1889 3763 4554 5898 7402 9022 |
| 0722 2000 3441 5114 6264 7843 9493 | 0746 1933 3800 4654 5899 7563 9111 |
| 0767 2261 3465 5228 6274 7852 9509 | 0826 1945 3804 4723 5953 7613 9117 |
| 0844 2361 3661 5371 6332 7930 9740 | 0899 2072 3893 4787 6068 7779 9305 |
| 0874 2386 3696 5424 6524 8146 9826 | 0982 2141 3964 4821 6101 7910 9405 |
| 0889 2535 3765 5457 6538 8199 9831 | 1050 2458 4055 4848 6225 8083 9792 |
| 0957 2611 4066 5478 6583 8240 | 1054 2558 4232 5144 6261 8112 |
| 1137 2649 4092 5688 6707 8364 | 1144 2632 4291 5240 6329 8138 |
| 1241 2717 4168 5762 6714 8685 | 1150 2955 4292 5254 6335 8172 |
| 1354 2959 4327 5775 6984 8788 | 1317 3054 4294 5280 6563 8216 |
| 1575 2982 4382 6068 7022 8822 | 1384 3383 4397 5505 6699 8228 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:07/02/23**

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 477214 | 1st Prize Rs.50000/- 647509 |
| 2nd Prize Rs.7000/- 61925 | 2nd Prize Rs.7000/- 15782 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12433 16305 17464 20728 27932 | 15455 15798 43432 46709 48317 |
| 34007 57367 64713 83543 93715 | 50412 67249 71110 81611 91856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0918 2022 2029 2557 4291 4303 4426 | 1940 2217 5061 6728 6895 7000 7875 |
| 5672 7190 8799 | 9189 9550 9924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0608 0818 1831 3276 4549 6045 6171 | 2433 2674 4025 5122 7956 8302 8734 |
| 6368 7109 7378 | 8997 9164 9252 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1963 3498 4582 6279 7962 9244 | 0025 1085 2491 3860 5907 7280 8957 |
| 0132 2235 3508 4662 6286 8014 9306 | 0049 1349 2531 3905 6044 7562 9028 |
| 0228 2248 3618 4840 6336 8223 9333 | 0101 1355 2655 4015 6186 7772 9238 |
| 0272 2346 3626 4855 6378 8345 9381 | 0104 1366 2759 4024 6223 7844 9390 |
| 0285 2420 3735 4872 6420 8511 9436 | 0160 1448 2820 4100 6270 7898 9404 |
| 0360 2666 3796 5105 6520 8543 9576 | 0173 1606 2822 4479 6372 7996 9542 |
| 0463 2780 3813 5391 6545 8686 9655 | 0188 1770 2922 4665 6431 8014 9707 |
| 0580 2900 3862 5434 6588 8688 9732 | 0226 1777 2978 4789 6450 8055 9816 |
| 1058 2919 3966 5562 6647 8756 9778 | 0232 2008 3314 4816 6486 8185 9847 |
| 1130 2977 4151 5710 6715 8920 9925 | 0593 2015 3360 4856 6555 8211 9919 |
| 1241 2978 4330 5722 6865 9030 | 0634 2091 3370 4941 6612 8213 |
| 1280 3186 4393 5991 6959 9079 | 0638 2298 3444 5012 6955 8219 |
| 1328 3369 4411 6018 7039 9089 | 0752 2355 3528 5287 7190 8545 |
| 1353 3411 4419 6101 7335 9133 | 0907 2441 3562 5742 7193 8560 |
| 1741 3496 4566 6104 7629 9164 | 0940 2472 3640 5836 7242 8869 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:07/02/23**

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 928440 | 1st Prize Rs.50000/- 335200 |
| 2nd Prize Rs.7000/- 42628 | 2nd Prize Rs.7000/- 57758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02271 06626 11710 23300 43860 | 05416 23811 28245 32702 55566 |
| 60255 68421 71975 93289 96746 | 61396 69684 70352 83848 90235 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0073 0392 0570 0632 0901 2575 3763 | 1091 3757 4695 7145 7217 7881 8453 |
| 5218 5835 7907 | 8588 9525 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0360 0376 0877 1659 5926 7167 8356 | 0845 2882 3445 3865 5201 6743 7016 |
| 8375 8961 9420 | 7795 8332 8869 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1991 3223 4489 6214 8101 9369 | 0077 2353 4229 5745 7113 8438 9474 |
| 0058 2029 3297 4493 6247 8259 9415 | 0169 2436 4313 6031 7125 8441 9539 |
| 0142 2049 3344 4524 6457 8283 9426 | 0189 2458 4334 6105 7257 8508 9589 |
| 0284 2066 3400 4731 6506 8319 9491 | 0597 2538 4528 6374 7492 8733 9633 |
| 0319 2202 3472 4779 6581 8537 9510 | 0726 2566 4603 6438 7497 8756 9634 |
| 0738 2394 3553 4875 6805 8644 9760 | 1006 2660 4702 6472 7593 8793 9644 |
| 0984 2412 3682 4956 6936 8758 9792 | 1135 2678 4819 6537 7703 8908 9669 |
| 1031 2425 3736 4994 6963 8801 9814 | 1420 2725 4876 6598 7719 9021 9771 |
| 1210 2717 3784 5022 7023 8840 9845 | 1696 2747 4902 6699 7774 9024 9833 |
| 1730 2782 3830 5240 7083 8945 9906 | 1954 2875 5001 6801 7822 9043 9992 |
| 1770 2809 3935 5393 7315 9004 | 2053 3108 5133 6872 7838 9065 |
| 1840 2906 4097 5609 7369 9078 | 2055 3360 5191 6950 7979 9138 |
| 1875 3013 4184 5634 7880 9130 | 2175 3717 5355 7012 8003 9351 |
| 1978 3155 4243 5897 7902 9132 | 2336 3837 5382 7018 8284 9423 |
| 1985 3165 4249 6198 7921 9289 | 2352 3939 5486 7074 8401 9454 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:07/02/23**

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237325 | 1st Prize Rs.50000/- 647839 |
| 2nd Prize Rs.7000/- 61301 | 2nd Prize Rs.7000/- 36607 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15611 26719 37946 48848 59310 | 14644 25417 36102 47204 58405 |
| 61102 72224 72546 83412 94523 | 58958 69583 71569 82242 93864 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0406 0477 0594 1158 4466 5490 5818 | 0461 1053 2892 3693 5031 5066 7411 |
| 7733 8719 8956 | 8121 8753 9435 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0865 1494 1530 3367 3579 3600 5804 | 1822 1825 2527 3124 6174 6387 6556 |
| 6693 7828 9996 | 6990 7087 7714 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1249 2612 3738 5254 6735 9362 | 0055 1850 3457 4435 6067 7489 9020 |
| 0143 1304 2745 3907 5344 6746 9424 | 0175 1943 3496 4506 6151 7616 9086 |
| 0300 1309 3021 3909 5397 7096 9557 | 0252 2452 3849 4662 6239 7673 9167 |
| 0328 1381 3166 4076 6037 7690 9561 | 0598 2509 3907 4890 6444 7698 9458 |
| 0369 1470 3207 4503 6121 7726 9581 | 0625 2541 3945 4910 6469 7786 9525 |
| 0393 1598 3251 4605 6138 7735 9689 | 0879 2629 3969 5169 6608 7849 9655 |
| 0431 1650 3346 4671 6206 7774 9736 | 1131 2671 4026 5366 6651 8319 9694 |
| 0446 1758 3366 4712 6250 7898 9756 | 1146 2801 4028 5760 6707 8348 9772 |
| 0518 2080 3388 4867 6281 7983 9778 | 1158 2806 4051 5775 6772 8429 9816 |
| 0524 2083 3417 4909 6324 8070 9835 | 1338 3082 4215 5776 6841 8468 9957 |
| 0567 2143 3426 4918 6383 8157 | 1424 3273 4255 5796 6865 8533 |
| 0581 2175 3437 4926 6393 8463 | 1609 3393 4262 5825 7033 8648 |
| 0714 2198 3493 4950 6569 8698 | 1610 3417 4288 5858 7168 8776 |
| 0847 2314 3670 5021 6647 8992 | 1726 3418 4318 5899 7409 8835 |
| 1229 2360 3733 5247 6726 9092 | 1735 3446 4383 5950 7482 8920 |

# పెట్టుబడుల వరద

మొత్తంగా రూ.8.800కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. మొదటి విడుతలో రూ.3,300కోట్లు పెట్టుబడిని ఈ ప్లాంట్‌కు పెడతారు.మొదటి దశలో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు,రెండో విడుతలో ఏడాదికి రెండు మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు,మొత్తంగా ఏడాదికి మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తులు జరుగుతాయి.ఈ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని సమావేశంలో సీఎం జగన్ తెలిపారు.ఈ పనులను ప్రారంభించి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే ప్రక్రియలో ఇదొక గొప్ప ప్రయత్నం అన్నారు.ప్రత్యక్షంగా.పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు.జెఎస్ డబ్ల్యు గ్రూప్ మొత్తంగా 22 బిలియన్ డాలర్ల కంపెనీ అన్నారు.స్టీల్,ఎనర్జీ తయారీ,సిమెంట్,పెయింటింగ్ రంగాల్లో గుర్తింపు ఉన్న కంపెనీ అన్నారు.ఈ కంపెనీ ఏడాది 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు సాధించే దిశలో స్టీల్ ప్లాంట్‌ల్లో పెట్టుబడులు పెడుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు,ఛత్తీస్‌గడ్, ఒడిశాల్లో జెఎస్‌డబ్ల్యుకి కర్మాగారాలు ఉన్నాయన్నారు.160 మెగా వాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది,ఈ ప్రాజెక్టుకు 6,300కోట్లు పెట్టుబడిని అదాని గ్రీన్ ఎనర్జీలిమిటెడ్ కంపెనీ పెడుతుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు,అనకాపల్లి,విజయనగరం జిల్లాల పరిధిలో రైనాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ 2024లో ప్రారంభించి.నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించారు.దీని ద్వారా 4,196 మిలియన్ యూనిట్‌ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు.హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుకు రూ.8,855 కోట్ల పెట్టుబడికి సమావేశంలో ఆమోదం లభించింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. తద్వారా ఎర్రవం వద్ద 1200 మెగా వాట్ల ఉత్పత్తి,సోమశిల వద్ద 900 మెగావాట్ల ఉత్పతికి ప్రాజెక్ట్‌లను నిర్దేశించి నిర్మిస్తారు.2023 జూలైలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ప్రారంభించి విడుతల వారిగా డిసెంబరు 2028 నాటికి పూర్తి చేస్తారు.రామాయపట్టణంలో రూ.10వేల కోట్ల పెట్టుబడితో అకార్డ్ గ్రూప్ కాఫర్ కాథోడ్.రాడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్, సెలినియం ఖనిజాల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. అందుకు సమావేశం అనుమతి లభించింది.రూ.10వేల కోట్లు పెట్టుబడులతో కర్నూలు,నంద్యాల, అనంతపురం,సత్యసాయి జిల్లాల్లో గాలి,సూర్యరశ్మి ద్వారా పవర్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు.విశాఖ పట్టణం కాపులుప్పాడలో మరో 100 మెగా వాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు.ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది.వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో 1489,223కోట్లు పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు.బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేస్తారు.ఉప ముఖ్య మంత్రి బుడి ముత్యాలనాయుడు, ఆర్థిక,ప్రణాళికా శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,పరిశ్రమలు,మౌలిక సదు పాయాలు,పెట్టుబడులు,ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్, ప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,అటవీ పర్యావరణ,సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్, పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, రెవెన్యూశాఖ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, ఇంధనశాఖ ఎస్పీసీఎస్ విజయానంద్, జీఏడీ ఎస్పీసీఎస్ కె.ప్రవీణ్‌కుమార్, ఆర్థికశాఖ ఎస్పీసీఎస్ ఎస్ఎస్ రావత్, జలవనరుల శాఖ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ సృజన, ఏపీపీసీబీమెంబరు సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ ఎండీ షన్మోహన్, ఎన్ఆర్‌డీఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు,.

## 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్

న్నా కనీసం జీతాలు, పింఛన్లు ఇవ్వలేని దుర్భర పాలన సాగుతోందని, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క నెల కూడా మొదటి తేదీన జీతాలను ఉద్యో గులు అందుకోలేక పోయారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులు అందరూ మీకులాగ సంపన్నులు కాదని, వివిధ ఖాతాలు, కంపెనీలు తెరిచి వేల కోట్లు సంపాదించుకోలేదని ఆయన విమర్శించారు. నెల జీతంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఉద్యో గులు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వాకం వల్ల అప్పుల పాలు అవుతున్నారని, పింఛనర్లు అనారోగ్యానికి గురైనా వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. పోలీసులకు జీతాలే కాదు కనీసం టిఏలు, సరండర్ లీవులు కూడా మంజూరు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు భారీగా చేస్తున్న అప్పులు, రాబడులను ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కూడా తెలియడం లేదని, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా లేకుండా నిధులు ఎటు మళ్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రభుత్వ పని చేసినా బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు కనీసం టెండర్లు కూడా వేయడం లేదని ఆయన ఆరోపించారు. రోడ్లు వేయడం లేదని, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల నిర్మాణం, మరమ్మత్తులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. రైతలకు పెట్టుబడి రాయితీని ఇవ్వడంలేదని, విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ సక్రమంగా అమలుకావడం లేదని వివరించారు. ఇకనైనా పారదర్శకంగా ఆర్థిక పరిస్థితి, అప్పుల వివరాలు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

**8-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

తదియ, తె.04-23; పుబ్బ సా.06-49

వర్జ్యం రా.02-31 ల 04-13

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.వాహన ప్రాప్తి.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

**వృశ్చికం:** విలాసవంతమైన జీవితం పట్ల మక్కువ ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** చిరు వ్యాపారులకు సామాన్యం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సోలార్‌కిచ్చే భూములకు చట్టబద్ధమైన రక్షణ ఇవ్వాలి

● కంపెనీలకు వచ్చే ఆదాయం యేడాదికి రూ.1.50 కోట్లు ● రైతుకిచ్చేది యేడాదికి రూ.30వేలా? ● నెలకు రూ.30వేలు లీజు ఇవ్వాలి ● అదానీ సోలార్ ఎనర్జీ వరమా? శాపమా? ● సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** గాలి, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం రైతుల నుంచి లీజు పేరుతో తీసుకుంటున్న భూములకు చట్ట బద్ధమైన రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదే విధంగా లీజు ఏడాదికి కాకుండా నెలనెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న సోలార్, విండ్ పవర్ వరమా..? శాపమా..? అన్న అం శంపై అనంతపురం నగరంలో ఎన్జీఓ హోంలో సిపిఎం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. రాయలసీమ ప్రాంతంలో ఏడాదిలో 300 రోజు ల వరకు ఎండ బాగా ఉండటమే కాకుండా ఎత్తైన ప్రాం తం కావడంతో విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాంతమని చెప్పారు. అందుకే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సౌర గాలి విద్యుత్ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు. అయితే ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసమని సేకరిస్తున్న భూమి గతంలో లాగా కాకుండా లీజు పద్ధతిలో పెద్ద పెద్ద కంపెనీ లకు కట్టబెట్టడం జరుగుతోందన్నారు. ఏడాదికి రూ. 30వేలు మాత్రమే రైతులకు లీజు ఇస్తున్నారన్నారు. ఇది కేవలం ఒప్పందం ద్వారానే జరుగుతోందని చెప్పారు. ఏదైనా సమస్య వచ్చి లీజు చెల్లించకపోతే రైతు అడ గటానికి వీల్లేకుండా ఉన్నందున చట్టబద్ధమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరమవుతుందని చెప్పారు. దీని ద్వారా 20వేల నుంచి 25వేల యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దీని వల్ల కంపెనీకి నెలకు ఆరేడు లక్షల ఆదాయం ఉంటుందని కంపెనీలు చూసి ఆడిటర్స్ చెబుతున్న లెక్కలని తెలిపారు. దీని ద్వారా ఏడాదికి ఒకటిన్నర కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరు తోందన్నారు. అయితే రైతుకు ఎకరానికి లీజు కింద ఏడాది మొత్తానికి ఇసుత్న్నది కేవలం రూ.30వేలు మాత్ర మేనని చెప్పారు. ఇది సరైంది కాదని నెలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరముందని తెలిపారు. యూనిట్‌కు రూ.1.99 అయితే సరిపోతుందని సెకీ సంస్థ చెబుతోందని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు చేసుకున్న ఒప్పందాల ప్రకారం ఆదాని సంస్థకు చెల్లిస్తున్నది రూ.2.49 అని వివరించారు. ఈ ధరకే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విద్యుత్‌నివ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలకు రూ.7లకు పైగా యూనిట్‌కు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికితోడు ట్రూ ఆఫ్ పేరుతో అదనపు బాదుడు వేస్తుండటంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడుతూన్నయని చెప్పారు. వీటికి రూ.2.49తోనే విద్యుత్‌ను అందివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాలానుగుణంగా విద్యుత్ ధరలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమీక్షించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంశాలపై రైతుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పించి పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపుని చ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు మాట్లా డుతూ జిల్లాలో పెద్ద ఎత్తున పవన, గాలి విద్యుత్‌ప్లాంట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇప్పుడు ఇస్తున్న లీజు ఏ మాత్రం సరిపోదని, దీన్ని పెంచే విధంగా ఒత్తిడి పెం చాల్సిన అవసరముందన్నారు. జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ మాట్లాడుతూ జిల్లాలో 3.16 లక్షల ఎకరాల భూములను సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం కేటాయిం చడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున భూములను ఆదాని వంటి కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతు న్నాయన్నారు. త ద్వారా ఉపాధి కోల్పోతున్న వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు గ్రామాలే సోలార్ పరిశ్రమల కిందపోతున్నా యన్నారు. అయితే ఆ ప్లాంట్లలో లభిస్తున్న ఉపాధి ఏమి ఉండటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, ఓ. నల్లప్ప, బి.శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, ఆర్వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేఖా సంఖ్య : 1491/2022, జి1 తే 11-01-2023 ది
కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం
ఫారం నెం.VII
రూఢి ప్రకటన
సం/- శ్రీకేష్ లాఠకర్, ఐ.ఏ.యస్.
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం

## అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టిన చందరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షి



చదరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షిని అభినందిస్తున్న సీఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతి ష్టను నిలబెట్టిన చందరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షికి ఏపీ సీఎం జగన్ వరజల్లు కురిపించారు. మీనాక్షికి విశాఖపట్టణంలో 1000 చదరపు గజాల ఇంటిస్దలం, ఆమె చెస్‌లో కేరీర్‌ను కొనసాగించేందుకు కార్పస్‌గా రూ.కోటి నిధిని ముఖ్యమంత్రి ప్రకటిం చారు. ఇప్పటికే పలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రికార్డులను చదరంగం ఆటలో మీనాక్షి నెలకొల్పారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2023కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా అందుకున్నారు. ప్రపంచ నెంబరు1 అండ్ 12 గర్ల్స్ చెస్(ఫిడే ర్యాంకింగ్స్), వరల్డ్ నెంబరు1 అండర్ 11గర్ల చెస్ 2022 వరల్డ్ నెంబరు2 అండర్10 గర్ల్స్ చెస్ డిసెంబరు2021,ఉమేన్ ఫిడే మాస్టర్ 2022, ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్. 201 టైటిల్స్‌ను మీనాక్షి గెలుచుకుంది. వీటితో పాటు రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇతర పథకాలు గెలుచుకుంది. ఆమె సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకుంది. ఆ చిన్నారిని అభినందించిన సీఎం జగన్ చదరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమె మరిన్ని ఉన్నత పథకాలు సాధించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఆమె పలు రాయితీలతో పాటు ఇంటిస్థలం, కార్పస్ ఫండ్‌ను ప్రకటించారు.

## శివరాత్రికి ప్రతిభక్తునికి సుదర్శనం

### మళ్లీ మళ్లీవచ్చేటట్లు క్యూలైన్లు ఉన్నతాధికారుల సూచనలతో ఏర్పాట్లు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. మంగళవా రం సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏర్పాట్లుకు సంబంధించి ఇఓ వి కె సాగర్‌బాబు, ఇఇ మురళీ ధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డిలు పలుఅంశాలను వివరించారు.

**రూ.4కోట్లతో ముమ్మర ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను 13 రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఉత్సవాల రోజుల్లో నగరోత్సవానికి ప్రాధాన్యత అని వివరించారు. రూ.4కోట్ల బడ్జెట్‌తో ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఉత్సవాల్లో సమయపాలనతో జనం నచ్చే విధంగా మెచ్చేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. గతానుభవాలున్న ఇంజనీరింగ్ విభాగం ఇఇ మురళీధర్‌రెడ్డి తన సిబ్బందితో రేయింబవళ్ళు జిల్లా కలెక్టర్,ఎస్పి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని ఇఓ వివరించారు. గతం కన్నా భిన్నంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని రేయింబవళ్ళు ఏర్పాట్ల చేస్తున్నామని వివరించారు. ఏ నిర్ణయం అయినా ధర్మకర్తల మండలి తాము సంయుక్తంగా సమన్వయంతో చేపట్టి అమలు చేస్తున్నామని వివరించారు. ఏర్పాట్లలో అత్యధిక భాగం ఇంజనీరింగ్ విభాగానిదే అన్నారు. ఓ వైపు వచ్చిన భక్తుల వాహనాలను పార్కింగ్‌కు స్థలం అలాగే నాల్గవ గేటు నుంచి ప్రవేశం ఇబ్బందుల గురించి అవగాహన ఉన్న ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్లలో ఒక సారి పదివేల మంది ఉండేటట్లు రూపకల్పన చేసినట్లు వివరించారు.

**స్వర్ణముఖిలో సరికొత్త సెట్టింగ్: ఇఇ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లుకు సంబంధించి ఇఇ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో సరికొత్త సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. స్వామి అమ్మవార్ల వినాయక ప్రతిమలను చలములో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. లేజర్ సెట్టింగ్ నాలుగు రోజులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 26 పనులు రూ.1.76 కోట్లతో చేపట్టామని వివరించారు. అలాగే అలయానికి అనుబంధంగా ఉన్న పది ఆలయాల్లో కూడా ఈ ఏడాది శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఇ వివరించారు. స్థానికశాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యుల సూచనలతో ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇక ఈ ఏడాది భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. కోటితో ధర్మకర్తల మండలి తీర్మానాలతో మూడు చోట్ల మరుగుదొడ్లను నిర్మి స్తున్నట్లు వివరించారు. కాగా మూడు ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సుమారు రూ.4కోట్లతో కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన శివపార్వతులకు కొత్తగా లైటింగ్ ఏర్పాటు చేసామన్నారు. అక్కడకు వెళ్ళటానికి మెట్టు ఏర్పాటు చేసామన్నారు. భక్తకన్నప్ప ధ్వజారోహణం సందర్బంగా వచ్చే భక్తులు అక్కడకు వెళ్ళి పట్టణ శోభను చూడవచ్చునని వివరించారు. ఇ ంజనీరింగ్ విభాగం చేపట్టిన 22 పనుల్లో 80శాతం పూర్తి అయ్యాయన్నారు.

## నెలరోజుల్లో కర్ణాటకలో పోటీచేసే స్థానాలు చెబుతా

### ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కలగాలని వేడుకున్నా :తిరుమలలో గాలి జనార్ధన్‌రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** 'కల్యాణరాజ్యప్రగతిపక్ష' పేరున కర్ణాటకలో స్థాపించిన కొత్త పార్టీతరపున రానున్న ఎన్నికల్లో పోటీచేసే స్థానాలను స్పష్టం చేస్తానని ఆ పార్టీ అధినేత గాలిజనార్ధనరెడ్డి తెలిపారు. కర్నాటకలో ప్రారంభించిన కొత్తపార్టీ రానున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు ఇప్పటికే ప్రచారం ప్రారంభించానన్నారు. ఎన్నికలకు మరో నాలుగునెలలు సమయం మాత్రమే ఉండటంతో ,గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల్లోనే అభ్యర్ధులను నిలుపుతామని వెల్లడించారు. మరో నెలరోజుల్లో ఎన్ని స్థానాల్లో పోటీచేస్తామని అవగాహనకు వస్తామని అన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ ప్రజల మద్దతు చూరగొని మరింత సేవచేసేభాగ్యం కల్పించాలని శ్రీవేంకటేశ్వ రస్వామిని ప్రార్ధించానన్నారు. బిజెపితో విభేధించి "కల్యాణరాజ్యప్రగతి పక్ష"పేరున కొత్తపార్టీ స్థాపించిన తరువాత తొలిసారిగా కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న గాలిజనార్ధన్‌రెడ్డి వెంకన్ననుదర్శించుకున్నారు. టిటిడి వేదపం డితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## పాలిటెక్నిక్ విద్యార్ధులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి

### సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాల చదలవాడ నాగరాణి

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** పాలిటెక్నిక్ విద్యార్ధులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని,సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రపంచ ఐపి ఉత్పత్తుల దిగ్గజం స్మార్ట్ డివి టెక్నాలజీస్ చిత్తూరు జిల్లాలో స్థాపించ నున్న సంస్థలో ఈ సంవత్రం 600 మంది పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యా ర్థులు ఉద్యోగ అవకాశాన్ని అందుకోనున్నారని వివరించారు. స్మార్ట్ డివి టె క్నాలజీస్ ఈ నెలలో పాలిటెక్నిక్ విద్యార్ధులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళగిరి కమీషనర్ కార్యాలయం నుండి సోమవారం రాష్ట్రం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు,విద్యార్ధులతో ఆమె దృశ్య శ్రవణ విధానంలో సమావేశం నిర్వహించారు.

రేఖా సంఖ్య : 1495/2022, జి1 తే 28-01-2023 ది
కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం
ఫారం నెం VII
రూఢి ప్రకటన
సం/- శ్రీకేష్ లాఠకర్, ఐ.ఏ.యస్.
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం

8-2Pg4 :Layout 1 2/8/23 12:30 AM Page 1



వార్త

మాటల వలన స్నేహం, విరోధం,
తెలివి, మనస్తాపం, ధర్మం, పాపం,
సుఖవృద్ధి, దుష్టత్వం కలుగుతాయి.
కనుక నేర్పుగా మాట్లాడాలి.

-విదురనీతి

# ప్రకృతి విలయం

ప్రపంచ యావత్తునూ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తూ టర్కీ, సిరియాలో ప్రకృతి ఘోర విలయం సృష్టించింది. సోమవారం నిమిషాల వ్యవధిలో అత్యంత శక్తివంతమైన ప్రకంపనల ధాటికి ఆ రెండుదేశాల్లో అనేక ప్రాంతాలు చిగురుటాకులా కంపించాయి. భారీభవనాలు సైతం పేకమేడల్లా కూలిపోయాయి. పెద్ద పెద్ద శబ్దాలు, దట్టమైన ధూళి మేఘాలతో ఆ ప్రాంతమంతా మహావిలయాన్ని తలపింపచేసింది. గాఢనిద్రలో ఉన్న అక్కడిపౌరుల్లో కొందరు ఏం జరిగిందని తెలుసుకునే అవకాశంలేకుండానే శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. వేలసంఖ్యలో క్షతగాత్రులయ్యారు. మరికొందరుప్రాణాలు చేతిలో పెట్టుకుని పరుగులుతీశారు. శిథిలాల దిబ్బల కింద ఎంతమంది చిక్కుకుపోయారో ఇంకా లెక్కలకు అందడం లేదు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం దాదాపు ఐదు వేల మందికి పైగా మరణించగా మరో ఇరవై వేల మందికిపైగా క్షతగాత్రులైనట్లు అక్కడి అధికార వర్గాలు చెప్తున్నాయి. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. మానవుడు ఎంత విజ్ఞానం సముపార్జించినా, మరెంత పురోభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడనే వాస్తవాన్ని చాటుతూ ఈ విపత్తులు మానవజాతిపై ప్రభావాన్ని చూపెడుతూనే ఉన్నాయి. భూకంపాలు ప్రపంచానికేమీ కొత్తకాదు. టర్కీ చరిత్ర పరిశీలించినా భూకంపాల పరంపర అక్కడ ఏనాటినుంచో కొనసాగుతూనే వున్నది. ఆ దేశంలోని తొంభైశాతానికిపైగా భూభాగానికి భూకంప ముప్పు ఉందని శాస్త్రజ్ఞులు ఏనాటి నుంచో చెప్తున్నారు. భౌగోళికంగా ఎంతో క్లిష్టమైన కూడలిలో ఉండటంతో పాటు ఈ భూకంపాలను ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళిక, ఆచరణలేకపోవడమే ఆ దేశానికి శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ టర్కీ, ఉత్తర సిరియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న మొదటి భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.8గా నమోదైంది. ఇది టర్కీలోని గాజియాంటెప్ నగరానికి ఉత్తరాన 33కిలోమీటర్ల దూరంలో పద్దెనిమిది కిలోమీటర్ల లోతున ఈ భూకంపకేంద్రాన్ని గుర్తించారు. తొలిభూకంపం వచ్చిన తరువాత మరో రెండు భూకంపాలు సంభవించాయి. రెండో భూకంపం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో వస్తే, సాయంత్రం ఆరుగంటల సమయంలో మరో మూడో భూకంపం చోటు చేసుకున్నది. మంగళవారం కూడా మరో భూకంపాలు కొనసాగుతున్నట్లు వార్తలందుతున్నాయి. భూకంపాలముప్పు తమ దేశాలకు తీవ్ర స్థాయిలో పొంచివున్నప్పటికీ ఆ ప్రకంపనాలకు దీటుగా తట్టుకునే విధంగా భవనాల నిర్మాణం జరగకపోవడం కూడా ఈభారీ ప్రాణ,ఆస్తి నష్టానికి కారణాలవుతున్నాయి. పటిష్ఠమైన చట్టాలు వున్నప్పటికీ సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంమెటీరియల్‌తో నిర్మించడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. అంతేకాక టర్కీలో పేదరికంతో పాటు 36 లక్షల మంది సిరియన్ శరణార్థులు తలదాచుకోవడంతో అనేక ప్రాంతాల్లో బలహీనంగా నిర్మాణమైన భవనాల్లో వీరు నివాసం ఉండడంతో ప్రకృతి విపత్తుల సమయాల్లో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతున్నది. ఏదిఏమైనా ఆపదలో వున్న ఆ నగరాల పౌరులను ఆదుకుని ఆపన్నహస్తం అందించేందుకు భారత్, అమెరికా,జర్మనీ, రష్యా, తైవాన్ తదితర యాభైదేశాలు ముందుకువచ్చాయి. టర్కీ,సిరియా దేశాల్లో భూకంపం సృష్టించిన బీభత్సంపై భారతప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా తీవ్ర విచారంవ్యక్తం చేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలతో పాటు వైద్య బృందాలు, సహాయ సామగ్రిని పంపించనున్నట్లు తెలిపారు. భూకంపాలను నిరోధించలేకపోయినా కనీసం ముందుగా పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంకా పూర్తిగా సంపాదించలేకపోయామనే చెప్పొచ్చు. అయితే టర్కీలో భారీ భూకంపం వచ్చే అవకాశంఉందని మూడు రోజుల ముందే ఒక పరిశోధకుడు హెచ్చరించినట్లు చెప్తున్నారు. నెదర్లాండ్స్ సంస్థ 'సోలార్ సిస్టమ్ జియోమెట్రిక్ సర్వే'కు చెందిన భూగర్భ పరిశోధకుడు ఒకరు దక్షిణ మధ్య టర్కీలో జోర్డాన్, సిరియా, లెబనాన్ ప్రాంతాల్లో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించే అవకాశం ఉందని ఈ నెల 3వ తేదీనే ఓ ట్వీట్ చేశారు. గ్రహ సంబంధిత సంక్లిష్ట రేఖాగణితం ఆధారంగా భూకంపం వచ్చే సమయాన్ని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. అయితే భూకంపాలను అంచనా వేసేందుకు కచ్చితమైన విధానమేదీ అందుబాట్లో లేదంటూ కొందరు వాదిస్తున్నారు. ఏదిఏమైనా భూకంపాలను పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు అవసరమైన పరిశోధనలకు పాలకపెద్దలు చేయూతనివ్వాలి. భారీగాప్రాణ,ఆస్తినష్టాలు కలిగించే ప్రకృతివిపత్తుల్లో తుఫాన్‌లు, కరవు- కాటకాలు కూడా ఉంటాయి. అయితే వీటిరాక గురించి ముందస్తుగా అంచనాలు వేయవచ్చు. అనూహ్యంగా, ఆకస్మికంగా వున్నట్టుండి విరుచుకుపడే భూకంపాల రాకను ఏమాత్రం పసిగట్టలేకపోవడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలు భారీమూల్యాన్ని చెల్లిస్తున్నాయి. ముందస్తు సంసిద్ధతతోనే వాటి నష్టాలను కొంతవరకు తగ్గించవచ్చు. అందుకోసం భూ ప్రకంపనల తీరుతెన్నులు, స్వభావాన్ని పరిశీలించి పరిశోధనా కేంద్రాల వ్యవస్థ మరింతగా విస్తృతపరచాలి. భూమి అడుగుపొరల్లో నిరంతరం సంభవించే పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యావరణ హితకరమైన ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, సహజ వనరులను క్రమపద్ధతితో, విచక్షణతో వినియోగించడం ద్వారా కొంత మేరకైనా ప్రకృతి విపత్తులకు అడ్డుకట్ట వేయవచ్చు.

మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం.



స్వామి వివేకానంద

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగని మాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



ఎమర్సన్


# డిజిటల్ మాధ్యమంతో పఠన సంస్కృతికి పెద్దపీట!

**ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతివారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్ద నైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషిచేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం.**



మల్లాడి శ్రీనగేష్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యులకు ఆమోదయోగ్యంగా ఉందని, గిరిజన కుటుంబాలకు, వ్యవసాయాధారిత రంగాలకు పెద్దపీటవేశారని, మధ్యతరగతి స్థాయి ఉద్యోగులకు ఆదాయపు పన్ను భారంపై వెసులుబాటు ఒక ప్రముఖ నిర్ణయమని విభిన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అయితే ప్రతి బడ్జెట్ ప్రతిపాదనల్లో తరగు-మెరుగు ఇవన్నీ సామాన్యమే. అయితే కొవిడ్ కష్ట కాలాన్ని పరిగణనలోకి తీసుకొని కొన్ని కేటాయింపులు చేయడం ద్వారా లోటు పాట్లను సరిదిద్దడం ప్రభుత్వానికి పెద్దసవాలే అయినప్పటికీ భారత భవిష్యత్తు దాని పరిణామక్రమం ముఖ్యంగా విద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలకాంశాలపైనే ఆధారపడి ఉంటుందనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రస్ఫుటమైంది. ఈ సంబంధిత రంగాలపై ప్రభుత్వ కేటాయింపులను మరింత సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సిన అవశ్యకత కూడా ఉంది. ముఖ్యంగా కొవిడ్ కారణంగా కుదేలు అయిన మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, తద్వారా ప్రత్యేకించి భారత పునర్నిర్మాణానికి పునాదులైన బాలల భవిష్యత్తు, పాఠశాలవిద్య దానికి కేటాయించిన నిధుల విషయాలు పరిశీలిస్తే గత బడ్జెట్ ప్రతిపాదనలకన్నా 8.2 శాతం అధికంగా అనగా 1.12 లక్షల కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించడం ద్వారా పాఠశాల విద్యలో ఉన్న ప్రధాన సమస్యలు అనగా విద్యార్థుల్లో తగ్గిన విద్యా సామర్థ్యాలను పరిపుష్టి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణాసదుపాయం వంటి విషయాలు ప్రధానంగా భావించినట్లు తేటతెల్లమవుతుంది. ఈ సంవత్సరం విద్యారంగ బడ్జెట్ విషయాన్ని ప్రస్తావిస్తే విద్యార్థులు కోల్పోయిన సామర్థ్యాలను పునరుద్ధరించడానికి కావలసిన నైపుణ్యాలలో ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, కుదేలైన విద్యాస్థాయిలను కుదుటపరచడం బడ్జెట్ ప్రతిపాదనలో ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. అంతేకాక విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచడం కోసం పఠనా సంస్కృతిని పెంపొందించేలా నేషనల్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు ద్వారా కోల్పోయిన విద్యాసామర్థ్యాలను పెంపొందించేలా కృషిచేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో లైబ్రరీల ఏర్పాటు ద్వారా పిల్లల్లో చదువుకునే ఆసక్తిని పెంపొందించడం, పాఠశాల పుస్తక విజ్ఞానానికి అదనంగా విద్యాసముపార్జనకు వెసులుబాటు, కిశోర బాలికల చదువు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేకించి 500 అస్పిరేషన్ బ్లాకులలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి పి.వి.టి.జి అభివృద్ధి కమిషన్ ఏర్పాటు ద్వారా రాబోవు మూడు సంవత్సరాల్లో ప్రతి గిరిజన కుటుంబానికి కనీస వసతులను అనగా గృహ కల్పన, కనీస వసతులు, విద్య, ఆరోగ్యం విషయాలలో ప్రత్యేక దృష్టి తద్వారా సుస్థిరాభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను సాధించడం వంటి విషయాలను ప్రత్యేకించి బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు గిరిజన కుటుంబాల అభివృద్ధి, వారి ప్రగతికి ప్రత్యేకించి గిరిజన తెగకు చెందిన బాలలకు విద్యాఫలాలు అందించడానికి ఒక చక్కని అవకాశమని చెప్పవచ్చు. అయితే ఈ విషయాలను గ్రామీణ స్థాయి పరిస్థితు



లతో లేదా నూతన విద్యావిధాన ప్రణాళిక ప్రతిపాదనలతో, విద్యాహక్కు చట్టం ఏర్పరచిన నియమాల దృక్కోణంలో, దేశంలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పేద విద్యార్థుల నేపథ్యంలో లెక్కిస్తే కొన్ని ప్రత్యేక వ్యూహాలను రచించుకోవాల్సి ఉంది. ఎందుకనగా ఉపాధ్యాయుల- విద్యార్థుల నిష్పత్తి డిజిటల్ తరగతులకు సంసిద్ధంగా, వెసులుబాటు లేని గ్రామీణ ప్రాంత వెనుకబడిన విద్యార్థుల సమస్యలను విశ్లేషిస్తే ప్రభుత్వం ప్రతిపాదించిన డిజిటల్ లైబ్రరీల ద్వారా పఠనాసంస్కృతిని పెంపొందించడానికి, విద్యావ్యవస్థను తిరిగి నాణ్యతా పట్టాలపైకి తీసుకురావడానికి మరిన్ని నిధులు, కార్యక్రమాలు పొందుపరిస్తే ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనకు మరింత పరిపుష్టి సంతరించేది. ఉదాహరణకు 38వేల ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉపాధ్యాయాల నియామకానికి ప్రతిపాదన చాలా ఆమోదయోగ్యం. కానీ దేశంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న సుమారు 12,54,773 ఉపాధ్యాయుల భర్తీ గురించి యోచిస్తే మరింత బాగుండేది. విద్యాహక్కు చట్ట నియమాలకు ఊపిరి పోసినట్టు అయ్యేది. ఎందుకనగా యూడైస్ లెక్కల ప్రకారం పాఠశాలల్లో దేశవ్యాప్తంగా నమోదు శాతం చాలా పెరిగింది. యూడైస్ 2020-21 ప్రకారం 13,49,04560 మంది, 134,32,40480 మంది పిల్లలు, 2021-22 సంవత్సరంలో అదనంగా పిల్లలు పాఠశాలల్లో చేరినట్టు తెలుస్తోంది. దీనిప్రకారం పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో ఉండాలంటే ఉపాధ్యాయుల నియామకం అన్ని పాఠశాలల్లో తప్పనిసరి గనుక తగిన నిధులకల్పన తప్పనిసరి. దీనికితోడు నూతన విద్యావిధాన ప్రతిపాదనల అమలుకు,విద్యావ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్న జిల్లా, బ్లాకుస్థాయి వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరిన్ని నిధులు అవసరం. ముఖ్యంగా అభ్యాసనకు దూరమైన విద్యార్థులు, బాలికలు, గ్రామీణ ప్రాంతవిద్యార్థులు అనగా డిజిటల్ పాఠశాలకు చేరువలో లేని వారి చదువు కొనసాగింపు వంటి దీర్ఘకాల విషయాలపై దృష్టి సారించడం అనివార్యం. అదనంగా చదువు సామాగ్రిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, ఉపాధ్యాయులకు ఇప్పటికే నిష్ఠా కార్యక్రమం ద్వారా అందించిన శిక్షణలను మరలా తిరిగి నిర్వహించడం, నిపుణ్ భారత్ ద్వారా రూపొందించిన కార్యక్రమాలకు మరింత ప్రాచుర్యం, ప్రభావంతం చేయడం తప్పనిసరి. ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, తగిన వస్తు సామాగ్రిని పాఠశాలలకు అదనంగా అందించడం, సుమారు రెండు సంవత్సరాలు బడికిదూరమైన విద్యార్థుల తరగతి,వయసు వారీ విద్యానైపుణ్యాలను మెరుగుపరచడానికి కావలసిన ప్రత్యేక కార్యక్రమాల కల్పన, కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాల సాధనకు కావలసిన ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు, పెరుగుతున్న పాఠశాల డిమాండ్లకు అనువైన ప్రణాళికలు,నిధులు సమకూర్చడం ప్రధామని కేంద్రప్రభుత్వం గుర్తించినప్పటికీ ఈ కార్యక్రమాల అమలుకు మూలాధారమైన సమగ్రశిక్షా అభియాన్ నిధులను కనీస రీతిలో కేటాయించలేకపోయింది. ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతి వారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్దనైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసి కట్టుగా కృషి చేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం. ●

# దేశ అభివృద్ధి మాటల్లోనేనా?

పూసాల సత్యనారాయణ

అభివృద్ధి పేరిట నవ నాగరికత ముసుగులో మనిషి తన గొయ్యి తానే తవ్వుకొంటున్నాడు. మతిస్థిమితం లేని వాడిలా కళ్లున్న కబోదిలా వింతగా ప్రవరిస్తున్నాడు. దాని ఫలితమే భూమి వేడెక్కి ఉత్తరాన హిమాలయాలు కరిగి కన్నీరు ధారలైపారుతున్నాయి. కాటేస్తున్న కాలుష్యానికి పంచ భూతాలు వెంటి లేటర్‌పై మరణం అంచున కొట్టుమిట్లాడుతున్నాయి. పర్యాటకులు విచ్చలవిడిగా తిరుగుతూ కొండలలో కోనలలో ప్లాస్టిక్ వాడి పారేస్తున్నారు. సౌందర్యాన్ని కోల్పోతున్న ప్రకృతి కాలుష్య కోరల్లో చిక్కి విలవిల్లాడుతుంది. భూగర్భ పరిశోధన నిపుణులు హెచ్చరికలు చేసినా పాలకులు పెడచెవిన పెట్టి అభివృద్ధి మంత్రం జపిస్తూ పవర్ ప్లాంట్ కొరకు పర్వతాల్లో పేలుళ్లు డ్రిల్లింగ్ చేయడం, కొండలను తొలగించడం వలన, భారీ ప్రాజెక్టులు కట్టడాల కారణాల వలన ప్రకృతి అందాలకు మారుపేరు అయిన నేటి జోషిమఠ్ భూమి పొరల్లోకి కుంగిపోతుంది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఇది చదువుకున్న మనుషులు చేసే పనేనా! ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. దీనికి మూల్యం చెల్లించుకోవాల్సింది అక్కడ నివసించే ప్రజలే మరి. రాజకీయాలతో సంబంధం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. అసలే ప్లాస్టిక్ వ్యర్థాలను జీర్ణించుకోలేక అవస్థలు పడుతున్న భూమి దానికి డ్రిల్లింగ్‌తో జల్లెడ చిల్లులు చేసి ఎక్కిఎక్కి ఏడిపించే వారిని నేరస్తులుగా పరి




గణించి జైలులో పెట్టినప్పుడే పుడమి తల్లి శాంతిస్తుంది. అన్ని జీవరాశులకు అన్నం పెట్టే అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. బడాబాబులు చెరువులను, కుంటలను నాలాలను ఆక్రమించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం దర్జాగా చేస్తున్నారు. అట్టివారికి అవినీతి మునిసిపాలిటీ అధికారులు కొండంత అండగా ఉన్నారు. ఇదేనా అభివృద్ధి అంటే. అక్రమ కట్టడాలతో భవనాలు కుప్పకూలి వలస కార్మికులు సజీవ దహనం అవుతున్నారు. సారవంతమైన భూములను ఎడారి చేస్తున్నారు. మరో దిక్కు ప్లాస్టిక్ ఉత్పత్తి వాడకం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. వాటిని నిషేధించితే కానీ కాలుష్యం కొలిక్కిరాదు. ప్రజాసంక్షేమానికి తిలోదకాలిచ్చారు. డబ్బున్నవారిదే రాజ్యం అయింది. ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి తిరిగి చెల్లించలేనంతగా వేలకోట్లు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి ఆర్థికసంక్షోభానికి పూలబాటలు వేస్తున్నారు. పన్నులు పెంచి సామాన్యుడి తలపై మోయలేనంత బరువు పెట్టి నడ్డివిరుస్తున్నారు.హైటెక్నాలజీ మనిషిని సోమరిగా తయారు చేస్తుంది. నూతన ఆవిష్కరణకు కొత్త ఊపిరిలు పోయాలి అనే ఆరాటం లేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో మాత్రమే దేశం అన్నికోణాల్లో అభివృద్ధి చెందుతుంది. కాని మూఢత్వంతో మాత్రం ముమ్మాటికీ కాదు. మానవునిలో మార్పు రావాలి. మానవ వాదానికి ప్రాముఖ్యత ఇచ్చి మానవీయ విలువలను మంగళవాయిద్యాలతో ఆహ్వానించినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు పదికాలాలపాటు నిలిచిపోతాయి. ●

# ఓటర్లు మారితేనే నాయకులు మారుతారు!

డా. లచ్చయ్య గాండ్ల

మా పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానంటూ ఓ సినిమా డైలాగ్ తెలిసిందే! ఇది ఎలా సాధ్యమని ఒకరు ప్రశ్నిస్తే ఎన్నికల హామీలు ఎందరు నెరవేర్చారని ఎదురు ప్రశ్న! దర్జీ కొన్నసూది మట్టిలో పడిపోతే సూది దొరికితే కొబ్బరికాయ కొడుతానని దేముడికి మొక్కినా అది దొరక్కపోతే రెండు,మూడు కొబ్బరికాయల్ని కొడుతానంటూమొక్కుతుంటే కొబ్బరి కాయల పైసలతో పది సూదులు కొనుకోవచ్చుగా అని ఓ దానయ్య ప్రశ్నిస్తే అబ్బా సూదైతే దొరకని, కొబ్బరికాయల సంగతి తర్వాత ఆలోచిద్దాం అన్నాడట దర్జీ! మన ఏడుదశాబ్దాల స్వాతంత్ర్య ఎన్నికల దొంగాటకు ఇంతకన్నా మంచి ఉదాహరణ అవసరం లేదనుకుంటా! సాధారణ ఎన్నికలకు ఇంకా యేడాదికి పైగా సమయం ఉంది. ప్రజల మౌలిక అవసరాలు ఏంటి అనేది కాదు. రాజకీయ పార్టీలు వెదజల్లే తాయిలాలే అవసరాలుగా ఎదిగించిన ప్రజాస్వామ్యవ్యవస్థ మనది. జాతీయోద్యమ నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్, కేవలం వలసవాదుల నుండి పాలక పగ్గాల్ని అందుకోవాలనే ఏకైక ఎజెండా తప్ప దేశ ముఖచిత్రాన్ని మార్చాలనే తపన ఏనాడూ చర్చకు రాలేదు. ఇలా ఆలోచించే అధినాయకుడు నాటి కాంగ్రెస్‌లో గాంధీ, నెహ్రూలతో సహా ఎవరికి లేకపోవడం గమనార్హం! నాడు బలంగా ఉన్న కమ్యూనిస్టులు, ఒక్క తెలంగాణలో తప్ప తుపాకీ ఎత్తింది లేదు. పిడికిళ్లు బిగించింది లేదు. చివరికి పోలీసుచర్య తర్వాత రెండుగా చీలిన కమ్యూనిస్టులు ఒకరు కాంగ్రెస్‌కు తోకగా మారితే, మరొకరు పార్లమెంటరీ రాజకీయాలు బహు పసందు అంటూ రాగమెత్తుకున్నారు. ఇప్పటికీ వీరి తంతు మారలేదు. ఇలా వలసవాద వ్యతిరేక ఉద్యమం, భూస్వామ్య జమీందారీ, జాతీయపెట్టుబడిదారీ వ్యతిరేక ఉద్యమంగా మార్చే సైద్ధాంతిక ఆలోచన ఏ ఒక్క రాజకీయ పార్టీకి, నాయకుడికి లేకపోగా, అటువైపుగా ఆలోచించడమే తప్పు అన్న భావన గాంధీ లాంటి నాయకుడికి ఉండడంతో జాతీయోద్యమం, ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు అనే ధోరణితో సాగడంతో, తిరుగుబాటు ఉద్యమాలు ఎక్కడికక్కడ అణచివేయబడ్డాయి. దీంతో ఒకప్పటి భూస్వామ్య జమీందారీ వర్గమే జాతీయ పెట్టుబడిదారీ వర్గంగా ఎదిగి చట్టసభల్లో పాగా వేసి అధికారాన్ని హస్తగతం చేసుకొని, తామే నిజమైన ప్రజాతంత్ర వాదులుగా చెలామణి అవుతున్నారు.అలా స్వతంత్రం,గణతంత్రం పేరున స్వల్ప సంఖ్యలో ఉన్న ఉన్నతవర్గాలే గత ఏడు దశాబ్దాలుగా ఈ దేశాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారు. బడుగు, బలహీనవర్గాల ఉద్ధరణ పేరున రాజకీయం చేసుకుంటూ తిరిగి గణతంత్ర దేశంలో రాచరిక వ్యవస్థని మరింత బలోపేతం చేసుకుంటున్నారు. నాటి రాజులే నేటి నాయకులుగా రూపాంతరం చెందారు. రాచరిక కుటుంబాలు, రాజకీయ కుటుంబాలుగా మారి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారు. వీరికితోడుగా కొత్తగా ఎదిగిన బూర్జువా వర్గం కూడా రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతవర్గాల శ్రేయస్సే అశేష ప్రజల శ్రేయస్సని ప్రజల్ని భ్రమింపచేస్తూ, ఎన్నికల జూదంలో వీరు పావులుగా మారి ప్రజల్ని ఓటుబ్యాంకుగా సమిధల్ని చేస్తున్నారు. దీన్ని గుర్తించలేని ప్రజానీకం ఓటును ఓ పవిత్రమైన హక్కుగా భావించి, నేరస్తుల్ని ప్రజావ్యతిరేకుల్ని తాకట్టుదారుల్ని చట్టసభలకు పంపిస్తూ తమ తలరాతింతేనంటూ రాజీపడుతున్నారు. తిన్నవాడు మరవడని, విశ్వాసమనే ఓటుతో తమకు ఎల్లకాలం రక్షకులుగా ఉంటారని, ఉండాలని ఉండడం తమ బాధ్యతని గుర్తు చేయడానికే ఈ ఉచితాలని గుర్తించని వైనం



ఓటరు దేవుల్లది. ఈ లోపాయికారీ విధానాన్ని, ఎన్నికల డొల్లతనాన్ని విడమర్చి చెప్పే పార్లమెంటరీ రాజకీయపార్టీలు ఒక్కటి లేకపోగా, ఉరితాళ్లను ఉచితంగా ఇస్తామని ఓ పార్టీ అంటే అబ్బే మీకెందుకా శ్రమ, మేమే ఉచితంగా ఉరి తీస్తామంటుంది మరో పార్టీ. ప్రజల శ్రమని, బలహీనతల్ని ఎన్నికలనే జూదంలో పణంగా పెట్టి శవాలపై పేలాలు చల్లుతూ, అందులో కలిపిన డబ్బులు ప్రజాసంక్షేమానికేనంటూ ఇదే సామాజికాభివృద్ధి అంటూ ప్రజల్ని నమ్మించడంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. మా కర్మ ఇంతేనంటు,బోటుకు రంధ్రం పడిందని తెలిసినా విధిలేక ప్రయాణించినట్లు రాజకీయ రొంపిలో ప్రజలు ఈదాల్సి వస్తుంది. ఓటు పవిత్రమని ప్రవచించే ఏరాజకీయ పార్టీ న్యాయబద్ధంగా, బాధ్యతతో ఓట్లను ఆశించని స్థితి. పార్టీని చూసి ఓటేస్తే గెలిచి పార్టీమారి, ఓటరుకే షాక్ ఇస్తారు. వ్యక్తిని చూద్దామంటే వ్యక్తుల మిథ్యా ప్రతిబింబమే గాని నిజప్రతిబింబంవెతికినా కానరాదు. ఇక అభ్యర్థుల నేరచరిత్ర ఏ స్థాయిలో ఉంటుందో అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ ఫోరమ్ ప్రతిసారీ పతాక శీర్షికన చూపుతూనే ఉంది. మరోవైపు ఓటర్లు మనీకీ, మద్యానికి అమ్ముడుపోతున్నారని, ఓటుకు ఇంత అంటూ రేటు అడుగుతున్నారని నర్మగర్భంగా కొంతమంది రాజకీయ నాయకుల ప్రత్యారోపణలు! ఓ సిద్ధాంతంతో లేదా రాజకీయ, సామాజిక దృక్పథంతో త్యాగధనుల బాటలో నడవాలనే ఆకాంక్షతో ప్రజాసేవ చేయాలనేది ఒకనాటి వ్యక్తిగత ఆలోచన. ఇప్పుడైతే కుటుంబాలకు కుటుంబాలే ప్రజాసేవ చేసి తరించాలని చూస్తున్నాయి. చెట్టుపేరు చెప్పి కాయ లమ్మినట్టు, పార్టీ పేరు చెప్పి అధినాయకుడి పేరు చెప్పి, భర్త, తండ్రి, తాతల పేరు చెప్పి సెంటిమెంట్ అనే సుతిమెత్తని ఆయుధంతో ఓటరు మనసును జయించడమే నేటి అసలైన రాజకీయం. సహజంగా ప్రధాన శత్రువును ఓడించడానికి శత్రువుతోనైనా ఐక్య సంఘటన కట్టడం రాజకీయాల్లో సహజం! ఈ ఐక్యత వ్యవస్థీకృత మార్పునకు దోహదపడాలి. ఎమర్జెన్సీ తర్వాత మాత్రమే జయప్రకాష్ నాయకత్వంలో నాటి ఇందిరాకాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ఈ దేశ రాజకీయ పార్టీలు ఒక్క తాటిపైకివచ్చి విజయం సాధించాయి. కానీ ఓ సిద్ధాంతమంటూ లేకపోవడంతో అది అనేక చీలికలకు దారితీసింది. తర్వాత ప్రాంతీయంగా అనేక కొత్త పార్టీలు ఆవిర్భవించడం, అధికారంలోకి రావడం, తిరిగి కాలగర్భంలో కలవడం, లేదా సైద్ధాంతిక నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడడం జరుగుతున్నది. నిజానికి అవగాహనలో, ఆలోచనలో వెనుకంజలో ఉన్న దేశ ప్రజానీకం ఆవిర్భవించిన ప్రతీ రాజకీయ పార్టీకి అధికారాన్ని అప్పచెప్పారు. అప్పుచెప్తుతూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రాజకీయ పార్టీ, దేశ మౌలిక సమస్యల్ని పట్టించుకోకపోగా, ఆ దిశగా ఆలోచించని వైనం.నిజం చెప్పాలంటే జాతీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలకు ఓ సామాజిక అవగాహన, రాజ్యాంగ స్ఫూర్తి ఆయా సమాజాల, వర్గాల సంస్కృతి, ఆర్థిక సామాజిక సంబంధాలు బొత్తిగా తెల్వవవు. తెలుసుకోవాలనే జిజ్ఞాస కూడా లేదు. రాజకీయమంటే అధికారం చెలాయించడమని, తండ్రి నుంచి కొడుకు, కూతురు, భర్త నుంచి భార్య రాజకీయాల్ని వారసత్వ ఆస్తిలా చేజిక్కించుకోవడమే. సిద్ధాంతాలు, దార్శనికతలేని రాజకీయ వ్యవస్థ, సామాజిక అసమానతలకు గల తారతమ్యాలను, కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయకుండా దోపిడీ, పెట్టుబడి వర్గాల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలని భావిస్తున్నది. బడుగు, బలహీనవర్గాల ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యే అశేష ప్రజానిక ప్రయోజనాల్ని ఉచితాలనే భ్రమల్లో తేలియాడిస్తున్నది. తమ ఎజెండా ఏంటో చెప్పకుండా పాలకపక్షాన్ని గద్దె దించాలని ప్రతిపక్షాలు, ప్రతిపక్షాన్ని రూపుమాపాలని పాలకపక్షాలు ఉమ్మడిగా ప్రజల కళ్లకు గత ఏడు దశాబ్దాలు గంతలు కడుతూనే ఉన్నాయి. చీకట్లోనే ఇంద్రధనస్సులను ఆవిష్కరిస్తున్నాయి. మనం వాటిని చూస్తున్నట్లు భ్రమిస్తున్నాం. రాజకీయ కుటుంబాలలో పుట్టి, రాజకీయవేత్తలైతున్న మనలాంటి దేశంలో ఇంతకన్నా మెరుగైన పరిస్థితులు ఉంటాయా? మనం ఇంకా గంతలు కట్టుకోవడానికే అల వాటుపడ్డాం. ఇప్పుడన్నా గంతల్ని విప్పుకుందాం. లేదంటే శాశ్వతంగా చీకట్లోకి నెట్టబడుతాం. ●

# ప్రజావాక్కు



## అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలో అంకుర వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలోస్టార్టప్ ఇండియా అనేపథకానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అయితే ఈ అంకురాలు అనుకున్నస్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టంచేస్తోంది.ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ,వ్యాపారవేత్తలుకృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధిచేయకపోవడం ఇత్యాది కారణాలుఅంకురపరిశ్రమల విజయవంతంఅవకపోవడానికి ముఖ్య కారణాలు.అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు.అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించడం ఎంతోఅవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇసుక ప్రకటనలెందుకు?

**అందుబాటులో** ఇసుకఅంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనలఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీ వారిలా వారంవారం ఇసుక లభ్యతపై కోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులో ఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపై నవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

## రోడ్లను బాగు చేయాలి

**ఈ మధ్యకాలంలో** ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో భయంముంచుకొస్తోంది. రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం రోడ్లపరిస్థితి మరీ దారుణంగా ఉండటం వల్లనే. వర్షాకాలం కురిసిన వర్షాలకు దాదాపు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కంకర తేలి రోడ్లపై ప్రయాణించలేక జనం ఎన్నో అగచాట్లు పడుతున్నారు. వాహన ప్రమాదాలకు గురవుతున్నారు.

-పి. నరహరి, హైదరాబాద్

## అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారు చెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు.వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగాపనిచేసేవారు గొప్పలు చెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బంగడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం,వారి నుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమనితెలుసుకోవాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకుమూలం ఓటుహక్కు. ఎన్నికల్లో ఓటింగ్‌శాతాన్నిపెంచేందుకు ఎన్నికలసంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరిణామం. ఇవి అందుబాటులోకి వస్తేప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది.విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలసవెళ్లిజీవిస్తున్నారు. వారుఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోలేదు.వలసదారులంతా ఉన్నచోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## ఇది ప్రజాస్వామ్యం

ఇటీవల కాలంలో కొన్నిరాష్ట్రప్రభుత్వాలు, ప్రతిపక్షాల గొంతులు నొక్కుతున్నాయి.ఇదిప్రజాస్వామ్యం.ప్రజాస్వామ్యబద్ధంగా పాదయాత్రలు,బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరిఇప్పుడు ఈనియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మరోసారి దుర్బుద్ధిని చాటుకున్న పాకిస్థాన్

## టర్కీ, సిరియాకు సాయం చేసే విమానాలను అనుమతించని వైనం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** ఆర్థికంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా, పాకిస్థాన్ తాజాగా వ్యవహరించిన తీరుపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, సిరియాకు సాయం చేసేందుకు మంగళవారం తెల్లవారుజామున టర్కీకి వెళ్తున్న భారత వైమానిక దళానికి చెందిన విమానాలను పాకిస్థాన్ తన గగనతలం నుంచి వెళ్లేందుకు పాక్ నిరాకరించింది. దీంతో పాక్‌పై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున టర్కీ, సిరియాలో



7.9 తీవ్రతతో కూడిన భూకంపం వచ్చింది. ఈ తీవ్ర భూకంపంతో టర్కీ, సిరియా అతలాకుతలమయ్యాయి. భారీ ప్రాణ నష్టంతో పాటు తీవ్ర ఆస్తి నష్టం కూడా సంభవించింది. ఈ భూకంపం కారణంగా దాదాపు 4,800 మందికిపైగా మరణించినట్లు తెలిసింది. 20వేల మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలా మంది శిథిలాల కిందే ఉన్నట్లు సమాచారం. దీంతో ఐక్యరాజ్యసమితి టర్కీ, సిరియాలకు సాయం చేయాలని ప్రపంచదేశాలను కోరాయి. అప్పటికే టర్కీ, సిరియాకు సాయం చేయాలని నిర్ణయించిన భారత్ ఇండియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలు, ఆధునిక డ్రిల్లింగ్ పరికరాలు, మెడిక్స్, రెస్క్యూ డాగ్‌లతో టర్కీవెళ్లాయి. అదానా విమానాశ్రయంలో దిగాయి. అయితే పాకిస్థాన్ తన గగనతలాన్ని ఉపయోగించడానికి విమానానికి అనుమతి నిరాకరించినందుకు భారత బృందాలు మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్‌లోని హిండెన్ ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరిన విమానం పాకిస్థాన్ మీద వెళ్లేందుకు అనుమతి అడిగారు. దానికి పాక్ నిరాకరించడంతో మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చిందని తెలిసింది. ఇప్పటికే టర్కీ చేరుకున్న భారత బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించే పనిలో నిమగ్నమయ్యాయి. టర్కీకి చెందిన డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ శిథిలాల కింద చిక్కుకున్న ప్రజలను రక్షించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సిరియాలో సిబ్బంది కొరత, సరైన పరికరాలు లేకపోవడంతో బాధితులను రక్షించేందుకు సమయం పడుతుంది. భారత్‌లోని టర్కీ రాయబార కార్యాలయం అందించిన సహాయానికి భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది టర్కీ. ఎన్‌డిఆర్ఎఫ్ ప్రత్యేక శోధన అండ్ రెస్క్యూ బృందాలు, శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లతో పాటు భూకంప సహాయక సామగ్రి మొదటి బ్యాచ్ ఇప్పుడే టర్కీకి చేరుకుంది. మీ మద్దతు, సంఘీభావానికి భారత్‌కు ధన్యవాదాలు అని టర్కీ రాయబార కార్యాలయం ఒక ట్వీట్‌లో పేర్కొంది. అయితే భారత్‌ను ఇతర దేశాలకు సహాయం చేయకుండా పాక్ ఆపడం ఇది రెండోసారి. 2021లో ఆఫ్ఘానిస్తాన్‌ను తాలిబాన్లు స్వాధీనం చేసుకున్న సమయంలో ఆఫ్ఘానిస్తాన్ దెబ్బతిన్నది. ఆ దేశాన్ని ఆదుకోవడానికి భారత్ ఆఫ్ఘానిస్తాన్‌కు 50వేల మెట్రిక్ టన్నుల గోధుమలను పంపాలని భారత్ నిర్ణయించింది. ఇస్లామాబాద్ మీదుగా ఆఫ్ఘానిస్తాన్‌కు వస్తువులను వాఘా సరిహద్దు పాయింట్ నుంచి పాకిస్థాన్ ట్రక్కులలో రవాణా చేయాలని ప్రతిపాదించింది. కానీ దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు.

# గత ఇరవై యేళ్లలో 5 భారీ భూకంపాలు



**టర్కీ, ఫిబ్రవరి 7:** వరుస భూకంపాలతో టర్కీ అతలాకుతలం అవుతోంది. వందలాది బిల్డింగ్‌లు నేలమట్టమయ్యాయి. క్షణక్షణానికి మృతుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు 100 సార్లు భూకంపం సంభవించింది. టర్కీలో రిక్టర్ స్కేలుపై 5.6 పాయింట్ల తీవ్రతతో భూమి కంపించింది. టర్కీతో పాటు సిరియాలో భూకంపం వల్ల చనిపోయిన వారి సంఖ్య 4,300లకు చేరింది. భవనాల శిథిలాల కింద ఇప్పటికీ వేలాది మంది చిక్కుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గడయిన 20యేళ్లలో అత్యంత వినాశనం సృష్టించిన భూకంపాలలో ఇదొకటని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత 20యేళ్లలో భారీ వినాశనానికి కారణమైన టర్కీ, సిరియా సహా ఐదు భూకంపాల వివరాలు ఇలా ఉన్నాయి.

**2004లో సుమత్రా దీవులు:** ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో 2004వ సంవత్సరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 9.2 తీవ్రతతో భూమి కంపించింది. దీంతో సుమత్రా దీవుల్లో కనీవినీ ఎరుగని విధ్వంసం నెలకొంది. ఈ దుర్ఘటనలో 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2011లో జపాన్:** జపాన్‌లోని తొహకు ఏరియా 2011వ సంవత్సరంలో వణికిపోయింది. భూకంపం ధాటికి భారీ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 9.1 పాయింట్లుగా నమోదైంది. ఈ విధ్వంసంలో 15,899 మంది చనిపోయినట్లు జపాన్ ప్రభుత్వం తెలిపింది.

**పాకిస్థాన్:** 2013వ సంవత్సరంలో వెస్టర్న్ పాకిస్థాన్‌లో భారీ భూకంపం ఏర్పడింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి వేలాది ఇళ్ల నేలకూలాయి. పెద్ద సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. మొత్తంగా 350 మంది చనిపోయినట్లు అధికారులు అంచనా వేశారు.

**నేపాల్‌లో:** 2015వ యేడాది నేపాల్‌లోని గోర్ఖా వాసులకు ఎంతో విషాదాన్ని మిగిల్చిన సంవత్సరంగా నిలిచింది. ఉన్నట్టుండి కాళ్లకింద భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. కళ్లముందే పెద్దపెద్ద భవనాలు నేలకూలుతుంటే భయంతో ఆర్తనాదాలు చేశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 8,964 మంది ప్రాణాలు కోల్పోగా 21,952 మందికి గాయాలపాలయ్యారు. సుమారు 35 లక్షల మంది నిరాశ్రయులయ్యారని నేపాల్ ప్రభుత్వం వెల్లడించింది.

# అదానీ కోసం రూల్స్ మార్చేశారు

## ప్రధాని మోడీ వల్లే గౌతమ్ అదానీ కుబేరుడయ్యారు

## ముంబయి విమానాశ్రయం అప్పగించడానికి జివికెపై సిబిఐ, ఇడిలను ప్రయోగించారు

## లోక్‌సభలో నిప్పులు చెరిగిన రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని మోడీతో సన్నిహిత సంబంధాల వల్లే గౌతమ్ అదానీ అతికొద్ది కాలంలోనే ప్రపంచ కుబేరుడిగా అవతరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. అదానీ కోసం ప్రభుత్వ నిబంధనలనే మార్చేశారని రాహుల్ దుయ్యబట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ అంశాన్ని ప్రధానంగా రాహుల్ ప్రస్తావించారు. విమానాశ్రయాల నిర్వహణలో పూర్వ అనుభవం లేనివారికి వాటి బాధ్యతలను అప్పగించకూడదని నిబంధనలున్నాయి. కానీ, ఆ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. ఏకంగా దేశంలోని ఆరు విమానాశ్రయాలను అదానీకి కట్టబెట్టింది. అత్యంత లాభదాయక విమానాశ్రయాల్లో ఒకటైన ముంబయి ఎయిర్‌పోర్టును అదానీకి అప్పగించింది. అందుకోసం జివికె గ్రూప్‌పై సిబిఐ, ఇడిలను ప్రయోగించింద్ని అంటూ ప్రభుత్వంపై రాహుల్ విరుచుకుపడ్డారు. 2014లో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద, 2022నాటికి 140 బిలియన్ డాలర్లకు ఎలా పెరిగిందని యువత అడుగుతున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్. ఇలా పాదయాత్ర చేపట్టిన ప్రతి



చోటా.. అదానీ పేరు వినిపించింది. ఆయన అడుగు పెట్టిన ప్రతి వ్యాపారంలోనూ ఎలా సక్సెస్ అవుతున్నారంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నార్లు అని రాహుల్ అన్నారు. 'ప్రధాని మోడీ ఆస్ట్రేలియాకు వెళితే అదానీ గ్రూప్‌నకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. ప్రధాని బంగ్లాదేశ్ వెళితే అక్కడి పవర్ డెవలప్‌మెంట్ బోర్డు అదానీకి 25 యేళ్ల కాంట్రాక్టు ఇచ్చింది. ఇదేం మ్యాజిక్కో అని రాహుల్ ప్రశ్నించారు. శ్రీలంకలో అదానీకి విండ్ పవర్ ప్రాజెక్ట్ ఇవ్వాలని ప్రధాని మోడీ నుంచి అధ్యక్షుడు రాజపక్సపై ఒత్తిడి ఉన్నదని 2022లో శ్రీలంక విద్యుత్ బోర్డు ఛైర్మన్ ఆ దేశ పార్లమెంటరీ కమిటీకి సమాచారమిచ్చారని రాహుల్ ఆరోపించారు. ఇప్పటివరకు అదానీతో కలిసి ఎన్నిసార్లు విదేశాలకు వెళ్లారు. విదేశాల్లో ఎన్నిసార్లు అదానీని కలిశారు..? బిజెపికి గత 20 యేళ్లలో అదానీ ఎంతిచ్చారు..? అంటూ రాహుల్ ప్రశ్నించారు. అగ్నివీర్ స్కీంను రాహుల్ తప్పు పట్టారు. ఆర్మీని ఈ పథకం బలహీనపరుస్తుందని సీనియర్ సైనికాధికారులు ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. అగ్నివీర్ యోజన అనేది సైనికాధికారుల ఆలోచన కాదని, అది ఆర్ఎస్ఎస్, హోంమంత్రిత్వశాఖ ఆలోచన అని రాహుల్ అన్నారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తుండగా.. అధికారపక్ష సభ్యుల నుంచి పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజ్..రాహుల్‌కు సూచించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 89

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,543

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 89 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,543 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,027మంది కోలుకోగా 1771 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,212కి చేరగా,79,88,713 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.

# 2001 గుజరాత్ భూకంపాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమైన ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. టర్కీ, సిరియాల్లో సోమవారం



సంభవించిన భూకంపాల్లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాని భావోద్వేగానికి గురయ్యారని వారు పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని ఆయన గుర్తు చేశారని బిజెపి ఎంపి మనోజ్ తివారీ తెలిపారు. సమావేశం వివరాలను మనోజ్‌తివారీ వెల్లడించారు. టర్కీ, సిరియాల్లో జరిగిన నష్టం గురించి తమకు ప్రధాని వివరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారని పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంలో దాదాపు 13వేలమంది చనిపోయిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ విషాదానుభవం టర్కీ ప్రజల కష్టాలను అర్థం చేసుకునేలా చేసిందన్నారు. పలు దేశాలు భూకంపం వల్ల బాధలు పడుతున్న ఆ రెండు దేశాలకు సహాయమందిస్తున్నాయి. భారత్ నుంచి ఎన్‌డిఆర్ ఎఫ్ బృందాలతోపాటు మందులు, డాగ్‌స్క్వాడ్స్, ఇతర సామగ్రిని ఆ దేశాలకు పంపించారు.

# నాకు ఉద్దేశపూర్వకంగానే పాస్‌పోర్టు తిరస్కరిస్తున్నారు!

## జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం కూతురు ఇల్తిజాముఫ్తీ ఆరోపణ



**శ్రీనగర్, ఫిబ్రవరి 7:** తన పోలీస్ ధ్రువీకరణపై ఆరు నెలలకుపైగా సిఐడి ఆర్.ఆర్ స్వాయిన్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ఎడిజిపి) ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూతురు ఇల్తిజా ముఫ్తీ ఆరోపణలు చేశారు. అలాగే తన పాస్‌పోర్టును ఉద్దేశపూర్వకంగానే తిరస్కరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు గత నెల 9న ఎడిజిపికి ఆమె లేఖ రాశారు. విదేశీ ప్రయాణం చేసే హక్కు అనేది తన ప్రాథమిక హక్కు అని, ప్రతివాది, విచారణ ఏజెన్సీలు సుదీర్ఘకాలంగా విచారణ నిర్వహిస్తూ తనను నిరే త్వతుకంగా నిర్బంధించడం తగదని ఆ లేఖలో ఆమె పేర్కొన్నారు. తన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని, దాంతో తాను ఎంతో మనోవేదన చెందుతున్నాననే విషయాన్ని లేఖ ద్వారా మీకు విన్నవిస్తున్నానని ఇల్తిజాముఫ్తీ అన్నారు. తానెప్పుడూ చట్టాన్ని ఉల్లంఘించలేదని, చట్టానికి, న్యాయానికి కట్టుబడిన ఓ పౌరురాలినని ఈ దృష్టికి తెస్తున్నానని అన్నారు. అయితే ఇల్తిజాముఫ్తీ పాస్‌పోర్టు గడువు గత యేడాదిలోనే ముగిసిపోగా, పాస్‌పోర్టు రెన్యువల్ కోసం గత యేడాది జూన్ 8వ తేదీన ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయితే తనకు ఇంతవరకు కొత్త పాస్‌పోర్టు అందలేదని, దాంతో తాను తీవ్ర అసంతృప్తికి లోనయ్యాయని, తన దరఖాస్తు తాజా పరిస్థితిని ఆన్‌లైన్‌లో వెతకగా, అది ఇంకా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసింది. బద్గామ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగత పోలీసు ధ్రువీకరణ జరగాల్సి ఉందని తేలిందని, దాంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యాయని ఎడిజిపి కార్యాలయానికి రాసిన లేఖలో ఇల్తిజాముఫ్తీ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, తన తల్లి అయిన మెహబూబాముఫ్తీని 2019 పోలీసులు అరెస్టు చేసిన నిర్బంధంలో ఉంచినప్పుడు ఆ సందర్భంగా ఇల్తిజాముఫ్తీ వెలుగులోకి వచ్చారు. ఇకపోతే.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ సహా కుటుంబసభ్యులందరి పాసుపోర్టులను తిరస్కరించారు. దాంతో మాజీ సిఎం తల్లి గుల్షన్ నాజిర్ గత యేడాది వెళ్లాల్సిన మక్కా ప్రయాణం కూడా పాస్‌పోర్టు తిరస్కరణ కారణంగా నిలిచిపోయింది.

కాగా, ఈ విషయమై స్పందించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు నాజిర్‌కు కొత్తగా పాస్‌పోర్టు జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని గత నెల లో పాస్‌పోర్టు ఆఫీసర్‌ను ఆదేశించింది.

# బెంగళూరులో అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన కారు

## ఇద్దరు మృతి.. వాహనంపై బిజెపి ఎమ్మెల్యే స్టిక్కర్

**బెంగళూర్, ఫిబ్రవరి 7:** బెంగళూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారు. రద్దీగా ఉండే రహదారిలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్‌యువి వాహనం అదుపుతప్పి పలు వాహనాలను ఢీకోట్టడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి కారణమైన వాహనంపై బిజెపి ఎంఎల్ఎ హర్తాల్ హాలప్పకు



సంబంధించిన స్టిక్కర్ ఉంది. అయితే, ప్రమాద సమయంలో ఎంఎల్ఎ అందులో లేరు. వాహనం కూడా ఆయనది కాదు. ఆయన కుమార్తె సుస్మితా హాలప్ప మామ రామూసురేశ్ పేరుతో ఆ వాహనం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిమ్స్ ఆస్పత్రిలో పని చేసే సుస్మితను తీసుకొచ్చేందుకు వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మోహన్(48)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాద సమయంలో డ్రైవర్ తాగినట్లు ఏమీలేదని పోలీసులు తెలిపారు. వాహనాన్ని అదుపు చేసే క్రమంలో బ్రేకులు వేయకుండా యాక్సలేటర్‌ను తాకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అదుపు తప్పిన కారు పలు వాహనాలను ఢీకొట్టింది.

# యుపిలో మరో ఘోరం ఓ వ్యక్తిని 10 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

**మథుర, ఫిబ్రవరి 7:** ఇటీవల ఢిల్లీలో ఓ యువతిని కారు దాదాపు 20 కిలోమీటర్లు లాక్కెళ్లిన ఘటనలాంటిదే తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ జరిగింది. కారు కింద చిక్కుకుపోయిన వ్యక్తిని 10 కిలోమీటర్లమేర ఈడ్చుకెళ్లారు. మథురలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ కేసులో వాహనం నడిపిన ఢిల్లీవాసి వీరేంద్రసింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, కారు కింద ఉన్న వ్యక్తి వేరే ప్రమాదంలో చనిపోయాడని, పొరపాటున తన వాహనం కింద చిక్కుకున్నాడని నిందితుడు అంటున్నాడు. వీరేంద్రసింగ్ మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆగ్రా నుంచి నోయిడాకు వెళ్తుండగా..మథుర సమీపంలోని టోల్‌గేట్ వద్ద అతని కారు కింద ఓ వ్యక్తి మృత దేహం ఇరుక్కుపోయి ఉన్నట్లు అక్కడి సిబ్బంది గుర్తించారు. అప్పటికే మృతదేహం ఛిద్రమైంది. దట్టమైన పొగమంచు వల్ల దారి సరిగ్గా కనబడలేదని, ఈ క్రమంలోనే వేరే వాహనం కింద పడి చనిపోయిన వ్యక్తి తన కారు కింద చిక్కుకుపోయాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# న్యాయమూర్తిగా ఎల్సీవీ గౌరి నియామకం సరైందే: పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మహిళా న్యాయవాది లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరిని మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. సరైన కారణాలు లేకుండా వేసిన ఈ పిటిషన్‌ను తాము అంగీకరించబోమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే, మంగళవారం ఉదయం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా గౌరి ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టుకు చెందిన మదురై ధర్మాసనం విచారించే కేసుల్లో న్యాయవాది గౌరి కేంద్రం తరపున వాదించారు. ఆమెకు బిజెపితో రాజకీయ సంబంధాలున్నాయనే విమర్శలతో పాటు క్రిస్టియన్లు, ముస్లింల గురించి విద్వేష ప్రసంగాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆమెను మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సోమవారం ఆమె నియామకానికి కేంద్రం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం అసాధారణ రీతిలో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేసి అత్యవసర విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌లో లేవనెత్తిన అంశం గౌరి అర్హతలకు సంబంధించినది కాదు. ఆమె అనుకూలమైన వ్యక్తి కాదా అన్నదాని గురించి. ఈ రెండింటి మధ్య తేడా ఉంది. అర్హతలను సవాల్ చేయొచ్చు. కానీ అనుకూలతల విషయానికొస్తే కోర్టు అందులో జోక్యం చేసుకోదు. ఇక ఆమె రాజకీయ సంబంధాల విషయానికి వస్తే, అవన్నీ పరిశీలించిన తర్వాతే కొలీజియం ఆమె పేరును సిఫార్సు చేసింది. అంతేకాకుండా ప్రస్తుతం ఆమెను అదనపు న్యాయమూర్తిగానే నియమించారు. ఈ పదవీకాలం పూర్తయిన తర్వాత ఆమెను శాశ్వత న్యాయమూర్తిగా సిఫార్సు చేసే సమయంలో కొలీజియం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవచ్చు. అదనపు న్యాయమూర్తుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని శాశ్వత జడ్జీలుగా నియమించని సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి' అని ధర్మాసనం వెల్లడించింది. ఆమె జడ్జీగా ప్రమాణస్వీకారం చేయకుండా తాము ఆదేశాలు జారీచేయలేమని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

# కనిపించకుండా పోయిన కిమ్



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 7:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ దాదాపు నెల రోజుల నుంచి బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. ఈ వారం ఆ దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో కొరియన్ పీపుల్స్ ఆర్మీ 75వ వార్షికోత్సవ పరేడ్ జరగనుంది. ఈ సమయంలో దేశాధినేత సుదీర్ఘకాలం పాటు కనిపించకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఆయన ఆరోగ్యం బాగోలేదని ప్రచారం జరుగుతోంది. 2014 తర్వాత కిల్ దాదాపు 40 రోజుల పాటు అదృశ్యం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆదివారం జరిగిన పొలిట్ బ్యూరో సమావేశానికి కూడా ఆయన హాజరుకాలేదు. ప్యాంగ్యాంగ్‌లో ఉత్తరకొరియా సైన్యం సైనిక కవాతుకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఆ సైన్యం ఏర్పడి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆ దేశం సొంతంగా తయారు చేసిన క్షిపణులు, అణ్వాయుధాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించే అవకాశాలున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరకొరియా సాధన చేస్తున్న దృశ్యాలను వాణిజ్య ఉపగ్రహాలు గుర్తించాయి. సోమవారం జరిగిన మిలటరీ కమిషన్ సమావేశానికి మాత్రం కిమ్ అధ్యక్షత వహించినట్లు పేర్కొన్నారు. కానీ ఎలాంటి ఫోటోలను విడుదల చేయలేదు. కీలక రాజకీయ సైనిక అంశాలపై ఆయన చర్చించినట్లు వెల్లడించింది. యుద్ధ సన్నద్ధతను మరింత పెంచుకోవాలని ఆయన పేర్కొన్నట్లు కొరియన్ పీపుల్స్ ఆర్మీ పేర్కొంది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ దక్షిణ కొరియా సందర్శించడాన్ని ఉత్తరకొరియా తప్పుబట్టింది.

# సెస్సులు,సర్ ఛార్జీలలో రాష్ట్రాలకు వాటా లేదు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కేంద్రం వసూలు చేసే సెస్సులు,పన్నులపై విధించే సర్ ఛార్జీలు, ఇతర సుంకాలలో రాష్ట్రాలకు వాటా ఉండదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. సెస్సులు,సర్ ఛార్జీలు, ఇతర సుంకాల పేరుతో వసూలు చేసే మొత్తాలను కేంద్ర ప్రభుత్వమే వినియోగిస్తుందని ఆమె తెలిపారు. 2014..15 నుంచి 2021..22 వరకు సెస్సుల రూపంలో కేంద్రం వసూలు చేసిన మొత్తాలను ఆమె పేర్కొన్నారు. 2014..15లో సెస్సుల కింద కేంద్రం వసూలు చేసిన మొత్తం రూ.82,914 కోట్లు కాగా, 2021..22 ఆర్థిక సంవత్సరంలో సెస్సుల కింద వసూలైన మొత్తం 3 లక్షల 52 వేల 728 కోట్లు అని ఆమె తెలిపారు. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటాల గురించి అడిగిన మరో ప్రశ్నకు కూడా ఆమె సమాధానమిచ్చారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసుమేరకు కేంద్ర పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. 2020..21 నుంచి 2025..26 వరకు రాష్ట్రాలకు పన్నుల వాటా విషయంలో 15వ ఆర్థిక సంఘం చేసిన సూచనలను ఆమె వివరించారు. రాష్ట్ర జనాభాకు 15 శాతం, భౌగోళిక విస్తీర్ణానికి 15 శాతం, అటవీ, పర్యావరణానికి 10 శాతం, ఆదాయ వనరులకు 45 శాతం చొప్పున వెయిటేజీ ఇవ్వాలని ఆర్థిక సంఘం ప్రతిపాదించిందని ఆర్థికమంత్రి తెలిపారు. ఈ ప్రాతిపదికన పన్నుల పంపిణీలో బీహార్‌కు 10 శాతం, ఉత్తర్‌ప్రదేశ్‌కు 17 శాతం, మధ్యప్రదేశ్‌కు 7 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 4 శాతం దక్కనున్నాయి.

# టర్కీ భూకంపం శిథిలాల కింద సజీవంగా స్టార్ ఫుట్‌బాలర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ప్రపంచాన్ని ఉలిక్కపడేలా చేసింది. పావుగంట వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు వదిలారు. తాజా సమాచారం ప్రకారం 4800కు పైగా మృతదేహాలను శిథిలాల నుంచి రెస్క్యూ టీంలు వెలికి తీశాయి. వందల సంఖ్యలో భారీ బిల్డింగ్‌లు కూలిపోవడం, అర్ధరాత్రి కావడంతో గాఢనిద్రలో ఉండడంతో ప్రజలు బయటకు పరుగులు తీసేందుకు కూడా వీల్లేకుండా పోయింది. వేలాది మంది ఇంకా శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. టర్కీ, సిరియాలో ఎంతెంత మంది మరణించారనే సమాచారంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఘనా స్టార్ ఫుట్‌బాల్ క్రిస్టియన్ అట్సు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతను టర్కిష్ సూపర్ క్లబ్ హాట్సే పోర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. భూకంపం సంభవించిన సమయంలో క్రిస్టియన్ అట్సు సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటే ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్నాడు. అయితే దేవుని దయవల్ల అతనికి ఏం జరగలేదు. రెస్క్యూ టీం వచ్చి అట్సును శిథిలాల నుంచి బయటికి తీసి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఘనాకు చెందిన రేడియో కమ్యూనికేషన్ స్టేషన్ మార్నింగ్ బులెటిన్‌లో వెల్లడించింది.



మీకొక గుడ్‌న్యూస్. మాకు అందిన సమాచారం ప్రకారం ఘనా స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ ప్రాణాలతో బయటపడ్డాడు. భూకంపం సంభవించిన టర్కీలోని సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటేలో అతను ఉంటున్న బిల్డింగ్ కూలింది. దీంతో శిథిలాల కింద చిక్కుకున్నాడు. రెస్క్యూ సిబ్బంది అతన్ని రక్షించారు. అంటూ పోస్ట్ చేసింది. ఇక అట్సు చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్‌కు కూడా గతంలో ప్రాతినిథ్యం వహించాడు. న్యూక్యాసిల్‌కు అయిదేళ్లపాటు ఆడిన క్రిస్టియన్ అట్సు 2021లో సౌదీ అరేబియా క్లబ్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఇటీవలే టర్కిష్ ఫుట్‌బాల్ క్లబ్‌కు మారాడు. ఇక ఘనా తరఫున 65 మ్యాచ్‌లాడిన అట్సూ 9 గోల్స్ చేశాడు.

# గడప గడపకూ వెళ్లండి : బిజెపి ఎంపిలకు ప్రధాని మోడీ సలహా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల వాతావరణ వచ్చేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రభుత్వాలు, అధికారంలో ఉన్న పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ఇదే క్రమంలో ఎపిలో వైసిపి వంటి పార్టీలు గడప గడపకూ ప్రభుత్వం వంటి కార్యక్రమాలు చేపడుతుండగా, ఇప్పుడు జాతీయస్థాయిలో ప్రధాని మోడీ బిజెపి ఎంపీలకు దాదాపు ఇలాంటి పిలుపే ఇచ్చారు. మంగళవారం బిజెపి ఎంపీలతో నిర్వహించిన భేటీలో ప్రధాని మోడీ వారికి కీలక సూచనలుచేశారు. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు బిజెపి ఎంపీలు జనంలోకి విస్తృతంగా వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. ఓటర్లకు బిజెపి ఎంపీలు చేరువకాగలిగితే ప్రజా వ్యతిరేకత అనేదే ఉండదని మోడీ వారికి స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణం ఎంపీలు తమ నియోజకవర్గాలకు వెళ్లి జనంతో మమేకం కావాలన్నారు. తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రసంగం తర్వాత ఎంపీలతో పార్లమెంటరీ పార్టీ భేటీలో మాట్లాడిన ప్రధాని మోడీ ఇది ఎన్నికల బడ్జెట్ అని చెప్పే ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఓటర్లను చేరువకావడం వల్ల లభించే ప్రయోజనాలపై ఎంపీలకు పలుమార్లు మోడీ దిశానిర్దేశం చేస్తూనే ఉన్నారు. కేవలం 400 రోజులు మాత్రమే ఉందని, ఈ సమయంలో ప్రజా సేవలు మెరుగుపర్చడంతో పాటు వారికి అన్ని విధాలా చేరువ కావాలని మోడీ కోరారు. సమాజంలో ప్రతీ వర్గానికి చేరువ కావాలని మోడీ సూచిస్తున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయండి: ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రభు




పాడేరు, ఫిబ్రవరి7,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక జిల్లా కమిటీ సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి నిర్వహిస్తున్న సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ప్రభు డిమాండ్ చేశారు. విద్యార్థులు అందరూ ఈ మూడు నెలల వ్యవధిలో ఎవరు కూడా పూర్తిస్థాయిగా కాలేజీలో అటెండ్ కాలేదని, పుస్తకాలతో ఎవరు కుస్తీలు పట్టలేదని విద్యార్థులు అందరూ కూడా ఇంటర్నల్ సిప్ పేరుతో జరక్ షాపుల్లో హొటల్స్‌లో, పెట్రోల్ బంకుల్లో ఇతర ఇతర ప్రాజెక్టులో నిమగ్నమయ్యారని ఈ పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులు కచ్చితంగా ఉత్తీర్ణులు కాలేరని, పరీక్షలు తప్పే ప్రమాదం ఉందని విద్యార్థులు అందరూ కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. పరీక్షలు నిర్వహించి మా జీవితాలతో ఆడుకోవద్దని, పరీక్షలు నిర్వహిస్తే కచ్చితంగా వాయిదా వేయాలని మరోసారి హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చిన్నారావు, మచ్చరాజు, లోకేష్, దొంబ్ర, శ్రీను, భీమరాజు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రెగ్యులర్ కాలేదనే బాధతో మరో హెల్త్ అసిస్టెంట్ మృతి

### అనాధగా మారిన కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

పాడేరు, ఫిబ్రవరి7,ప్రభాతవార్త



చాలీచాలని జీతంతో తన పైన ఆధారపడిన కుటుంబం పోషణ కష్టంగా మారడంతో తన ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఆశలు నెరవేరదని బెంగతో మరో కాంట్రాక్ట్ పారా మెడికల్ ఉద్యోగి మరణించడం చాలా బాధాకరమైన విషయమని, మిత్రుడు గోపాలరావు మృతికి విచారం వ్యక్తం చేస్తున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని యూనియన్ తరపున ప్రకటిస్తున్నామని గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారు జామున అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడిపల్లి పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారామెడికల్ హెల్త్ అసిస్టెంట్ కోడా గోపాలరావు అకాల మరణం వారి కుటుంబాన్ని ఆర్థికంగా రోడ్డు మీద పడేసిందని కాంట్రాక్టు ఉద్యోగం చేస్తూ చాలీచాలని జీతలతో కుటుంబ పోషణ చేయడం చాలా ఇబ్బందికరంగా మారిందని, గత కొద్ది సంవత్సరాలు క్రితం తన అన్న మరణించడంతో వారి కుటుంబ సభ్యులను అలాగే తన కుటుంబ సభ్యులను తన తమ్ముడి కుటుంబ సభ్యులను కూడా పోషించే బాధ్యత తన మీదే పెట్టుకున్న హెల్త్ అసిస్టెంట్ గోపాలకృష్ణ తీవ్ర మనోవేదనకు గురై మంగళవారం తెల్లవారు జామున సొంత గ్రామంలోని మరణించడం జరిగిందన్నారు. గోపాలరావు కుటుంబాన్ని ఆదుకోవాలని, చిన్నపిల్లల పోషణ చదువు బాధ్యతలను ప్రభుత్వమే తీసుకోవాలని, తక్షణమే న్యాయం జరిగేలాగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని యూనియన్ నాయకులు కోరారు. యూనియన్ తరపు మట్టిఖర్చులకు గాను ప్రస్తుతానికి రూ.వెయ్యి ఆర్థిక సహాయం యూనియన్ నాయకులు అందించారు. యూనియన్ ఉపాధ్యక్షులు కమ్మిడి లక్ష్మణరావు గోవిందు వీరన్నపడాల్ పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు

### 17,18,19 తేదీలలో శివరాత్రి ఉత్సవాలు : సబ్ కలెక్టర్ వి.అభిషేక్



పాడేరు/హుకుంపేట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రముఖ శైవ క్షేత్రం మత్స్యగుండం శివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఈనెల 17,18,19 తేదీలలో హుకుంపేట మండలం మత్స్యగుండం మత్స్యలింగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాల నిర్వహణపై మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మహాశివ రాత్రి జాతరను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 220 మంది పోలీసులు 10 మంది ఎస్సైలతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు చెప్పారు. మహిళలు మత్స్యగెడ్డలో స్నానాలు చేసే ఘాట్‌ల వద్ద మహిళా పోలీసులను నియమించాలని అన్నారు. ఉత్సవంలో మద్య నిషేధం అమలు చేయాలని చెప్పారు. భక్తులకు రవాణా ఇబ్బందులు లేకుండా 15బస్సులను నడపాలని ఆర్టిసి అధికారులకు సూచించారు. హుకుంపేట తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడి ఓ వెంకట్రావు, పంచాయితీ రాజు ఇఇ కొండయ్యడాల్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.లీలా ప్రసాద్, ఆర్‌టిసిడిఎంఆర్ఎస్ నాయుడు, జిసిసి డిఎం కె.పార్వతమ్మ, సిడిపిఓ దేవి, ఉత్సవ కమిటి అధ్యక్షులు మఠం సింహాచలం నాయుడు, సర్పంచ్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి వినుముల గోపాల పాతుడు, మత్స్యకొండబాబు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## విడబ్ల్యుఎస్‌సీ కమిటీ బ్యాంక్ ఖాతాల ప్రారంభం

జి.మాడుగుల, ఫిబ్రవరి 7ప్రభాతవార్త



డిపిఎంయు టీమ్ నేతృత్వంలో విడబ్ల్యుఎస్‌సీ కమిటీ బ్యాంక్ ఖాతాల ప్రారంభం నిమిత్తం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంకు ఎంపీడీఓ లోహిత్ జైసాగర్ అధ్యక్షత వహించారు. డిపిఎంయు టీమ్ జిల్లా కో-ఆర్డినేటర్ ఐఎస్ఎ పుల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ ఐఈసి నరేష్‌లు ఈ సమావేశానికి నేతృత్వం వహించారు. స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది వారిచే 17 గ్రామ పంచాయితీలు సర్పంచ్‌లు, కార్యదర్శులతో బ్యాంక్ ఎకౌంట్స్‌ను ప్రారంభించారు. పాడేరు సిబ్బంది మాణిక్యం, శ్రీను, రామ్మూర్తి అన్నీ గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కలిసిన చిన్నరమణయ్యపేట ఉప సర్పంచ్ బుడ్డిగా శ్రీను



దేవీపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట ఉప సర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ చిన్న రమణయ్యపేట పంచాయితీలో పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురైన నిర్వాసిత కుటుంబాలకు రెండు మూడు జాబితాలకు నిర్వాసిత గృహాలు కట్టారని శుక్రవారం గ్రామసభ జరిగిందని నిర్వాసితులు అందరికీ తప్పనిసరిగా ఇల్లు కట్టించాలని ఉప సర్పంచ్ ఎమ్మెల్సీ అనంతబాబు వద్దకు సమస్యను తీసుకెళ్లారు వెంటనే స్పందించి ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సమస్యను తక్షణ పరిష్కారం చేశారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాయకులు కోమలి ప్రసాద్ సొసైటీ ప్రెసిడెంట్ కోమలి ప్రసాద్ మాజీ జెడ్పిటిసి తనయుడ మట్టా వెంకట్‌కుమార్ పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగి గిరిజనుడు మృత్యువాత.. మరో ముగ్గురు తీవ్ర అస్వస్థత

### ఎవరో గిట్టని వ్యక్తులు కల్లులో విషం కలిపారని గిరిజనుల ఆరోపణ

చింతపల్లి/గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ పరిధిలో చిన్న ఆకులూరు గ్రామానికి విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాంగి రామదాసు కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఒరిస్సా ప్రాంతం నుండి బంధు మిత్రులు ఇంటికి రావడంతో ఆదివాసి సాంప్రదాయ ప్రకారంగా మంచి చెడ్డ అనే అనేక కార్యక్రమాలలో భాగంగా జీలుగు కల్లును తీసుకువచ్చి కుటుంబసమేతంగా సేవించడం జరిగింది. సేవించిన కొద్ది నిమిషాలకే తీవ్ర అస్వస్థతకు గురికావడంతో గ్రామస్తులు గమనించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. హుటా హుటిన గ్రామానికి చేరుకున్న 108 అంబులెన్స్ సహాయంతో సప్పర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యాధికారుల సహాయంతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న పాంగి లోవరాజు(25) అనే గిరిజ నుడు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అస్వస్థతకు గురైన మరో ముగ్గురికి మరింత మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వైద్య అధికారులు తెలిపారు. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## కరాటే ఛాంపియన్ షిప్‌లో మెడల్స్ సాధించిన వారికి అభినందనలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

భీమిలి మండలం, రేఖవానిపాలెం గ్రామ పంచాయితీ నందు సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అండర్-16 ఏపీ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించిన బాలురు బాలికలను, మహిళల్ని పురం గ్రామానికి చెందిన కోచ్ కర్రి చిట్టిబాబుని అభినందించారు. ఉప సర్పంచ్ పి.గంగశ్రీను, వార్డు సభ్యులు ఎ.అప్పలస్వామి, పార్టీ ప్రెసిడెంట్ ఎం.హరిశంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ది హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

ఆనందపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



భీమిలి క్రాస్ రోడ్ సమీపంలో గల ది హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి హాజరయ్యారు. అల్లు భానుమతి (మాజీ ఎమ్మెల్యే), చైర్మన్, డి హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్, కరస్పాండెంట్ యర్రా సన్యాసినాయుడు, సి.ఇ.ఒ. వై.రఘురామ్ హాజరయ్యారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో విద్య మరింత క్రియాశీలకంగా, పరిశోధనాత్మకంగా ఉండాలని సూచించారు. చైర్‌పర్సన్ భానుమతి మాట్లాడుతూ స్కూల్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

## గిరిజన మిత్ర ఫౌండేషన్ ద్వారా మెడికల్ క్యాంప్



దేవీపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం మంటూరు కాలనీలో ఎస్.కె.హెచ్ హాస్పిటల్స్ వారు గిరిజన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో అనేక రకాల అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్న ప్రజలకు చెకప్స్ చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని ముఖ్యంగా కీళ్లనొప్పులు, గర్భిణీ సమస్యలు, జనరల్ ప్రబ్లమ్స్ చూస్తున్నామని తెలిపారు. డా.వెంకట కృష్ణ, అనిల్, మోనిక ఆసుపత్రి సిబంది, గిరిజన మిత్ర ఫౌండేషన్ సిబ్బంది శ్రీను, సూరిబాబు, బాపన్నదొర, సుందకుమార్ పందాయమ్మ, రామకృష్ణ, సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లచ్చుభుక్త రామారావు వర్ధంతి కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మహేష్

భీమునిపట్నం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



భీమిలి మండలం, లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కీర్తిశేషులు లచ్చుభుక్త రామారావు ప్రథమ వర్ధంతికి హాజరై కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యం చెప్పి ఆయ న పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని నివాళులు భీమిలి నియో జకవర్గం వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పుడు, భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు భీమిలి మండలం వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, సింగ బంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, మద్దిల వెంటరమణ, గాడు శ్రీను, భీమిలి మండలం నాయకులు, పంచాయితీ కార్యాచరణ వర్గం నాయకులు పాల్గొన్నారు.

## ఐటిడిపి అధ్యక్షుని సోదరునికి నివాళులర్పించిన టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ



భీమునిపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ నాలుగో వార్డులో భీమిలి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు మరుపల్లి రాజేంద్ర ప్రసాద్ సోదరుడు అకాల మరణం చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబుతోపాటు వార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు, నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్‌కుమార్ పాల్గొన్నారు.

## అనంత పద్మనాభం కళ్యాణోత్సవానికి విరాళం

పద్మనాభం, జనవరి 7 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో మార్చి నెలలో జరుగు శ్రీ అనంతపద్మనాభ స్వామి కళ్యాణోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ అనంతపద్మనాభ స్వామి ఈవోకు రూ.20వేల చెక్కును అందజేశారు. పద్మనాభం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ బిజెపి నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఉప్పాడ అప్పారావు పాల్గొన్నారు.

## బాందేవ్‌పురం గ్రామపంచాయితీలో భూ ఆక్రమణ



భీమునిపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బందేవపురం గ్రామపంచాయితీలో మద్ది గ్రామ రెవెన్యూ పరిధిలో 80/1 సర్వే నెంబర్లులో ఉన్న జిరాయితీ పట్టా భూమిని ఆక్రమించేందుకు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మంగళవారం ఉదయం 11గం.లకు సాగుదారులైన లబ్ధిదారులపై మారణాయుధాలతో దాడి చేసి భూమి ఆక్రమణకు పాల్పడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో భూమి సాగుదారులు అయినసాగి కృష్ణమూర్తి రాజు వారి సోదరులు పోలీసులను ఆశ్రయించారు. ఆక్రమణదారుల నుంచి రక్షించాలని కోరుతూ ఫిర్యాదును ఇచ్చారు. స్థానిక అధికారి పార్టీ నాయకులు అండదండలతో తమ భూమిని ఎలాగైనా ఆక్రమించేందుకు పాల్పడుతున్నారని సాగుదారులు వాపోతున్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు : సిపిఐ జిల్లా కార్యదర్శి

నర్సీపట్నం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గ్రామీణ ఉపాధి హామీ పథకంనకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆరోపించారు. గత బడ్జెట్లో 89400 కోట్లు కేటాయించి ఈ బడ్జెట్ 60వేల కోట్లు మాత్రమే కేటాయిస్తూ 29400 కోట్లు భారీగా తగ్గించిన కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని, ఉపాధి హామీ 30కోట్ల జాబ్ కార్డు కల్పించాలని, కేంద్ర బడ్జెట్లో 2లక్షల 40వేల కోట్లు కేటాయించాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ఎన్) ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం నర్సీపట్నం శ్రీకన్య సెంటర్ నుండి కేంద్ర ప్రభుత్వ పోస్టల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కూలి పని చేసుకుంటున్న నిరుపేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ పేదవారిని మోసం చేసే విధంగా పరిపాలన చేయడం ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిందేనని కాగా ఉపాధి చట్టాలను ఉల్లంఘిస్తూ పేదవాడి కూలి డబ్బును కేంద్ర బడ్జెట్లో కోత పెట్టడం అనేది చాలా సిగ్గుచేటన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 30 కోట్ల జాబ్ కార్డులకు పని కల్పించాలంటే రెండు లక్షల 40 వేల కోట్ల రూపాయల అవసరం ఉందని, గత బడ్జెట్లో 89,400 కోట్లు కేటాయించిందని, ఈ సంవత్సరం గాను కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించడం 29,400కోట్లు తగ్గించడం చాలా దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకొని జాబ్ కార్డు, 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 రోజు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ప్రజా సంఘ నాయకులు శివలంక కొండలరావు, డిసిహెచ్ క్రాంతి కుమార్, పెద్దాడ లాపరాజు, జి.గురుబాబు, జి.రాధాకృష్ణ, మేకా సత్యనారాయణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, మేకా భాస్కరరావు, వై.పాపారావు, ఎన్.నాగేశ్వరరావు, జోగురాజు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హొప్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం



నర్సీపట్నం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్పింగ్ హొప్ కౌన్సిలింగ్ సెంటర్‌ను మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్ ఐవి.జయరాం, ప్రముఖ సైకాలజిస్ట్, ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.ఉమామహేశ్వరరావు, సైకాలజిస్ట్ డా.సీతాపతి, పద్మనాభునిరాయుడు చేతులు మీదుగా ప్రారంభించారు. ఆర్డీవో మాట్లాడుతూ చిన్నారుల నుండి పెద్దల వరకు ఎంతో మంది వివిధ రకాల మానసిక సమస్యలకు గురి అవుతున్నారన్నారు. ఈ మానసిక సమస్యలకు అనేక కారణాలు ఉంటాయని, ఇటువంటి వారి కోసం సౌకలాజికల్ కౌన్సిలర్లు అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నర్సీపట్నం కేంద్రంగా ఈ హెల్పింగ్ హొప్ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. హెల్పింగ్ హొప్ సెంటర్ కౌన్సిలర్, డైరెక్టర్ సుమ మాట్లాడుతూ చిన్నారుల ప్రవర్తనా సమస్యలు, చదువు వల్ల వచ్చే ఒత్తిడి, డిప్రెషన్, ఏకాగ్రత లోపం, అతిసిగ్గు, ఇతరులతో కలవలేకపోవడం, అతి అల్లరి, మాట వినకపోవడం, అతిగా మొబైల్ చూడటం, దొంగతనాలు, రాయలేక పోవడం, కుదురుగా ఉండకపోవడం మొదలగు సమస్యలకు చైల్డ్ కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని అలాగే దాంపత్య సమస్యలు, ప్రేమ రాహిత్యం, అవగాహన లోపం, ప్రేమ వైఫల్యాలు, ఆత్మహత్య భావనలు, ఆత్మన్యూనతా భావనలు సమస్యలకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయబడుతుందన్నారు. బాధాకర సంఘటనల నుండి తేరుకో లేకపోవడం, స్టేజ్ ఫియర్, అసహనం, కోపం, అనేక మానసిక సమస్యలకు, మన ఆలోచన విధానంలో మార్పు తెచ్చుకోవడం ద్వారా వాటిని పరిక్షించుకోవచ్చునన్నారు.

## అంగన్వాడీ ఆయా ఉద్యోగానికి దరఖాస్తు ఆహ్వానం

నర్సీపట్నం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని అంగన్వాడి ఆయా ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మేరీ సువార్త తెలిపారు. వివాహం చేసుకున్న అభ్యర్థి అయి ఉండాలని అభ్యర్థి వయసు 21సం. నుండి 35సం. లోపల ఉండాలని అదే వార్డుకు సంబంధించిన వ్యక్తి అయి ఉండి ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి ఉండాలని దరఖాస్తులను ఈ నెల 13వ తారీకు లోపల ఐసిడిఎస్ ఆఫీస్‌కి అందజేయాలని తెలియజేశారు.

## విశ్వ వ్యాపకమైన చైతన్య స్వరూపమే సౌందర్యలహరి : బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ

మాధవధార, ఫిబ్రవరి7 ప్రభాతవార్త



అఖండ సచ్చిదానందానంద స్వరూపాన్ని, విశ్వమంతా వ్యాపించిన చైతన్యాన్ని ఆరాధించడమే సౌందర్యమని, సౌందర్యలహరి అంటే సర్వ వ్యాపకమైన చైతన్య స్వరూపిని అమ్మ అని అర్థమని, ప్రాచీన ఋషులు అందించిన అనేక పురాణాలు,వేద, వేదాంగ రహస్యాలను పాశ్చాత్యులు ఆంగ్లభాషలోనికి అనువదించి పరవశించినారని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ పేర్కొన్నారు. ఎంవీపి కాలనీ సెక్టార్-6లోని ఎబిసి పార్క్ ప్రాంగణంలో ఆహ్లాదకర ప్రశాంత వాతావరణంలో శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి 4వ రోజు ప్రవచన మహోత్సవాన్ని శ్రీ షణ్ముఖ శర్మ కొనసాగించారు. పరమగురువులు మాస్టర్ ఇ.కె, మాస్టర్ సివివి దివ్యాశీస్సులతో జ్యోతిషచార్య ఎంఆర్ఎల్ రావు శిష్యులు కెవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృత్వంలో నిర్వాహకులు వీవీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించిన శ్రీ హనుమత్ సామూహిక పూజలో 108మంది దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కొడుకుల కృష్ణవేణి బృందం ఆలపించిన కీర్తనలతోను, భక్తి సంగీత గానామృతంతో ఆద్యంతం ఆహుతులను అలరించారు. ఆంధ్రా యూనివర్సిటీ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి షణ్ముఖశర్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కంటి వైద్య శిబిరం



యలమంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

యలమంచిలి సిహెచ్‌సి వద్ద మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సురేఖ బెహరా, డా.జి.స్ఫూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యరాలు డా.జి.స్ఫూర్తి రోగులను తనిఖీ చేసి వారికి ప్రత్యేక సూచనలను చేశారు. వీరిలో 20 మంది వృద్ధులకు కమిటీ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారందరినీ ప్రత్యేక బస్సులు విశాఖ ప్రాంతీయ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి ఆపరేషన్లు చేయించుకుంటున్న వారికి ఎటువంటి ఖర్చు లేకుండా యలమంచిలి నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి వైజాగ్ పంపించి అక్కడ ఆపరేషన్ నిర్వహించి తిరిగి రెండు రోజుల తర్వాత యలమంచిలి తీసుకు రావడం జరుగుతుందని, ఇది అంతా ఉచితంగానే నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎమ్ఓఓ బోండా వెంకటరావు, జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా 9వ రోజు అన్న క్యాంటీన్

యలమంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం కార్యాలయం ఎదురుగా 9వ రోజు అన్న క్యాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నారై కో-ఆర్డినేటర్ కోమటి జయరాం ఆర్థిక సహాయంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఐదు రూపాయలకే భోజనం అందించడం చంద్రబాబు పాలన గుర్తుకు వస్తుందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. భోజనం చేసిన అనంతరం చాలా సంతోషంగా ఉందని ప్రజలు తెలుపుతున్నారు. మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నా క్యాంటీన్లు తెరిపించాలని, పేదవాడికి ఐదు రూపాయలకే భోజనం పెట్టడం ఇది చాలా కార్యక్రమం చేస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యలమంచిలి పట్టణంలో దూర ప్రాంతాల్లో నుంచి వచ్చిన వారు కూడా ఐదు రూపాయలకే భోజనం అందించడం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ తెలుగు రైతు అధ్యక్షుడు కొటారు సాంబశివరావు టౌన్ సెక్రటరీ ఆడారి రమణబాబు క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి బోధకు శ్రీనివాసరావు కర్ణం రవికుమార్ మెసేజ్ చిన్నారావు సాగర్ హుస్సేన్ సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

యలమంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

యలమంచిలి డివిజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగాల కోసం అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారి తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో, రాంబిల్లి అచ్చుతాపురం మండలం పరిధిలోగల ఖాళీలను కేటగిరీ వారీగా భర్తీ చేయుటకు దరఖాస్తుల సేకరించినని తెలిపారు. 21సం. నుండి 35ఏళ్ల వయసు స్థానికులు ఈ ఉద్యోగాలకు అర్హులని అన్నారు. అచ్చుతాపురం మండల పరిధిలో పూడిమడక గ్రామపంచాయితీ పూడిమడకట్టు అంగన్వాడీ సహాయకురాలు కేటగిరి ఎస్టి, యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో వార్డు నెంబర్ 20 పెద్దపల్లి 3 అంగన్వాడీ కేంద్రం అంగన్వాడి సహాయకురాలు ఎస్టి రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామ పంచాయితీ పరిధిలో వార్డు నరసాపురం టు అంగన్వాడీ కేంద్రం అంగన్వాడి సహాయకురాలు ఎస్సీ యలమంచిలి మున్సిపాలిటీ వార్డు నెంబర్ 10 యలమంచిలి 7 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సహాయకురాలు ఎస్టి ఖాళీలను భర్తీ చేయుటకు ఫిబ్రవరి 13వ తారీకులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## ధర్మరక్షణకే గ్రామ ధార్మిక జట్లు



యలమంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలులో సనాతన ధర్మం చాలా గొప్పదని ఈ ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి గ్రామంలోనూ సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధార్మిక్ జెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ అన్నారు. మంగళవారం స్థానిక వేద పాఠశాలలో యలమంచిలి మండలం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో ప్రజలు ప్రతి పౌర్ణమికి హారతి కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడం జరుగుతుందని సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మత్స్యకార గ్రామాల్లో టీటీడీ సహకారంతో దేవాలయాల నిర్మాణాలు చేయించడం అదే కులస్తులకు అర్చక శిక్షణ ఇప్పించడం, నిర్మాణం చేసిన దేవాలయంలో సంస్కార కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ధర్మ ప్రచారక్ నక్క సత్య నారాయణ మాట్లాడుతూ ఈ సంస్థలో ప్రతి ఏడాది సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భీష్మ ఏకాదశి మొదలుకొని శివరాత్రి వరకు జరిగే సభ్యత్వ నమోదులో హిందూ బంధువులందరూ పాల్గొనాలని అన్నారు. సబ్ డివిజన్ కన్వీనర్ కల్లేపల్లి శ్రీనివాస్, మండల కన్వీనర్ రాజన సత్య నారాయణ, రావి రాఘవ, జిల్లా కన్వీనర్ బన్నీ కల సత్యవతి, మహాలక్ష్మి, పోతురాజు నాయుడు, ఆర్‌వి నాయుడు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## జలపాతాన్ని సందర్శించిన ఒడిస్సా రాష్ట్రం అధికారులు

మోతుగూడెం,ఫిబ్రవరి7 ప్రభాతవార్త



ఆంధ్రా ఒడిస్సా రాష్ట్రాల నివసించే గిరిజనులకు ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ తల్లి వనదేవత జాతర (బడా యాత్ర) ఈ నెల 27న జరగనున్న సందర్భంగా ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా సబ్ కలెక్టర్ అక్షయ్ కుమార్ అడిషనల్ ఎస్పి బలభద్ర ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి.జోధానల్ బృందం మంగళవారం పొల్లూరు జలపాతాన్ని సందర్శించారు. జాతరకు తరలివచ్చే వేలాది మంది భక్తుల కొరకు జలపాతం వద్ద తగిన ఏర్పాట్లు అలాగే సీలేరు నది వద్ద అమ్మవారుని ఆ సమయంలో పడవ దాటించే ప్రదేశాన్ని చూసి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ వారంలో చింతూరు ఐటిడిఎలో సమావేశం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ అధికారులతో, ఎపిజెన్‌కో అధికారులతో మాట్లాడి తదుపరి జాతర నిర్వహణ ఏర్పాట్లుపై కార్యచరణ సిద్ధం జేస్తామని అలాగే సీలేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులను ఒక సంవత్సరంలోపు పూర్తీ చేస్తామని ఒడిస్సా రాష్ట్ర అధికారులు తెలియజేశారు. ఒడిస్సా అధికారులకు మర్యాద పూర్వకంగా చింతూరు ఎంపిడిఒ రవిబాబు సర్పంచ్ ఆకేటి సీత సెక్రెటరీ రవి నాయక్ మోతుగూడెం పొల్లూరు జాతర కమిటి సభ్యులు మల్లిఖార్జునరావు వరప్రసాద్ జెన్కో ఉద్యోగులు సూరినీడు నాయుడు కాల్లా రామకృష్ణ కరణం శ్రీనుబాబు స్వాగతం పలికారు. పొల్లూరు గ్రామ శివాలయంలో సమావేశమైన వీరికి శాలువాల కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కనగిరి కలిమెల తహశీల్దారులు సబీర్షా తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం ఆసుపత్రిలో ప్రారంభమైన జనరల్ సర్జరీలు, శస్త్ర చికిత్సలు

### స్పెషలిస్ట్ వైద్యుల రాకతో తొలిసారిగా నలుగురికి శస్త్ర చికిత్సలు -ఇక రోగులకు ఆధునిక వైద్య సదుపాయాలు

కూనవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లన్న ఉద్దేశంలో భాగంగా కూనవరం ప్రభుత్వాసుపత్రిలో తొలిసారిగా జనరల్ సర్జరీలు, శస్త్ర చికిత్సలు వైద్యులు నిర్వహించారు. ఇటీవల కోతులగుట్ట వద్ద ఉన్న ఈ వైద్యశాలను స్పెషలిస్ట్ వైద్యులను నియమించారు. ఈ జనరల్ సర్జరీకి ఏనిస్టిసియా వైద్యులు రావడంతో మంగళవారం వివిధ సమస్యలతో బాధపడుతున్న నలుగురు రోగులకు ఆధునిక పరికరాలతో శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంవి కోటిరెడ్డి ఆధ్వర్యంలో జనరల్ సర్జన్ డా.జానా భాస్కర్, మత్తు వైద్యులు డా.హర్షవర్ధన్లు, లేజర్ హేమరాయ్ డేక్టేమి, లేజర్ పిసు రెక్టమి, స్థాప్లర్ సిర్కం పిసన్ ఆపరేషన్లతో పాటు తలభాగంలో కణితిని తొలగించే ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించారు. ఇప్పటివరకు రోగులకు ఎటువంటి ఆపరేషన్లు నిర్వహించాలన్న పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, లక్షల రూపాయలు ఖర్చు కావడం జరిగేది. ఈ ఆసుపత్రిలో ఇక నుంచి రెగ్యులర్‌గా జనరల్ సర్జరీలు నిర్వహించడం జరుగుతుందని డా.భాస్కర్ వెల్లడిం చారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సర్జరీలు నిర్వహించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యులను నియమించేందుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డా.వినోద్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.పి.పుల్లయ్యలు కృషి చేయడం పట్ల విలీన మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వైద్యశాలలో ఆధునిక వైద్యంతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహిం చడం పట్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని చెప్పవచ్చు.


## రంగు మారిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

కోటవురట్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో రంగు మారిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు ఇన్‌చార్జ్ మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ పివీ సూర్యారావు, వైసిపి నాయకుడు ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు బస్తా రూ.800లకు విక్రయించాల్సి వస్తుందన్నారు. రంగు మారిన ధాన్యం రైతుల వద్ద 432 టన్నులు ఉన్నాయన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి తీర్థం

మాడుగుల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చీడికాడ మండలం ఖండివరంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, గవిరెడ్డి రామానాయుడు పాల్గొన్నారు. టిడిపి నేతలతో కలిసి స్థాని కంగా వున్న ఎన్టీఆర్, దివంగత మాజీ సర్పంచ్ సింగంపల్లి సూర్యనారాయణ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉత్సవ నిర్వహణకు గాను తనవంతుగా పైలా ప్రసాద్ రూ.25 వేలను ఉత్సవ కమిటీ వారికి విరాళంగా అందజేశారు. కమిటీ ఆధ్వర్యంలో పైలాను సత్కరించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 8 ఫిబ్రవరి 2023





## మాజీ ఉపరాష్ట్రపతికి పోర్టు ఛైర్మన్
# రామమోహనరావు ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విశాఖపట్నం పోర్ట్ అతిథి గృహానికి చేరుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతికి పోర్టు ఛైర్మన్ కె రామమోహన్‌రావు సాదర స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి మరో రెండు రోజులు నగరంలోనే ఉంటారు. ఆయన పోర్ట్ అతిథి గృహంలో బసచేయనున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంననున్నారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ సెక్రటరీ టి వేణుగోపాల్, పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సాక్షిగా ఏపీకి ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు

### -కేంద్రం ఆ హామీని నెరవేర్చాలి : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఏపీకి ప్రతే ్యక హోదా కేటాయింపు విషయంలో కే ంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మంగళవారం మండిపడ్డారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో మాట్లాడిన సాయిరెడ్డి కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఏపీ ప్రభుత్వం వైసీపీ తరుపున రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపిన తర్వాత రెండు విషయాల్ని ప్రస్తావించారు. ఇందులో ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు అప్పులు తెచ్చుకునే పరిమితుల్లో కోతలు విధించడం ఉన్నాయి. ఏపీలో విపక్షాలు తాము ప్రత్యేక హోదాపై పార్లమెంటులో మాట్లాడటం లేదని ఆరోపణలు చేస్తున్నట్టు గుర్తుచేశారు. ఇప్పటికే ఏడుసార్లు ప్రధాని మోడీకి జగన్ ప్రత్యేక హోదాపై విజ్ఞాపనలు ఇచ్చారని తెలిపారు. ప్రత్యేక హోదా నిరాకరించేందుకు కేంద్రం చెప్తున్న ఆరు కారణాలు సహేతుకంగా లేవన్నారు. ఒడిశా, బీహార్ వంటి రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయని చెప్తున్నారని తమకు ఇస్తూ వాటికి కూడా ప్రతే ్యక హోదా ఇస్తే తమకెలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ సందర్భంగా ఏపీని అన్యాయంగా విభజించిన కాంగ్రెస్ పార్టీ, ఎంపీ జైరాం రమేష్‌ను సైతం సాయిరెడ్డి పదే పదే తప్పుబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాండ్‌కు ప్రత్యేక హోదా ఇస్తూ బీజేపీయేతర పాలిత రాష్ట్రమైన ఏపీకి రపత్యేక హోదా ఇవ్వకపోవడాన్ని సాయిరెడ్డి తప్పుబట్టారు. పుదుచ్చేరికి సైతం ఎన్నికల సమయంలో ప్రత్యేక రాష్ట్ర హోదా ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దురదృష్టవశాత్తూ ఏపీకి ప్రత్యేక ప్యాకేజీని అప్పటి మిగతా11లో

# వైఎస్ఆర్‌సీపీ ద్వితీయ శ్రేణి నేతలకు గుడ్ న్యూస్

### -ఇక నుంచి టచ్‌లోకి నేరుగా సీఎం జగన-జిల్లాల పర్యటనల్లో సీఎం జగన్ వారితో భేటీ అయ్యే అవకాశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అధికార పార్టీ నేతలకు ఎప్పుడూ ఓ సమస్య వేధిస్తూ ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ద్వితీయ శ్రేణి నేతలతోనూ నురుగా టచ్‌లో ఉంటారు కానీ అధికారంలోకి వచ్చాక అధికార బాధ్యతలతో పార్టీపై క్యాడర్ పై దృష్టి పెట్టలేరు. ఫలితంగా వారు దూరమవుతారు. ఇలాంటి సమస్య వైఎస్ఆర్‌సీపీ ని వెంటాడుతోంది ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితిని మార్చి మళ్లీ ద్వితీయ శ్రేణి నేతల్ని పూర్తి స్థాయిలో యాక్టివ్ చేసేందుకు సీఎం జగన్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల గృహసారథుల్ని నియమించాలని ఆదేశించారు. ఇప్పుడు జిల్లా పర్యటనలకు వెళ్లినప్పుడు ప్రత్యేకంగా ద్వితీయ శ్రేణి నేతలతో మాట్లాడాలని అనుకుంటున్నారు. పార్టీ క్యాడర్ లో అసంతృప్తి ఉందన్న ప్రచారం వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోలేదన్న భావన ఆపార్టీ క్యాడర్ లో ఎక్కువ ఉంది. వాలంటీర్లును నియమించి అన్ని భాద్యతలు వారికే ఇచ్చారు. దీంతో వైసీపీ ద్వితీయ నేతలకు తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న ఆనందం లేకుండా పోయింది. అదే సమయంలో సీఎం జగన్ ద్వితీయ శ్రేణి నాయకత్వానికి చాలా దూరంగా వెళ్లారు. ఇప్పటివరకూ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాత్రమే పార్టీ అధిష్టానంతో నిత్యం టచ్‌లో ఉంటారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో సెకండ్ కేడర్‌నాయకులంతా మంత్రులు, ఎమ్మెల్యేలకు అనుచరులుగానే ఉండిపోతున్నారు. వారికి ఏదైనా రాజకీయంగా ఇబ్బంది వస్తే స్థానికంగా ఉన్న శాసనసభ్యులపైనే



ఆధారపడాల్సి వస్తోంది. అదిష్టాన పెద్దలను నేరుగా కలిసి వారి సమస్యను చెప్పుకునే పరిస్థితి లేదు. ఇక నుంచి ఆ తరహా ఇబ్బందులను పరిష్కరించి....పార్టీ పై నమ్మకం పెంచేందుకు సీఎం జగన్ వారితో సమావేశం అవ్వాలనుకుంటున్నారు.

### జిల్లాల పర్యటనల్లో ఈ సారి ద్వితీయ శ్రేణి

### నేతలతో సమావేశాలు:

నియోజకవర్గాల సమీక్షలు చేస్తున్నప్పుడు ఒక్కో నియోజకవర్గం నుంచి యాభై మంది ద్వితీయ శ్రేణి నేతల్ని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌కు పిలిపిస్తున్నారు. అయితే అవి తరచుగా జరగడం లేదు. అందుకే సీఎం జగన్ జిల్లా పర్యటనకు వెళ్ళే సందర్భంలో స్థానిక శాసనసభ్యులతోపాటు నియోజకవర్గం పరిధిలోని ముఖ్యమైన ద్వితీయ స్థాయి నాయకులకు కూడా ఆ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించాలని నిర్ణయించారు. నియోజకవర్గం స్థాయిలో వారి సమస్యలను కూడా తెలుసుకుని ఎక్కడిక్కడే పరిష్కరించేలా ఏర్పాట్లు చేయాలనుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారంతా ఆ ఎమ్మెల్యేతో వెళ్లిపోతున్నారు. దీన్ని నిలువరించడానికైనా..ద్వితీయ శ్రేణి నేతలకు తామున్నామనే భరోసా ఇవ్వాలని అనుకుంటున్నాట్లుగా తెలుస్తోంది.

### పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి స్వరాలతో మరింత అప్రమత్తం

నెల్లూరు లో పార్టీ పరిస్థితులతో వైసీపీ హైకమాండ్కుఉ పరిస్థితి అర్ధమయింది..నెల్లూరులో టీడీపీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేరు అందరూ వైఎస్ఆర్‌సీపీకి చెందిన వారే. కానీ ఇప్పుడు మేయర్ కూడా తాను వైఎస్ఆర్‌సీపీ కాదని..కోటంరెడ్డి పార్టీ అంటున్నారు.ఇది హైకమాండ్‌ను అశ్చర్యపరుస్తోంది. ఆయా నేతలకు కోటంరెడ్డి తప్ప ఇతర పెద్ద నేతలవరూ పరిచయం లేదని..కనీసం నెల్లూరు జిల్లా మంత్రి మిగతా 11లో

# విశాఖ పశ్చిమ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

### దిశ నిర్దేసించిన వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం నాయకులతోను, కార్యకర్తలతోను టీటీడీ ఛైర్మన్ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ





ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అని తెలుసుకుని చేరని వారికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో తిరిగి వైసీపీ ప్రభుత్వం వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సేనాని వలే పనిచేయాలని కోరారు. నాయకులతోను, కార్యకర్తలతోను పార్టీ కార్యక్రమాల గురించి దిశ నిర్దేశం చేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్‌రెడ్డికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డైయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేశ్‌బాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# 2024లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్ అడుగులు

- గడప గడపకు వైఎస్సార్ ప్రభుత్వం నిర్వహణలో ఎమ్మెల్యే గొల్ల,, సీఎం జగన్ దృష్టిలో ప్లస్ - పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో నాయకులను ఆకట్టుకోవడంలో వయోభారంలో ఎమ్మెల్యే గొల్ల మైనస్
- టికెట్‌రేసులో ఉన్న అభ్యర్థుల్లో ఎవరో ఒకరు వైపు మొగ్గు చూపుతారా



11లో

# సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చదరంగ క్రీడాకారిణి కోలగట్ల అలనమీనాక్షి



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖపట్నంకి చెందిన చదరంగ క్రీడాకారిణి కోలగట్ల అలనమీనాక్షి మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా మీనాక్షిని ప్రతే ్యకంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతలు నిలబెట్టేలా చదరంగంలో మరింతగా రాణించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. మీనాక్షికి అవసరమైన విధంగా పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మీనాక్షికి విశాఖపట్నంలో వెయ్యి చదరపు గజాల ఇంటిస్థలం, ఆమె చెస్‌లో కెరీర్‌ను కొనసాగించేందుకు కార్పస్‌గా రూ. 1కోటి నిధి ప్రకటించారు. ఇప్పుడికే పలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పిన మీనాక్షి ఇటీవల ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కర్ 2023 పురష్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. వరల్డ్ మిగతా11లో

**సామాన్యులు పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమ గోడు విన్నవించుకొని సమస్యలకు పరిష్కారం పొందాలంటే పడిగాపులు కాయాల్సిందే ఎందుకంటే అక్కడ గోడు వినే నాధుడే ఉండరాయే.. ఒక వేళ ఉన్నా ఫిర్యాదును శ్రద్ధగా అవగతం చేసుకొని పరిష్కరించగల ఓపిక లేని గబ్బర్ సింగ్‌లుగా ఫీలయ్యే వాళ్లే ఎక్కువ. స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కలిసి తమ బాధను చెప్పుకోవాలంటే గంటలు లేదా రోజులైన ఎదురు చూడక తప్పని పరిస్థితులు.. ప్రజలకు, పోలీసుల సత్వర సేవంటూ ఉన్నతాధికారులు చెప్పేమాటలన్నీ కాగితాలకే పరిమితం.. రాష్ట్ర రాజధాని కాబోతున్న విశాఖలో పరిస్థితి ఇది.. పోలీస్ అధికారులందరూ బందోబస్తులు, విఐపి, వీవీఐపీ సేవలకే పరిమితమవ్వడంతో సామాన్య ప్రజల గోడు వినేదెవరు?**

# గోడు వినేదెవరు..!

### పోలీస్ స్టేషన్లలో పేరుకుపోతున్న ఫిర్యాదులు- ఎస్‌హెచ్. ఓలు ఎప్పుడోస్తారో.. ఎప్పుడెల్తారో-



11లో

రోజుల పాటు ఎదురు చూస్తూ
-విసుగు చెందుతున్న ఫిర్యాదుదారులు
-గబ్బర్ సింగ్‌లుగా ఫీలయ్యే ఎస్సైలతోతంటాలు?
-బంతోబస్తులకే పరిమిత మౌతున్న పోలీస్ అధికారులు
పట్టించుకొనే నాధుడే లేడాయే

# బీటెక్ విద్యార్థి గల్లంతు



పాయకరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెద్దూరు బీచ్ వద్ద సముద్రస్నానం చేస్తుండగా గుమ్మడిరిత్విక్ గల్లంతయ్యాడు. కాకినాడ జిల్లా మధురానగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి గుమ్మడి రిత్విక్ (24)అతనితో పాటు అతని స్నేహితుడు సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో మండలంలో పెద్దూరు బీచ్ సముద్రంలో స్నానం చేస్తుండగా ఉధృతంగా అలలు రావడంతోప్రమాదవశాత్తూ రిత్విక్ నీటమునిగి గల్లంతైయ్యాడు. రిత్విక్ స్నేహితుడుకు ఈత రావడంతో ఒడ్డుకు చేరగా ఈతరాని రిత్విక్ సముద్రంలో మునిగిపోయాడు. గల్లైంతైన విద్యార్థి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు సిఐ అప్పలరాజు తెలిపారు.

# ఆరోపణల నేపథ్యంలో బదిలీలు...!

- ఏఆర్‌కు ఇద్దరు హెచ్సీలు... ఒక పిసి
- విఆర్‌కు దువ్వాడ లా అండ్ ఆర్డర్ ఎస్సై

వార్త 11లో

# అక్రమ మద్యం విక్రయాలపై కొరడా

- ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1617 మందిపై కేసులు
- మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు



11లో



డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో డిఆర్‌ఎం అనూప్ సత్పతి అధ్యక్షతన భద్రతా సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# నింగినేలా ఒకటాయేలే....



11లో

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వినతి

గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలిసి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20లక్షల జనాభా ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అందుకు కార్యాచరణ రూపొందించాలని రజకులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో 58వ వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల కృష్ణ ఉన్నారు.

# అఖిల భారత స్కూల్ లీడర్స్ మీట్‌కు వక్తగా ఎంపికైన మళ్ల రామునాయుడు

గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నేషనల్ ఇండిపెంటెంట్ స్కూల్స్ ఎలైన్స్(ఎన్ఐఎస్ఏ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19వ తేదీన ఛండీఘడ్‌లో మాన్తన్ స్కూల్ ఎడ్యుకేషన్ కాన్క్లేవ్ పేరిట స్కూల్ లీడర్స్ మీట్‌కి విశాఖలో ప్రముఖ విద్యా సంస్థ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ అధినేత మళ్ల రామునాయుడు వక్తగా ఎంపికయ్యారు. అఖిల భారత స్కూల్ టీడర్స్ మీట్ ఫిబ్రవరి 19న ఛండీఘడ్ ఇంద్ర ధనుష్ ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ మీట్‌కి దేశంలో 26రాష్ట్రాల నుండి 12వందల మందికి పైగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, కర్సపాండెంట్స్ డెలిగేట్లుగా హాజరవుతున్నారు. ఈ సమావేశంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020కొత్త విద్యా విధానం అనే అంశం పై విద్యా విధానంలో ఉన్న కొత్త ఒరవడుల గురించి మాట్లాడే అరుదైన అవకాశం మళ్ల రామునాయుడుకి దక్కడంతో పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకంక్షలు తెలిపారు. భారతదేశంలో 32 స్కూళ్లను ఎంపిక చేశారు. ఒత్తిడి లేని విద్య అందించినందుకు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్‌కి దేశంలోనే నెంబర్ వన్ ర్యాంకు లభించింది. ఈ క్రమంలో ఎడ్యు ఈజీ సంస్కర్త రామునాయుడుకు మీట్‌లో వక్తగా పాల్గొనే అరుదైన గౌరవం లభించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి, ఇలాంటి అరుదైన గౌరవం తనకు దక్కినందుకు ఎన్ఐఎస్ఏ సభ్యులకు, టీచర్లుకు, స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులకు రామునాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కంటి వైద్య పరీక్షలు

గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



పెదగంట్యాడ మండలంలో మంగళవారం ములకలపల్లి ప్రకాష్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాక కిమ్స్ ఐకాన్ విశాఖ డైరీ సౌజన్యంతో కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి కొత్త వారికి డాక్టర్ ఎంఎస్ఎల్ రాజు డీఓఏ కంటి పరిక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ములకలపల్లి ప్రకాశ్ మాట్లాడుతూ ఇప్పటి వరుకు సుమారుగా 20మందికి పైగా ఆపరేషన్ చేసుకున్నారని ఐ క్యాంప్ అనేది ప్రతీ నెల నిర్వహిస్తామని అన్నారు. ఈనెల 26వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామని అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దాడ శ్రీనివాస్, గంట్యాడ సూరిబాబు, ఎం.ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన గడప గడపకు వైసీపీ ప్రభుత్వం





గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు సచివాలయం పాత అయ్యన్నపాలెం, దొమ్మేటి వీధి, మొల్లివానిపాలెం, చెట్టుబలిజ వీధి, అయ్యన్నపాలెం ప్రాంతాల్లో రెండవ రోజు మంగళవారం గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించడం ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్ధిదారుడుని వదలకుండా అందరినీ కలిశారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్‌రెడ్డి, కొయ్య భారతి, గొందేశి రమణారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి పెద్దిరెడ్డి, గేదెల మధుసూధన్‌రెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, పిట్టారెడ్డి, గొందేశి నాగిరెడ్డి, నీలాపు పెంటయ్యరెడ్డి, కోరుబిల్లి గోవింద్, గొందేశి పైడిరెడ్డి, కాకినాడ పెంటారావు, గొందేశి సుమన్‌రెడ్డి, ఉరుకూటి సింహాద్రి, గొందేశి ప్రకాశ్, గొందేశి రాము, వంశీకృష్ణ, రమణ, మారిటిపూడి ప్రదీప్‌చంద్ర, పలివేల మనోజ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో జలజీవన్ మిషన్ పనులను డిఇ తనిఖీలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెల పాలెం గ్రామంలో రూ.9.8 లక్షలు అంచనా వ్యయంతో 143 వీధికొళాయిలుతో జలజీవన్ మిషన్ పథకంలో జరిగిన పనులను అడిషన్యల్ ఇన్‌చార్జి డిఇ రాజు మంగళవారం తనిఖీ చేసారు. సర్పంచ్ చంద్రుడు గ్రామంలో అన్ని వీధుల్లో జరిగిన నీటి కొళాయిల పనులను చూపించారు. అక్కడక్కడ లీకులు, అసంపూర్తి పనులను పూర్తి చేయించాలని ఏఇ మణికంఠ, నారాయణరావులను డిఇ ఆదేశించారు. కొత్తగా 110 మీటర్లు పైపులైను, 25 కొళాయిలు అవసరంగా గుర్తించి కొలతలను వేసారు. పాత కొళాయిలు ఇంకా 10 వేయాల్సి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఏఇలు మణికంఠ, నారాయణరావు, వైసిపి నేతలు అంకం రవికుమార్, గణజాల తాతారావు, గోరా జోగిరాజు పాల్గొన్నారు.

# దోమతెరలు వినియోగంతో బాటు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి : సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



దోమ తెరలు వినియోగంతో బాటు ప్రతి ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా గ్రామాల్లో మరింత అవగాహన కల్పించాలని రాజవొమ్మంగి మండల మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ బీడిపల్లి ప్రసాద్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పిహెచ్‌సిలో మంగళవారం ఆశవర్కర్లు, వైద్యసిబ్బందితో సమావేశం జరిగింది. 37 మంది ఆశవర్కర్లకి ఒక్కొక్కరికి రెండు చీరలు, సచివాలయ ఎఎన్ఎంలు, ఆశలు, యం.ఎల్.హెచ్.పిలకు మెడికల్ కిట్లను డా.సుజి, డా.యామిని ప్రియదర్శిని పంపిణీ చేసారు. ఈసందర్బంగా సుజి మాట్లాడుతూ వైయస్ఆర్ క్లినిక్‌లో రోజువారి రోగులకు పరీక్షలు, అత్యవసర వ్యాధులతో ఉన్న వారిని పిహెచ్‌సికి అక్కడ నుండి సిహెచ్‌సికు తరలించడంలో ఆశాలు, వైద్యసిబ్బంది కీలకంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో డా.సుజి, డా.యామినిప్రియదర్శిని, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బీడిపల్లి ప్రసాద్, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి భూమల రమణమ్మ, హెల్త్అసిస్టెంట్లు కండెం శ్యామ్యూల్, పెద్దిరాజు, కోన రాజబాబు,, యం.ఎల్.హెచ్.పిలు, ఆశవర్కర్లు, ఎఎన్ఎంలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.85 లక్షలు మండలపరిషత్ నిధులతో అభివృద్ధి పనులు : ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ నిధులు రూ.85 లక్షలతో మండలం వివిధ అభివృద్ధి పనులను చేయడం జరిగిందని రాజవొమ్మంగి మండల పరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయాన్ని రూ.5 లక్షల నిధులతో ఆధునీకరణ పనులను చేస్తున్నామన్నారు. రూ.2.5 లక్షలతో వెలుగు, ఉపాధిహామీ కార్యాలయాల్లో నీటి సమస్య నివారణకు బోరు ఏర్పాటుచేసి మరుగుదొడ్లలో నీరు అందుబాటులోకి ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీధి రోడ్లను కూడా ఏర్పాటు చేసిన వివరాలను వెల్లడించారు. లాగరాయి గ్రామ మస్జిద్ వీధిలో రూ. 10లక్షలు, రాజవొమ్మంగి గ్రామంలో గల కమ్మరిపేట, బిసి కాలనీ, ఎస్సీ కాలనీల్లో రూ.15 లక్షలతో మూడు సిసిరోడ్లు, జెడ్డంగి చైతన్యనగర్, చిన్నయ్యపాలెంలో రూ.10 లక్షలతో రెండు సిసి రోడ్లు, చికిలింత పంచాయతీ పెదగర్గలలో రూ.5లక్షలతో సిసిరోడ్లు, ఉర్లాకులపాడు గ్రామంలో రూ.5లక్షలతో కమ్యూనిటీ హాలుకు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ వారి సహకారంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రూ.6కోట్ల 45 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులకు మండలపరిషత్ పాలకవర్గ సభ్యులు, పంచాయతీల్లో గల ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తున్నారని వెల్లడించారు.

# పాఠశాలకు బీరువా బహూకరణ

నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం 1976-77లో పదవ తరగతి చదువుకున్నపూర్వవిద్యార్థులు తరుపున డివి రామారావు, సూరయ్యశెట్టి, గోపాలాచార్యులు చేతులమీదుగా పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజలింగం మాట్లాడుతూ పాఠశాలకు పూర్వవిద్యార్థులు చేస్తున్న సేవలను అభినందించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎవిఎస్ ఆచార్యులు పూర్వవిద్యార్థుల వివరాలను సేకరించి అభివృద్ధికి సహకరించడంలో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయ ఉపాధ్యాయులు ఎస్ఐప్పారావు, టివిరమణ తదితరులు పాల్గొని పూర్వవిద్యార్థుల కృషి అభినందనీయం. మరికొంతమంది ముందుకు వచ్చి బదిరుణం తీర్చుకోవాలని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

# మహిళలు అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఏపిఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వెలుగుని ఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి వెలుగు ఏపియం ఆదినారాయణ అన్నారు. మండల మహిళా సమైఖ్యసమావేశం మండల అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఏపియం మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిగా వ్యవసాయమే కాకుండా చిరు వ్యాపారులు చేసి అభివృద్ధి చెందాలన్నారు. కనీసం నెలకు రూ.200లు పొదుపు కట్టులేకుండా ఉండకూడదని అన్నారు. ఐడబ్ల్యు యంపిలో రూ.25 లక్షలు రుణాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని, పొదుపు, రుణాలను సకాలంలో చెల్లించిన సంఘాలకు ఈ రుణాలను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ప్రగతిపై సర్వే జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రతినిధులు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, బీరబోయిన జోగారత్నం, సత్యవతి, సిసిలు పూర్ణిమ, నిర్మల, సూర్యనారాయణ, సింహాచలం, గౌరమ్మ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, విఓ లీడర్లు పాల్గొన్నారు.

# రూ.14కోట్లతో జలజీవన్ మిషన్ పనులు : ఇన్‌చార్జి డిఇ రాజు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలో మూడు మండలాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జలజీవన్ మిషను పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని ఇన్‌చార్జి డిఇ రాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో జరిగిన జలజీవన్ మిషను పనులు తనిఖీకి వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో 54 పనులకు రూ.649.12 లక్షల నిధులను వెచ్చించగా 33 పనులు పూర్తి అయ్యాయన్నారు. రాజవొమ్మంగి మండలంలో 42 పనులకు 35 పూర్తి అయ్యాయని అన్నారు. 42 పనులకు రూ.504.29 లక్షలు నిధులను కేటాయింపు జరిగిందన్నారు. వై.రామవరం మండలంలో 30 పనుల్లో 12 పనులు పూర్తి కాగా మొత్తం రూ.312.05 లక్షల నిధులు పనులకు అంచనా వ్యయంగా రూపొందించామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఏఇలు మణికంఠ, నారాయణరావు, వైసిపి నేతలు అంకం రవికుమార్, గణజాల తాతారావు పాల్గొన్నారు.

# గడప గడపకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్

## - ప్రభుత్వ పథకాలు అందుతున్న వాటిపై విచారణ

పరవాడ, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు అమలు తీరు, అధికారులు, వాలెంటీర్లు వ్యవహారిస్తున్న విధానం వంటి వాటిపై గడపగడపకు ఎమ్మెల్యే లో భాగంగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ నాయుడుపాలెంలో 2వ రోజు పర్యటన చేసారు. ఈసందర్భంగా నాయుడుపాలెం పంచాయితీలో గల హస్తినాపురం,బండారు పాలెం,చేరి బండారు పాలెం, గంగునాయుడుపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మండల పరిషత్ అద్యక్షులు పైల వెంకటపద్మలక్ష్మి, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావుల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి అక్కడ ప్రజలకు ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్న తీరుపై వారిని అడిగితెల్సుకున్నారు. అలాగే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులకు అదేశాలు ఇచ్చారు. నాయుడుపాలెం పంచాయితీలో కొందరు అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని గుర్తించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం నుండి పథకాలు అమలు అయ్యే వరకు తన సొంత నిధుల నుండి వారికి లబ్ధిచేరుస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు వైస్ ఎంపిపి బుసఅప్పలరాజు,నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయాల సుజాత ముత్యాలు,వైసిపి నాయకులు కూండ్రపు సీతారామయ్య,బురదరాజు,యమహానాయుడు, కృష్ణబాబు, అధికారులు ఎండిఓ హేమసుందరరావు, ఇఓఆర్‌డి పద్మజ,ఎంఇఓ సునీత,ఏఇలు సాయి, షణ్ముఖ, లలిత,యంఎస్ఎన్ రెడ్డి,సచివాయల సిబ్బంది,వాలెంటీర్లు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ టిడిపి నాయకులు అంతా ఒకటిగా ఉంటాం

## వర్గాలుగా మారం అంటూ ప్రకటన

పరవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరం కలిసి ఉంటామంటు మాజి మంత్రి బండారు సత్యనారాయణకు మాట ఇచ్చారు. పరవాడ గ్రామంలో టిడిపి నాయకులు. మంగళవారం వెన్నలపాలెంలో గల బండారు స్వగృహంలో పరవాడ గ్రామ టిడిపి నాయ కులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పరవాడలో 4 ముక్కలుగా విడిపోయిన తెలుగుదేశం నాయకులును ఒకటిగా ఉండాలని బండారు సూచించడం వారిలో ఉన్న చిన్న చిన్న ఇబ్బందులు మాట్లాడి తీర్చడంతో ఇకపై వారంతా కలిసి ఉం టామని బండారు తెలిపారు. ఇకపై పరవాడలో బలమైన పార్టీగా తెలుగుదేశం ఏర్పాటు అవ్వాలని బండారు వారికి సూచించారు. దింతో వారంతా బండారు నాయకత్వంలో ఇకపై పనిచేస్తామని అన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర టిడిపి నాయకులు బండారు అప్పలనాయుడు,మండల పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా, పరవాడ నాయ కులు బండారు సత్యనారాయణ,గెణపర్తి ఈశ్వరరావు,పైల రాచంద్రరావు,పైల అక్కునాయుడు,తేలు చలపతి రావు, గండి రాజు, గండి మహేష్,పైల పైడంనాయుడు,చుక్క వెంకటరావు,పైల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ గృహ సారథులకు శిక్షణ

పరవాడ,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్ పార్టీ తరుపున నియమించిన సచివాయ గృహసారధులు ప్రభుత్వ పథకాలు, వాటి వలన లబ్ధిపొందిన వారికి తెలపడానికి వారికి శిక్షణ నరినిసు_న్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తెలిపారు. సోమవారం మం డలంలోగల వెన్నలపాలెం కళ్యాణమండపంలో సచివా ఇల య గృహసారధులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతు తన నియెజకవర్గంలో అర్హు లైన ప్రతి లబ్ధిదారునికి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నియెజకవర్గంలో పార్టీ నాయకులు, అధికారులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందె విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.సచివాలయ పరిధిలో మరిన్ని మంచి కార్యక్రమాలు చయేయడానికి అమలు పర్చడానికి వాలెంటీర్ల వ్యవస్థకు మరింత బలం చేకూర్చడానికి సచివాలయ గృహ సారధులను పార్టీ పరంగా నియామకం జరిగిందని అన్నారు. గృహ సారధులు వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలో ఈనెల11వ తేది నుండి ప్రారంభం కానున్న మా నమ్మకం నువ్వె జగన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారు ప్రభుత్వం నుండి పొందుతున్న లబ్ధిపై వివరించి జగనన్న సంక్షేమ ఫలాలుపై ప్రచారం నిర్వహించాలని తాను కోరుతున్నానని అన్నారు .శిక్షణ పూర్తి చేసుకున్న గృహసారధులకు పార్టీ పరంగా వారు వ్యవహరించాల్సి న పనులకు కావల్సి న ప్రత్యేక కిట్‌లను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు,పెందుర్తి నియెజకవర్గ వైసిపి ఇన్‌చార్జి అజయ్‌రాజ్, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి,వైసిపి నాయకులు చుక్క రామునాయుడు, వెన్నలసన్యాసిరావు,సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, చింతకాయల సుజాత ము త్యాలు, పెదిశెట్టి పూజ శేఖర్,చేపల మషేను, కూండ్రపు వరలక్ష్మి, బొండా కనకారావు, ఉపసర్పంచ్ బండారు రామారావు,పిఎసియస్ యస్ డైరెక్టర్ బురద రాజు, వైయస్ ఎంపిపి వైసిపి నాయకులు కూండ్రపు సీతారా మయ్య,పల్లా అప్పారావు,యమహానాయుడు,పైల అప్పలనాయుడు జూనియర్ ,తాతాజి,బొద్దపు చిన్నా రావు, మడక సూరిబాబు,శ్రవణ్,సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు,గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంగారయ్య వైద్యసేవలు అభినందనీయం

నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినతీనార్ల గ్రామానికి చెందిన కంబాలదేవుడు తీ వ్ర అనారోగ్యంతో గతకొంతకాలంగా బాధపడుతుంటే బంధువులు తూర్పుగోదావరి జిల్లాలో ఒక ప్రయివేటుఆసుపత్రిలో చేర్పిం చారు. అప్పులు చేసి వైద్యం చేయిస్తున్నప్పటికీ మెరుగుదల కనిపించలేదు. ఇటీవల డాక్టర్ అంభేద్కర్ ఛారిట బుల్ ట్రస్టు సభ్యులు చినతీనార్లగ్రామంలో పర్యటించారు. గ్రామసర్పంచ్ శ్రీనివాస్‌ను కలిసి ఎవరైనా అనారోగ్యంతోఉన్నట్లైతే మాట్రస్టు ద్వారా విశాఖపట్నంలో గల కెజిహెచ్ ఆసుపత్రిలో డాక్టర్ బంగారయ్యసారధ్యంలో మీకు వైద్యసహాయం అందిస్థారని చెప్పారు. విషయం తెలుసుకున్నగ్రామసర్పంచ్ డాక్టర్ బంగారయ్య ఎప్పటినుంచో వైద్యసేవలు అందిస్తున్నారఅనుకోకుండా మాగ్రామ పేషెంట్‌ను ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారుఅయినా ఇప్పటికీ మెరుగుదల కనిపించలేదని అన్నారు. ఇప్పటికైనా పర్వాలేదని ఒక్కసాడాక్టర బంగారయ్యకు ఫోన్‌చెయ్యండని మీకు వైద్యసహాయం అందిస్తారని చెప్పడంతోసర్పంచ్ ఫోన్‌చేయగా బంగారయ్య స్పందించి వెంటనే తీసుకురమ్మని చెప్పడజరిగిందన్నారు. పేషెంట్‌ను ఒకసారి కెజీహెచ్‌కు తీసుకుని వెళ్ళగా ట్రస్టు సభ్యులుగ్యాస్ట్రెంట్రోలోజి చేర్పించి డాక్టర్‌కు చూపించి తగిన వైద్యపరీక్షలు అన్నీ నిర్వహించడంజరిగిందన్నారు. ఇప్పుడు పేషెంట్ త్వరగా కోలుకుని ఆరోగ్యంతో ఉన్నట్లు చెప్పారు. నేడు డాక్టర్ బంగారయ్య పరామర్శకు వెళ్ళగా వారి కుటుంబసభ్యులు ఆనందంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపి మీరు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న వైద్యసేవలుఎంతో గొప్పవన్నారు. మీవల్ల ఎంతోమంది నిరుపేదలు ఆనందంతో జీవిస్తున్నారని తెలిపారు. పేషెంట్‌ను డాక్టర్ బంగారయ్య పరామర్శించి విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్‌శ్రీనివాస్ ఫోన్‌లో డాక్టర్ బంగారయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు,సతీష్, రవి, సునీల్, జగన్, పెంటయ్య, పైడన్న, కృష్ణ మిగతా వైద్యసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# సంపద తయారీ కేంద్రాలను ఇఓపిఆర్‌డి తనిఖీలు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెంటకోట, గోపాలపట్నం సచివాలయాల పరిధిలో గల సంపద తయారీకంద్రాలను పేట మండల పంచాయితీ విస్తరణాధికారి చంద్రశేఖర్ మంగళవారం తనిఖీలు చేశారు. ఇంటిపన్నులు త్వరితగతిన వసూళ్ళచేసే విషయంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసిసచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలోపంచాయితీ కార్యదర్శులు వైసత్యనారాయణ, రామగోవిందు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌పేజ్-1 ఫలితాలలో శ్రీప్రకాష్ ప్రతిభ

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జనవరి 2023లో నిర్వహించిన జేఈఈ మెయిన్సు పేజ్ ఫలితాలలో శ్రీప్రకాష్ జూనియర్‌కళాశాల విద్యార్థులు 99.69 పెర్సంటేజ్‌లో ఎన్‌సూర్యచరణ్, 96.79గా ఆశోక్, 96.79గా శిరీష వీరంతా పర్సంటేజ్ సాధించారని కళాశాల ప్రిన్సిఫాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి మంగళ వారం తెలిపారు. తమ కళాశాలలో జేఈఈ మెయిన్సుకోసం ఇస్తున్న ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ద్వారా ఈ విజయాన్ని సాధించినట్టు తెలిపారు. తమ విద్యార్థులు చాలామంది జేఈఈ అడ్వాన్సుకి అర్హత సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభకనవరచిన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శివిజయప్రకాష్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# కస్టమ్స్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికసంఘం ధర్నా

## ఉపాధి హామీ కూలీలకు కేంద్రప్రభుత్వం -రూ2 లక్షల 40వేల కోట్లు కేటాయించాలి

పాయకరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త




కేంద్రబడ్జెట్‌లో ఉపాధిహామీ కూలీలకు రూ2 లక్షల 40 వేలకోట్లు కేటాయించాలని కేంద్రప్రభుత్వంకవలం రూ60 వేల కోట్ల కేటాయించడంపై వ్యవసాయకార్మికసంఘం కూలీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘంకస్టమ్సు అండ్ సూపరెంటెంట్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సంధర్బంగా అనకాపల్లి జిల్లావ్యవసాయ కార్మికసంఘం అధ్య క్షులు వెలుగుల అర్జునరావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి వీరు మాట్లాడుతూ గత ఏడాది కే ంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద రూ89వేల 400 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం 60వేల కోట్లరుపాయలను మాత్రమే కేటాయించారని ఇది ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నించారు. దేశం మొత్తం మీద 30 కోట్లమంది జాబ్‌కార్డుహోల్డర్లు ఉన్నారని వీరందరికీ ఉపాధి అవకాశాలు కలగాలంటే రూ2లక్షల 40 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం కార్పొరేట్‌వాళ్ళకు అనుకూలంగా ఉందని మోడీ తన నిర్ణయాన్ని మార్చుకుని పేదప్రజలకు అనుకూలంగా మారాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం చేసే తప్పుడు పనులను ప్రశ్నిస్తే దేశద్రోహం నేరం కింద అరెస్టులు చేస్తున్నారని అందుకే కేంద్రప్రభుత్వం ఎన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా చాలామంది ప్రశ్నించేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యెలిపేరాజబాబు, గోళ్ళ ఈశ్వరరావు, ఇసరపురమణ, దార్లసూర్యప్రకాష్, డిహెచ్‌పిస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన సదస్సు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు -సిఐ అప్పలరాజు

పాయకరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆటోడ్రైవర్లు నిభందనలు ఉల్లంగిస్తే కఠినచర్యలు తప్పవని పాయకరావుపేట సిఐ అప్పలరాజు అన్నారురోడ్డుబద్రతా వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట మండలంలో ఆటోయూనియన్ సభ్యులకు మంగళవారం అవగాహనా సదస్సు ఏర్పాటుచేసారు. ఈసంధర్బంగా జరిగిన కార్యక్రమంలోసిఐ అప్పలరాజు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు లైసెన్సులు అలాగే ఎటువంటి రికార్డులు లేకుండావాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఆటోలో ప్రయాణికులు పరిమితికి మించి ఎక్కువగఉంటే కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. మద్యంసేవించి వాహనాలను నడపరాదన్నారు.ఆటోడ్రైవర్లు నిభందనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని సిఐ అప్పలరాజు ఈ సంధర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జోగారావు, రమేష్, ఎక్సైజ్ఎస్ఐ, ఆటోయూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 'ప్రజలే' కరువైన సామాజిక తనిఖీ 'ప్రజావేదిక'

## పంచాయితీలవారీగా విశ్లేషణ-విఆర్పీలు, డిఆర్పీల మధ్య అభిప్రాయభేదాలు

## చిన్న చిన్న అవకతవకలు, రికవరీకి అధికారుల ఆదేశాలు

కొయ్యూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మంగళవారం మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆర్భాటంగా నిర్వహించిన ఉపాధిపనుల సామాజిక తనిఖీలపై ప్రజావేదికకు ప్రజలే కరువయ్యారు. 2020-21, 2021-22 ఆర్థికసంవత్స రంలలో మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పంచాయితీరాజ్, గిరిజనసంక్షేమ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ద్వారా నిర్వహించిన రూ.519641040ల పనులకు సంభంధించి జనవరి18నుండి ఈనెల6వరకు ఒక ఎస్ఆర్పి, పదిమంది డిఆర్‌పిలు కలిసి 61గ్రామాల్లో పనులపై సామాజికతనిఖీలు నిర్వహించిన విషయం విధితమే. ఇందులోభాగంగా ఇప్పటికే ఆయా గ్రామపంచాయితీల్లో గ్రామసభలు కూడా నిర్వహించడం జరిగింది. ఈమేరకు మండలంమొత్తంలో జరిగిన ఈ సామాజికతనిఖీలపై ప్రజాభిప్రాయసేకరణ, అభ్యంతరాలు,ఫిర్యాదులు స్వీకరణకొరకు మంగళవారం మండలకేంద్రంలో ప్రజావేదికను ఆర్భాటంగా నిర్వహించారు. ఈ వేదికకు



ఎంపిఎన్ఆర్ఇజిఎస్ పిడి రమేష్‌రామన్, ఎపిడి రామారావు, డివిఓ నిర్మలాదేవి. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పన వెంకటరమణ, ఎస్ఆర్పీ సత్యనారాయణ, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎపిఓ రాజు, అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డుఅసిస్టింట్లు విధిగా పాల్గొన్నారు. గ్రామాల నుండి గతంలోమాదిరిగా ప్రజలుమాత్రం హాజరు కాలేదు. దానితో ఈ చర్చాప్రజావేదిక విఆర్పీలు, డిఆర్పీలమద్యే సాగింది. డిఆర్పీలు వివరించిన కొన్ని అంశాలపై విఆర్పీలు అభ్యంతరం వ్యక్తంచేయడం కనిపించింది. దీనితో కొన్నిపంచాయితీలకు సంభంధించి విఆర్పీలు,డిఆర్పీలు మద్య వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. దీనితో అక్కడేఉన్న ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు తదితరులు కలుగజేసుకుని సర్దిచెప్పడం జరిగింది. కొన్నిపంచాయితీల్లో ఎవెన్యూప్లాంటేషన్‌కు సంభంధించి మొక్కలు కనబడకపోవడంతో వాటిస్థానే రీప్లేస్‌మెంట్ పెట్టాలని, లేదంటే రికవరీతప్పదని అధికారులు చెప్పడం జరిగింది. అలాగే మరికొన్ని పంచాయితీల్లో అప్పటికే మృతిచెందిన వారిపేరిట మస్తర్లు వేసినట్టు గుర్తించినట్టు డిఆర్పీలు తెలపగా, వాటికి సంభంధిత విఆర్పీలు తగువివరణలు ఇవ్వడం జరిగింది. వివరణలు సంతృప్తికరంగా లేకపోతే అమౌంట్ రికవరీచేస్తామని అధికారులు వివరించారు. మరికొన్ని పంచాయితీల్లో ఉపాధిపనులకు వెళ్లనివారికి, మైనర్లకు, ఉద్యోగులకు, వలసవెళ్లినవారికి మస్తర్లు వేసినట్టు గుర్తించామని డిఆర్పీలు వివరించగా, వాటికి సంభంధిత విఆర్పీలు స్థానిక పరిస్థితులను వివరించగా, వారితో ప్రజాప్రతినిధులు ఏకీభవించడం జరిగింది. మొత్తంమీద ప్రజలు లేకుండానే మంగళవారం ప్రజావేదిక కొంత ఆసక్తిగా, కొంత రసాభాసగా సాగింది. కాగా ఉదయం సకాలంలో వేదిక ప్రారంభం కాకపోవడంతో మంగళవారం 33పంచాయితీలు పూర్తవడానికి రాత్రివరకు సమయం పట్టింది. కాగా ఈ ప్రజావేదిక పూర్తి సారాంశాన్ని అధికారులు ప్రకటించాల్సి ఉంది.

# 15 రోజుల వ్యవధిలో 14 పశువులు మృతి

## రైతులు రాకపోవడంతో పూడ్చిపెడుతున్న పంచాయితీ అధికారులు

కొయ్యూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడపంచాయితీలోని మర్రివాడ, పిడతమామిడి, గుడ్లపల్లి గ్రామాల్లో 15రోజులవ్యవధిలో 14పశువులు వింతవ్యాధితో మృత్యువాతపడ్డాయి. అప్పటివరకు బాగానే తిరిగిన పశువులు ఒక్కసారిగా కడుపుఉబ్బిపోయి, క్రిందపడిపోయి నోటినుండి నురగకక్కుతూ మృత్యువాతపడుతున్నాయి. ఈ పశువులు ఏ వ్యాధిసోకి మృతిచెందుతున్నాయో? తెలియక స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ మృత్యువాడపడ్డ పశువుల యజమా నులైన రైతులు గుర్తింపబడకపోవడంతో ఈ పశువుల కలేబరాలను సర్పంచ్ మాదలసత్యవతి, మాజీససర్పంచ్ మాదలచిన్నారావు, కార్యదర్శి ఆగూరుఅశోక్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, స్థానికులు చొరవతీసుకుని పూడ్చిపెడుతున్నారు. కాగా ఈ విషయమై రాజేంద్రపాలెం పశువైద్యాధికారిని వివరణకోరగా వరినూర్పులు జరిగాక మిగిలిపోయిన పొట్టు తినడంవలన పశువులు అరగకపోవడంతోనే మృత్యువాత పడుతున్నట్టు భావిస్తున్నామన్నారు. ఇది ప్రత్యేకవ్యాధికాదని, రైతులు ఆందోళన చెందాల్సినపనిలేదన్నారు. కాగా బుధవారం పంచాయితీల్లో వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు వివరించారు.

# పాఠశాలలను తనిఖీచేసిన ఎంఇఓ, ఎటిడబ్ల్యుఓ

కొయ్యూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల పాఠశాలలను ఎంఇఓ బోడంనాయుడు, ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేసారు. మండలంలోని చీడికోట, వాలుగూడెం, పోతవరం ప్రాథమిక పాఠశాలలతో పాటు మఠంభీమవరం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలను తనిఖీచేసినట్టు వివరించారు. చీడికోట పాఠశాలలో నాడునేడు పనులను, అంగనవాడికేంద్రాన్ని, అలాగే ఎం.భీమవరం పాఠశాలలో మెనూను పరిశీలించినట్టు వివరించారు. గ్రామస్థులుతోపాటు, విద్యార్థులతో మాట్లాడి ఆరాతీయగా, ఈ పాఠశాలల పనితీరు, ఎం.భీమవరం పాఠశాల మెనూ సక్రమంగానే ఉన్నట్టు సంతృప్తి వ్యక్తం చేసినట్టు వివరించారు.

## రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రజలతో జగన్మోహన్‌రెడ్డి పేదల కళ్ళల్లో ఆనందమే మాధ్యాన్నదే ఆయన ధ్యేయం అని ఆయన పాలనలో ఉన్నాయి ఏదున్నాన్నారు పేదలు సంతోషంతో ఉన్నారు రాజ్య రాజ్యాంగ రావాలని కోరుకున్న ప్రతీ ఒక్కరి కల నెరవేర్చడంలో విశ్వత లేకుండా పథకాలు అమలు చేస్తున్నారని అని నిరంతర ప్రజలకి సేవలు అందించాలనే తపనతో ఎక్కువ పని చేసి తక్కువ మాట్లాడే నాయకుడని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రెండవ రోజు 534 ఇళ్ల గడపగడపకు తిరిగి జగనన్న 3ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంతో చెప్పడం జరిగింది. ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడుగగా వైయస్సార్ నగర్ పరిధిలోగల వైయస్సార్ నగర్‌లో ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు 29వ బ్లాక్ నుంచి 38బ్లాక్ వరకు యుజిడి డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు చేపట్టాలని కోరారు. రెండు వోట్ల రెండు చేతి బోర్లు వేయాలని, అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని, కళ్యాణమండపం నిర్మాణం చేపట్టాలని కోరారు. సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు ముత్తంశెట్టి ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ముత్తంశెట్టికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు వార్డు ఇంచార్జిలు, వార్డు ప్రెసిడెంట్లు, సచివాయం కన్వీనర్లు ఆయా పదవుల్లో ఉన్న వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్‌పై సమరానికి యువత సహకారం

### గీతంలో జివిఎమ్‌సి అదనపు కమిషనర్ పిలుపు

రుషికొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ప్లాస్టిక్ వాడకాన్ని సమూలంగా నిర్మూలించేందుకు జీవిఎంసీ చేస్తున్న సమరానికి యువత సహకారం యువత సహకారం అవసరమని ముఖ్యంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి యువత ముందుకు రావాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జీవిఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనప్లాస్టిక్ మరియు చెత్త రహిత విశాఖ నగరంలో యువత పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పరోక్షంగా ప్రకృతి, వివిధ జీవరాశుల నుంచి తిరిగి మనిషి ఆహారంలోకి చేరుతోందని తద్వారా కేన్సర్ వంటి రోగాలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం పెరగాలని ప్రజల జీవన శైలి అందుకు అనుగుణంగా మారాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ వంటి యువ సేవా విభాగాలు ద్వారా జివిఎంసీ లోని వార్డులలో ప్రజలను చైతన్య పరచాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై లఘుచిత్ర పోటీలను నిర్వహించడం చేయాని సూచించారు. జివిఎమ్‌సి ముఖ్య వైద్యాధికారి డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రతిరోజు 9వేల టన్నుల వ్యర్థాలు డంపింగ్ యార్డుకు చేరుతున్నాయని తెలిపారు. వ్యర్థాలను శుద్ధి చేసి 15మెగావాట్ల వరకు విద్యుత్ ఉత్పాదన చేస్తున్నారని అలాగే తడి పోడి వ్యర్థాలను ఇంటి వద్ద వేరు చేసి నాటి నుంచి ప్రయోజనకర ఎరువులను తయారు చేస్తున్నారని వెల్లడించారు. నగర ప్రజలు సహకరిస్తే విశాఖ బీచ్ లను పర్యాటక ప్రాంతాలను వార్డులను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ సర్వే ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విద్యార్థులకు బీచ్ క్లీనింగ్ వంటి కార్యక్రమాల ద్వారా నగర పరిశుభ్రతకు కృషి చేస్తున్నారని అలాగే జివిఎంసీ చేపట్టే కార్యక్రమాలకు సహకరించడానికి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జివిఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, గీతం స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్, ఎన్‌సిసి అధికారి మేజర్ డాక్టర్ బి శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం యువత చేయవలసిన కృషిపై ప్రసంగించారు.

## శ్రీ అనంత పద్మనాభస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలకు చెక్కును అందజేసిన రూపాకుల

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న శ్రీ అనంత పద్మనాభస్వామి తిరుకళ్యాణ మహోత్సవాల నిర్వాహణకు విశాఖపట్నం రూపాకుల విశాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రూపాకుల రవికుమార్ మంగళవారం కుంతీ మాధవస్వామి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ నానాజీబాబుకు ఇరవై వేల రూపాయల చెక్కును తమ తల్లిగారైన స్వర్గీయ రూపాకుల విశాలక్ష్మి స్వాతంత్ర సమరయోధురాల పేరిట అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పద్మనాభస్వామి కళ్యాణ మహోత్సవానికి ఉడతాభక్తిగా ఈ విరాళం అందజేసారు. రానున్న కాలంలో జరిగే స్వామి వారి ఉత్సవాలకు తమ సంస్థ తరుపున సహాకారం అందజేస్తామరని ఇ.ఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పద్మనాభం మండలం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యు అప్పారావు మండల ప్రధాన కార్యదర్శులు మహంతి అప్పలరమణ, పాలూరి కృష్ణారావు, యువమోర్చ అధ్యక్షులు హంస శ్రీనివాసరావు, పడాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రమాదంలో ఉన్నవారికి ప్రాణదానం చేయవచ్చు

జగదాంబ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



శతాధిక రక్తదాత కె.ఆర్‌బి ప్రకాష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని, రక్తదానంచేయడం ద్వారా ఆపదలోఉన్న ముగ్గురిని కాపాడవచ్చని సన్ ఇనిస్టిట్యూట్ సిఎండి శ్రీకాంత్ జాస్తి, రోటరీ క్లబ్ బైజాగ్ కపుల్స్ ఆర్‌టిఎన్‌కెఆర్‌బి ప్రకాష్ అన్నారు. సన్ ఇంటర్నేషనల్, రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మగళవారం సన్‌క్యాంపస్‌లో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఆ రక్తనిల్వలు ఎప్పటికప్పుడు తగ్గుతూ వస్తున్నాయన్నారు. రక్తదానంచేయడం ద్వారా ప్రాణాపాయస్తితిలోఉన్న వారిని రక్షించవచ్చున్నారు. ముఖ్యంగా యువత సైతం రక్తదానం, చేసేందుకు ముందుకు రావాలన్నారు. వందసార్లు రక్తదానం చేసి రక్తదాత కెఆర్‌బి ప్రకాష్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం సుమారు 500 మంది విద్యార్థులు రక్తదానంచేసి ఎఎస్ రాజా బ్లడ్‌బ్యాంకుకు అందచేసారు. ఈ కార్యక్రమంలో సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి, ఫ్యాకల్టీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమోజాన్ ఫ్రెష్‌లో కిరాణా సరుకులపై ఆఫర్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రైమ్ కస్టమర్స్ కోసం కనీస ఆర్డర్ విలువ రూ. 12వందల పై రెగ్యులర్ అమోజాన్ కస్టమర్స్ కోసం కనీస ఆర్డర్‌విలువ రూ. 1500పై కొత్త కస్టమర్స్ కోసం ఫ్లాట్ రూ. 200 క్యాష్ బ్యాక్ రూ.249కి పైగా అన్ని ఆర్డర్స్ పై ప్రైమ్ కస్టమర్స్ ఉచిత డెలివరీ పొందవచ్చు రూ.2,500 కనీస లావాదేవీతో 1 నుంచి 3ఫిబ్రవరి 2023 వరకు ఐసీఐసీఐ క్రెడిట్ డెబిట్ కార్డ్ పై తక్షణమే 10శాతం డిస్కౌంట్ పొందండి అమోజన్ ఫ్రెష్ పై జిలెట్ అందిస్తున్న సూపర్ వేల్యూ డేస్ సమయంలో మీ నెలవారీ అవసరాల జాబితా నుండి టిక్ చేయండి, అమోజాన్ ఫ్రెష్ నుంచి జిలెట్ దావత్, టాటా ఫార్చ్యూన్, గోద్రేజ్ డాబర్ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ సహా కస్టమర్స్ కిరాణా కుటుంబ అవసరాలు ప్యాఏజ్డ్ ఆహారాలు స్నాక్స్ పానియాలు నిత్యావసరాలలో 45శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చు ఫిబ్రవరి వరకు కోటక్ బ్యాంక్ క్రెడిట్ డెబిట్ కార్డ్స్ పై ఐసీఐసీఐ క్రెడిట్ డెబిట్ కార్డ్ పై తక్షణమే 10శాతం డిస్కౌంట్ పొందండి అని తెలిపారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో చిగురు పోస్టర్ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థిలో ఉండే ప్రతిభను ప్రోత్సహించే వేదిక చిగురు ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు వారిలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలు కళలు, క్రీడలు వైవిధ్యమైన నైపున్యాలను బయటికి తీసి ప్రదర్శించే అవకాశం కల్పించడం కోసం విద్యార్థులకు పలురకాల పోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 26వ తేదీన నిర్వహించబోతున్న ఈ కార్యక్రమం పోస్టర్ ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ వి రత్నభారతి, డాక్టర్ వి సుధీర్, డాక్టర్ టి శామ్యూల్ డేవిడ్‌రాజు, యూత్ ఫర్ సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి

### -జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

### -ఉచిత మోటారువాహనాల ఇంటర్వ్యూలకు 132 మంది విభిన్న ప్రతిభావంతులు హాజరు

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జిల్లాలో ఉన్న అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని జాయింట్‌కలెక్టర్ కల్పనాకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు ఉచిత మోటారు వాహనాల మంజూరు సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈరోజు జరిగిన ఇంటర్వ్యూలకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 132 మంది హాజరైనట్టుగా తెలిపారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు సదరం పరీక్షలు నిర్వహించి ఉచిత మోటారు వాహనాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారంతా ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అర్హులైన వారందరికి అవగాహన కల్పించాలన్నారు. వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కల్గికుండా టెంట్లు , కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మోటార్ వాహనాలకు 152 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 132 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అధికారులు వారిని పరీక్షచేసి అర్హులైన వారికి మోటార్‌వాహనాలు అందచేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ మేనేజర్ జివిబి జగదీష్, డిఆర్డీఎ పిడి లక్ష్మీపతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి టి.అజయ్‌బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఎం.వి.ఇనె స్పెక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు అభినందన సభ

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



పద్మనాభ మండలం రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో పద్మనాభం గ్రామంలో ఉన్న మండల కార్యాలయంలో నిర్వహించిన కళాకారుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎపి వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ పాల్గొన్నారు. ముందుగా రవికుమార్ ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే కళా, నాటక రంగంలో విశేష సేవలు కృషి చేసిన మద్దిగ్రామ నివాసి సామవేదం బాలసుబ్రమ్మణ్యంకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారతదేశం ప్రాచీన సంస్కృతికు సంప్రదాయాలకు కళాలకు కళాకారులకు పుట్టినిల్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా రత్నబిరుదాంకితులు ఎస్ గౌరీశ్వరి, ఎల్ కృష్ణమూర్తి, కళాకారులను సామవేదం దంపతులతో పాటు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు, డి సీతారత్నంను బిజెపి నేతలు మండల అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, అప్పాడ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను దివాలా తీయిస్తున్న పట్టించుకోని మంత్రి అమర్‌నాథ్

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అయ్యింది, ఇక అభివృద్ధితరువాయి అనుకున్న నియోజకవర్గ ప్రజలకు సిఎంజగన్, మంత్రి అమర్నాథ్ చుక్కలు చూపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అనకాపల్లికి వలస పక్షులుగా వచ్చి ఇక్కడ పెత్తనం చెలాయించి అందినకాడికి దోచుకోవడం పరిపాటి అయిపోయిందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. ఈ రాష్ట్రానికి పట్టినదౌర్భాగ్యం జగన్ సిఎం కావడమేనని అనుకుంటే, కనీస పాలన అనుభవంలేని, ఇంగిత జా క్షనం గాని లేని అమర్నాధ్ మంత్రి కావడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం. అమర్నాథ్ మంత్రి అయిన తర్వాత అనకాపల్లి జిల్లాలో గల అతి ముఖ్యమైన వ్యవసాయ ఆధారికత పరిశ్రమలు మూతపడ్డాయి. ఫార్మసిటిలో అనేక అనార్థలు జరిగాయి. అమర్నాథ్ మంత్రి అయ్యాక బ్రాండిక్స్‌లో సుమారు 6000 మంది మహిళలు ఉద్యోగాలు కోల్పోగా, ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదాల వల్ల అనేకమంది ఉపాధి కోల్పోయారు. ఇక సొంత నియోజకవర్గంలో అమర్నాథ్‌ను నమ్మి గెలిపించిన రైతులను నట్టేట ముంచి ఫ్యాక్టరీని లిక్విడేట్ చేయడానికి ఫైలుపై సంతకం చేసిన ఘనుడు మనమంత్రి అమర్‌నాథ్‌అని అన్నారు. రాష్ట్రాన్ని సిఎం, జిల్లాను మంత్రి అమర్నాథ్‌లు అడ్డంగా దోచుకుంటూ ఫ్యాక్టరీని దొంగలకు అప్పగించారు. ఫ్యాక్టరీలో కోట్లాది రూపాయల విలువైన యంత్రపరికరాలు చోరీకి గురైనట్టుగా నిత్యం వార్తల్లో వస్తున్నా, మంత్రిగాని, ఎండిగాని, పట్టించుకున్న పాపానికి పోలేదు. ఫ్యాక్టరీకి చెందినకోట్లు విలువచేసే స్థలాలు ఆక్రమణదారులు చేతుల్లోఉన్నాయి వీరికి మంత్రికి ఉన్న రిలేషన్స్ ఏంటో తెలియవుగాని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫ్యాక్టరీ పర్సన్ ఇన్‌చార్జి అయి ఉండి కూడా ఆక్రమణదారులకు వత్తాస్ పలుకుతున్నారు. తప్పా, వారిపై చర్యలు చేపట్టలేదు. ఫ్యాక్టరీ ఉద్యోగులకు స్వచ్చంద విరమణ 30/4/2022న ప్రకటించి ఉద్యోగులను విధుల నుంచి తప్పించి నేటికీ వారికి వేతనాలు కానీ, పదవీ విరమణ బెనిఫిట్స్ కానీ చెల్లించలేదు. కనీసం పిఎఫ్ కూడా చెల్లించకపోవడం వల్ల ఉద్యోగుల పెన్షన కూడా రావడం లేదు. ఉద్యోగుల చెల్లింపులకోసం ఆరు ఫ్యాక్టరీలకు 108 కోట్లురూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఒక కడపకు తప్ప మిగతా ఫ్యాక్టరీల కార్మికులకు నిధులు నిలుపుదల చేసి చాలా ద్రోహం చేసింది. అందుకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెప్పాల్సిందేనన్నారు. మే 1వ తేదీ నుండి నేటివరకు ఫ్యాక్టరీలో దోపిడీ కాబడ్డయంత్ర పరికరాల గురించి ఎండిని ఆడిగితే సమాధానం లేదు. రైతులు ఫ్యాక్టరీలో పడ్డ దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే ఎండి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి దొంగలను విడిపించి పంపించిన ఘనుడు .ఇటువంటి ఎండిలను పెంచి ఓషిస్తు మంత్రి అమర్నాథ్ దొంగల నాయకుడిగా రైతులచే గుర్తించబడ్డాడు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవడం తథ్యం అని జోష్యం చెప్పారు. ఫ్యాక్టరీలో దొంగిలించబడ్డ మెటీరియల్ మొత్తం విలువ ఎండి ముక్కు పిండి వసూలు చేసి రైతులకు న్యాయం చేస్తాం. ఫ్యాక్టరీని దోచుకోవాలని చూస్తున్న లిక్విడేట్ మంత్రిని తరిమికొట్టి ఫ్యాక్టరీని కాపాడుకుంటామని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఫ్యాక్టరీ ఆస్తులను కాపాడుతామని తద్వారా రైతులకు టిడిపి న్యాయం చేస్తుందని బుద్దనాగ జగదీష్ తెలిపారు.

## సిద్ధాంజనేయ స్వామికి సింధూర అర్చన

జగదాంబ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేఇ ఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి వారికిఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంఓ సింధూర అర్చనుత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సన్నిధానంలో భక్తులచే సామూహికంగా సందరకాండ పారాయణం జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ కమిటీసభ్యులు పరిసర ప్రాంత వాసులుపాల్గొన్నారు. శ్రీరామనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## విన్నూతమైన ఎనీటైమ్ వారంటీ

ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

యాజమాన్య అనుభవాన్ని వినియోగదారుల సంతృప్తిని పెంపొందించే లక్ష్యంతో సరికొత్త విప్లవాత మకమైన వినియోగదారుని చొరవకు ఎనీటైమ్ వారంటీ ప్యాకేజీ ప్రవేశ పెట్టామని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సాల్క్ తెలిపారు. ఇది ఒక సంవత్సర లేదా 20వేల కిమీ వారంటీ ప్యాకేజి ఇది ఇప్పటికే ఉన్న ఏదైనా ప్రామాణిక లేదా పొడగించిన వారంటీలను మెరుగు పరచడానికి ఉపయోగించవచ్చాన్నారు.

## ఐఐటి మెయిన్స్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్ధులు

### విద్యార్థులను అభినందించిన డివిఇఒ సత్యనారాయణ

అగనంపూడి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఐఐటి మెయిన్స్ ఫలితాలలో ప్రభుత్వజూనియర్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. దీంతో వారికి ఎన్ఐటి సీట్ కన్ఫర్మేషన్ అయ్యింది. ఐఐటి అడ్వాన్స్‌కి కూడా క్వాలిఫై అయినందున బాగా చదివి ఐఐటి సీట్ కూడా కన్ఫర్మేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి.సుశీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వార్త విన్న డివిఇఒ ఆర్.సత్యనారాయణ సంతోషించి స్వయంగా వచ్చి విద్యార్థులను అభినందించి పేదరికం చదువుకు, ఉన్నత స్థానాలకు అడ్డురాకూడదని బాగా చదివి మరిన్ని ఐఐటి సీట్లు, ఎన్ఐటి సీట్లు తెచ్చుకోవాలని, మరే ప్రభుత్వ కళాశాలలోని రాణి విధంగా వరసగా మూడోసారి ఐఐటి క్వాలిఫై అయి ప్రభుత్వ కళాశాల అగనంపూడి చరిత్ర సృష్టి ఇస్తు ఉంది. అని తెలిపి కళాశాల సిబ్బంది మంగ, నాగేంద్ర, ప్రదీప్, సూర్య, శ్రీదేవి, సువర్ణ మొదలైన వారిని అభినందించారు. స్థానిక 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కూడా శుభాకాంక్షలు తెలిపి రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ భోధన సిబ్బ ందిని అభినందించారు.

## జిల్లా వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు

### -ఆ కమిటీల్లో అధ్యాపకులు, పోలీస్‌లలో ఒకరిని భాగస్వాములను చేస్తాం: జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనిర్ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశంను జిల్లా ఎస్పీ గౌతమి శాలి నిర్వహిం చారు. కాలేజీ యాజమాన్యం, అధ్యా పకులు, విద్యార్థులపై ఒత్తిడి లేకుండాచూస్తు, ఏదైనా సమస్యలు ఉంటే విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలి. ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు ఎప్పటికప్పుడు తెల్సుకుంటు వారితో స్నేహపూర్వకంగా ఉంటు వారి యొక్క అనుమానాలను నివృత్తిచేసి, ఏమైనా సమస్యలుంటే వారి తల్లిదండ్రులచే చర్చించాలని తెలియచేసారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి కలగకుండా చూడాలన్నారు. ప్రచార వాహనం ద్వారా జిల్లా వ్యాప్తంగా మహిళా చర్యలు , ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మాదకద్రవ్యాల వాడకం, సైబర్ క్రైమ్స్ ట్రాఫిక్ నియమాలు తదితర చట్టాల్ని అతిక్రమించే వారిపై విధించే శిక్షలను విద్యార్థులకు తెలియచేసి అవగాహన కల్పిస్తామన్నారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ద్విచక్రవాహనాలను లైసెన్స్ లేకుండా నడపడంపై ప్రత్యేక దృష్టిసారించి వాటిని అరికడతామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్‌లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, అప్పలనాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుని అత్యధిక మైజార్టీతో గెలిపించాలి

### విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు

అగనంపూడి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాస్టారు వేపాడ చిరంజీవిరావుని అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నెల్లిశ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి న్యాయం చేయాలంటే మాస్టారును బరిలోకి దింపాలని అనుకున్నారు. విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులుపల్లాశ్రీనివాసరావు కూడా విద్యావంతులు కావడంతో మరింత సులభంగా ఎమ్మెల్సీ బరిలో ఉన్న మాస్టారు మరింత సునాయాసంగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. పేదరికం నుంచి అంచెలంచెలుగా ఎదిగి జూనియర్ లెక్చరర్‌గా ఎదిగిన చిరంజీవి గార్కి సహా ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు, నిరుద్యోగులు వర్గాలు అన్ని మద్దతుగా నిలిచ అఖండా విజయం సాధించేలా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. చిరంజీవి మాస్టారు ఎంతో మంది విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి, మార్గానిర్దేశకుడుగా వివిధ రరరకాల ఉన్నతిస్థాయిలో ఉండేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తూ అందరికి తమ ఆశీస్సులు అందించారని అన్నారు. మాష్టారును గెలిపిస్తే ప్రజాస్వామ్యం గెలిచినట్టే అని నెల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా టిడిపి కార్యదర్శి దానబాలా పైడికొండ, తలారి రమణ, పూడి సత్యారావు, కసిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ గడువు పెంపు బాలల విజయం

### ఎఐసిఆర్పీఎఫ్ హర్షం



జగదాంబ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నవోదయ విద్యాలయ సమితి దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఆరోతరగతి ఎంట్రన్స్ పరీక్షకు సమర్పించే దరఖాస్తుల గడువును ఈనెల 15 వరకు పొడిగిస్తూ నవోదయ విద్యాలయ సమితి మంగళవారం తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్త బాలల విజయంగా భావిస్తున్నామని ఆలిండియాచైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎఐసిఆర్పీఎఫ్) సౌత్‌జోన్ రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం హర్షం వ్యక్తం చేసారు. ఈ ఏడాది నూతనంగా ఆన్లైన్‌ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తుండడం, పరీక్ష వ్రాసే విద్యార్థి, తండ్రి నివాస ప్రాంతం ఒకే చోట ఉంటేనే సాంకేతికంగా దరఖాస్తు తీసుకుంటుండడం లేదా తిరసక్రణ వంటివి జరుగుతున్నాయని అన్నారు. అటవీప్రాంతాలు, సాంకేతిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు సమరి ్పంచకపోవడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనతో ఉన్నారని అన్నారు. ఈ విషయాలన్నింటిని కేంద్ర ప్రభుత్వానికి జవహర్ నవోదయ విద్యాలయ సమితి కమిషనర్‌ల దృష్టికి గత నెల 30న తీసుకువెళ్ళామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణకు 15 రోజుల గడువును పెంచాలని ఆలిండియా చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంచేసిన సూచనను పరిగణలోనికి తీసుకుని ఈనెల 15 వరకు పొడిగించడం హర్షణీయమన్నారు. అలాగే ఈ ఏడాది ఎంట్రన్స్ వ్రాసే పిల్లలకు పాత పద్దతి విధానంపై యాజమాన్యం సానుకూల నిర్ణయాలు వెలువరించి బాలల హక్కులకు తోడ్పాటును అందిస్తుందన్న ఆశాభావంతో ఉన్నట్టు డా.సీతారాం పేర్కొన్నారు.

## పోడుభూముల పట్టాలు పంపిణీకి సిద్ధం

### ఇనాం భూముల పంపిణీకి సిద్దమే-ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

గొలుగొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఖాళీ భూములు సాగుచేసుకుంటున్న వారికి హక్కుపత్రాలు మంజూరుకు అన్నీ సిద్ధంచేస్తున్నట్టు నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం మండలానికి విచ్చేసిన ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే నాలుగుమండలాల్లో అర్హులైన రైతులను గుర్తించి వారు సాగుచేస్తున్న భూములను సర్వేకూడా చేస్తున్నట్టు వివరించారు. అలాగే ఇనాంభూముల పంపిణీకి కూడా రంగం సిద్ధంచేసినట్టు వివరించారు. అనంతరం స్వదేశీమత్యకారులసంఘం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్యసంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ చిటికెలబాస్కరనాయుడు, జెడ్పీటిసి సుర్లవెంకటగిరిబాబు, మండలవైసిపి అధ్యక్షుడు లెక్కలసత్యనారాయణ, ఎంపిపి గజ్జలపుమణికుమారి, మండల మహిళఅధ్యక్షురాలు లోచలసుజాత, పిఎసిఎస్‌అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, ఎఎంసిచైర్మన్ కొల్లిసత్యనారాయణ, సచివాలయకన్వీనర్ పాణిశాంతారాం, వైస్‌ఎంపిపి బాబ్జీ, నాగమణి, మత్యకారసంఘం అధ్యక్షుడు నక్కరమణ, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నేటి నుంచి క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



అరకులోయ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్ర, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో గవర్న మెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను 7నుంచి 8 వరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళా శాల అరకువేలి నందు నిర్వహిస్తున్నారు. ఈ మీట్‌లో 5 ఈవెంట్స్ నిర్వహించనున్నారు. కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ (బాలురు), కబడ్డీ, రన్నింగ్ (బాలికలు) కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్ డా.సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత ఈ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించగా ఈ ఆటలపోటీలను వ్యాయామ అధ్యాపకులు ఎస్.అప్పారావు, కె.నారీలు పర్య వేక్షిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ వై.విజయలక్ష్మి కళాశాల లైబ్రేరియన్‌లు వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

## వార్డు 56లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

మాధవధార, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జీవీఎంసీ వార్డు-56 కంచరపాలెంలో ఉన్న ఆర్పీ పేట జీవీఎంసీ స్కూల్‌ను సందర్శించిన జోన్-5 ఆర్జీవి కృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నిషేధించడం జరిగిందని, వ్యర్థాల విభజన, పరిశుభ్రతపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో రాజేష్, జనధన్, వార్డు కార్పొరేటర్ ఎస్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర బడ్జెట్‌పై సమీక్ష సమావేశం



మాధవధార, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం కేంద్రబడ్జెట్‌పై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌కు చెందిన ఆర్థిక నిపుణులు లంక దినకర్, ఆడిటర్ డి.బాలాజీ, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజీ డైరెక్టర్ రెడ్డి పావని, కుసుమంచి రెడీమేడ్స్ వ్యవస్థాపకులు సుబ్బారావు హాజరయ్యారు. లంక దినకర్ కేంద్ర బడ్జెట్ గురించిన సంక్షిప్త సమీక్ష నిర్వహిస్తూ ఇది అమృతకాలమని, భారతదేశం ప్రపంచంలోనే ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, రాబోవు ఇరవైఐదు సంవత్సరాలలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవత రించగలదని, బడ్జెట్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలకు పెద్దపీట వేశారని అన్నారు. బాలాజీ బడ్జెట్ ముఖ్యమైన అంశాలను తెలియజేశారు. రెడ్డి పావని బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయించిన బడ్జెట్ వివరాలు చర్చించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు బడ్జెట్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామ మూర్తి బడ్జెట్ ముఖ్యాంశాలు విద్యార్థులకు తెలియచేశారు. మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డా.ఎస్. వరూధిని, అధ్యాపకులు, బిబిఎ, ఎంబిఎ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి బుధవారం సమీక్ష చేశా రు. ఈ సమీక్షలో ప్రసవాలు, గర్భిణులను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియజేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించాలని, వారికి ప్రయాణ సదుపాయాలు కల్పించాలని, ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని వైద్యులకు, సూపర్‌వైజర్లకు సూచించారు. నిబంధనలను పాటించాలని, బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి అని తెలిపారు. అనంతరం మజ్జిపేట గ్రామాన్ని సందర్శించి ఫ్యామిలీ ఫిజీషి యన్ కాన్సెప్ట్ గురించి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో జరుగుతున్న ఓపీని సందర్శించి రోగులతో మాట్లాడారు. స్కూల్లో పిల్లలతో ఆరోగ్య సూత్రాలను గురించి తెలిపారు. ఈ సమావేశంలో డా.ఎన్.రమారెడ్డి, డా.బి.ఉమాపతి, బి.నాగభూషణం పాల్గొన్నారు.

## కిలగాడ గ్రామానికి చెందిన డా.చిట్టపులి హరిచందనకు

### యూనిటీ ఇన్ క్రియేటివ్ ఆఫ్ అచీవ్‌మెంట్ అవార్డు -రూ.1లక్ష నగదు బహుమతి.. పలువురు అభినందనలు..హర్షం

పాడేరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా భారత దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలకు దేశంలో ఉన్న 28 రాష్ట్రాల నుంచి 6లక్షల 50 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండ లం కిలగాడ గ్రామానికి చెందిన బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సైన్సు (బిడిఎస్) దంతవైద్యం పూర్తి చేసిన చిట్టపులి హరిచందన ఈ క్విజ్ పోటీలకు హాజర య్యారు. ఈ క్విజ్ పోటీల్లో చక్కటి ప్రతిభ కనపరచటంతో సిహెచ్ హరి చందనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వం యూనిటీ ఇన్ క్రియేటివ్ ఆఫ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. అవార్డుతో పాటు రూ.1లక్ష నగదు బహుమతి ప్రకటించింది. యూనిటీ ఇన్ క్రియేటివ్ ఆఫ్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కించుకున్న డా.సిహెచ్ హరిచం దనకు న్యూఢిల్లీలో 5న కేంద్ర సాంస్కృతిక శాఖామంత్రి చేతులు మీదుగా జ్ఞాపికను యూనిటీ ఇన్ క్రియే టివ్ ఆఫ్ అచీవ్మెంట్ అవార్డు ప్రశంసాపత్రంతో పాటు రూ.1లక్ష నగదు బహుమతిని అందుకున్నారు. యూనిటీ ఇన్ క్రియేటివ్ ఆఫ్ అచీవ్‌మెంట్ అవార్డు పొందిన చిట్టపులి హరిచందన తండ్రి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి అటవీశాఖ డివిజన్ అధికారి (డీఎఫ్ఓ)గా చిట్టపులి సూర్యనారాయణ పడాల్ విధులు నిర్వహిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.గంగన్నదొర, అల్లూరి జిల్లా ఎంజీఓల సంఘం అధ్యక్షులు ఎల్.అప్పారావు, ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మర్రిచెట్టు రామ్‌నాయుడు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. వరహాలరాజు, గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు బాణం శ్రీనివాసదొర ఆమెను అభినందించారు.

## అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటురుగా నమోదు

పాడేరు ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



అర్హత కలిగిన పౌరులు ఓటర్లుగా నమోదు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాలకృష్ణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన కార్యాలయం నుండి 11 మండలాల రెవెన్యూ అధికారులతో ఓటరు నమోదుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫారం 6 సేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హేబిటేషన్ ప్రొఫైల్ ప్రకారం ఇరువై ఎనిమిది శాతం పి.వి.టి.జి.లు వున్నారని 18 ఏళ్ళు నిండిన పివిటీజీలను తప్పని సరిగా ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. కొండు, గదబ, పోర్జ గిరి జనుల నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ పెట్టి సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకుని ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అనంతరం మం డలం దాయర్తి, రొంపల్లి, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు, మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకతకు పెద్దపీట : ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి




చింతపల్లి ఫిబ్రవరి7 ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేయడం జరుగుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం తమ్మెంగుల గ్రామ సచివాలయం పరిధిలోని తమ్మెంగుల, పాసాల పాలెం, కిటిమిసింగి, దారుడు వీధి, లంబూరు, ధోనిపాలెం, లక్ష్మీపురం, పొల్లనిమామిడి, గుసాయి గొంది, పెద్దగొంది గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఏయే గడపలకు ఎన్నెన్ని సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయి... ఎంత మొత్తంలో లబ్ధి చేకూరిందో గణాంకాలతో సహా భాగ్యలక్ష్మి ప్రజలకు వివరించారు. 380 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే వెంటనే పరిష్కరించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, ఎంపీపీ కోరాబు అనుసదేవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, మండల కన్వీనర్ కురుసా తిరుపతి, సమిడి గోపా ల్, బొజ్జన్న దొర, సింహాచలం, బలపం ఎంపిటిసి బాబూరావు, చిట్టిబాబు, ఎంపీటీసీ మీనా కుమారి, సీనియర్ నాయకులు బంగారు బాబు, చిట్టయ్య, సంజీవరావు, కిషోర్, బాలన్న, గంగాధరం, లోవ, వార్డ్ మెంబర్ శ్రీనివాస్, సూరిబాబు, రిమెల కొండబాబు, రాజుబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల ప్రచార ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

నర్సీపట్నం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేంద్ర కమ్యూనికేషన్స్ అధ్వర్యంలో ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ విభాగాల ప్రచార ఎగ్జిబిషన్‌ను మం గళవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం ప్రారంభిం చారు. ముందుగా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులతో ర్యాలీని నర్సీపట్నం ఆర్డీవో జయరాం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అసి స్టెంట్ డైరెక్టర్ షేక్ మహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ శాఖల తమ పురోగతిని అందరికీ అర్థమయ్యేలా స్టాల్స్ ఏర్పాటు చేసి అందులో ఫోటోలు ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన, చైతన్యం పెంపొందించుకోవాలన్నా రు ఉందన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పథకాలు సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై కనీస పరిజ్ఞా నం ప్రతీ ఒక్కరికి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, డిప్యూ టీ డిఎంఅండ్ హెచ్ఓ డా.జ్యోతి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నీలవేణిదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తడిగిరిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



హుకుంపేట, ఫిబ్రవరి 7ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరగడానికి జగన్ సర్కార్ ప్రధాన కారణమని అరుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హుకుంపేట మండలం ఒంటిపుట్టు తడిగిరి గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరగడానికి జగన్నాథుని నాట కాల నిదర్శనం అన్నారు. ఇంతవరకు ఏ శాఖలో ఎన్నెన్నో ఉద్యోగాలు భర్తీ చేశారో తెలపాలని కోరారు. కటిక పేదవాడు నెత్తిన కూడా అధిక ధరలతో నడ్డి విరిచారని ఉద్యోగుల సైతం వారి సొమ్మును దోచుకుని దొంగల ప్రభుత్వంలో తయారయిందని ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్-3 గిరిజనులకు గుండెకాయ వంటిదని ఆ జీవోను రద్దుచేసి గిరిజనులు ఉసురు పోసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి అభివృద్ధికి కనీసం నోచుకోలేదని విద్యా వైద్యం తదితర అని రంగాలలో వెనుకబడి ఉన్నామని తెలిపారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఏ ఇంటికి వెళ్ళినా చంద్రబాబు పాలన ఎప్పుడు వస్తుం దని ఆ పాలనలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నామని ఇప్పుడు జగన్ పరిపాలనలో కుంగు పోతున్నా మని గిరిజన ప్రజలు నిరాశ వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇటువంటి కపట నాటకాల ప్రభుత్వాలను గిరిజ నులు నమ్మే స్థితిలో లేరని గిరిజనుల సమస్యలను పట్టించుకునే తెలుగుదేశం ప్రభుత్వ పాలన ఎప్పుడు వస్తుందని ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి తిరుగులేని ఆదిత్యం ఇవ్వడానికి కీర్తన ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు సాగర సుబ్బారావు బాక్సు సర్పంచ్ వెంకటరమణ అండిభ సర్పంచి తామర సత్యనారాయణ పెదపాయలు మహిళా ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరి చంద్రరావు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సచివాలయ కన్వీనర్లు గృహసారుధుల సమావేశం

యలమంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో మంగళవారం వైఎస్ఆర్సిపి సచివాలయ కన్వీనర్లు గృహసారుధుల కన్వీనర్లు కో-ఆర్డినేటర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాజీ డిసిసిబి చైర్మన్ మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోధపు గోవిందు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మా భవిష్యత్తు నువ్వే జగనన్న అంటూ ప్రతి సచివాలయంలోని పరిధిలో కన్వీనర్లు గృహ సాహితులు కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు భుజస్తంభాలపై మహోన్నతమైన బాధ్యతను జగన్మోహన్ రెడ్డి ఉంచారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లకు ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించిందని ప్రతి సంక్షేమ పథకం అమలులోను వారిదే కీలక పాత్రని అన్నారు గత ప్రభుత్వాలయంలో జన్మభూమి కమిటీల అంటూ ప్రతి పథకాన్ని లబ్ధిదారులు చేకూరాలంటే లంచాలతో కూడుకునే పని అయి ఉండేదని కానీ ప్రస్తుతం జగనన్న ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాలంటీర్లు, సచివాలయం వ్యవస్థలో ఎవరైతే లబ్ధిదారులు ఉంటారో అర్హత కలిగిన వారు ఉంటా రో వారికి సంక్షేమ పథకాలు అందించే విధంగా వారి, సచివాలయ సిబ్బంది పనితీరు అమోఘమని తెలిపారు. వాలంటీర్లకు తోడుగా ప్రతి సచివాలయ పరిధిలోను గృహ సారథులు, కన్వీనర్లు ఉంటారని వాలంటీర్లు కన్వీనర్లు గృహ సారథులుఅందరూ కలిసి ముందుకు సాగాలని తెలిపారు. కన్వీనర్లు గృహసారథులు వారికి తోడుగా ప్రతి వార్డులో ప్రతి ఇంటికి పర్యటించే సమయంలో ఆ వార్డు కౌన్సిలర్, మండలంలోని అవార్డు ఆ గ్రామ సర్పంచులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలోని పాల్గొనాలని సూచిం చారు. తాను కూడా గడపగడపకి పర్యటిస్తున్నానని వీలున్న సమయంలో మీకు తోడుగా నేను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటానని తెలియజేశారు. వాలంటీర్లు పరిధిలో 50 గృహాలను సందర్శించే సమయంలో వారికి ప్రత్యేకించి కొన్ని ప్రశ్నలతో కూడిన కార్యక్రమం ఉంటుందని అవునా కాదా అనేది అందులో డిప్ చేయవలసిన అవసరం ఉంటుందని, మీరు సందర్శించినప్పుడు ఒక మొబైల్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాల్సి అవసరం ఉందని తెలిపారు. సందర్శించిన అనంతరం వారి గృహాన్ని ముందు తలు పుకు వారి అనుమతితో స్టిక్కర్ను అతికించాలని, మొబైల్ ఫోనుకు చిన్న స్టిక్కర్ను కూడా వారి అనుమతి తోనే అతికించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ, రూరల్‌కి కన్వీనర్లను ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీ పరిధిలో కర్రి శివను కన్వీనర్ గాను నియమిం చారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు మున్సిపల్ పరిధిలో కన్వీనర్లు, మండల పరిధిలో కన్వీనర్లను ఇద్దరినీ సన్మానించారు. అనంతరం వాళ్ళింటిలకు కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజ వాడ నాగేశ్వరరావు గుప్త జడ్పిటిసి సేనపతి సంధ్య రాము యలమంచిలి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దొర రూరల్ అధ్యక్షుడు త్రినాథ్, మున్సిపాలిటీ పరిధిలో గల కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు కొత్తగా ఎంపికైన గృహ సారధులు కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## జి-20 నేపథ్యంలో భీమిలి బీచ్‌కు హంగులు



భీమునిపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జి-20 నేపథ్యంలో భీమిలి బీచ్‌కు హంగులు దిద్దను న్నారు. భీమిలి జీవీఎంసీ ఇఇ.మత్స్యరాజు, డి.ఇ. మణి కుమార్, ఎ.ఇ.సుమన్ బృందం భీమిలి బీచ్ రోడ్డులో చేపట్టే పనులు పరిశీలించారు. జి-20 సద స్సుకు వచ్చే ప్రతినిధులు భీమిలి వస్తే వారికి బీచ్ అం దంగా తీర్చదిద్దనున్నారు. భీమిలి బీచ్‌లో పబ్లిక్ టాయిలెట్స్ రన్నింగ్ వాటర్‌తో శుభ్రం చేసేందుకు సం కల్పించారు. బీచ్ రోడ్డు పక్కన టైల్స్ వేసి రంగులతో తీర్చిదిద్దనున్నారు. శిథిలమైన బుద్ధ విగ్రహం యధావిధంగా ఉంచేందుకు పరిశీలించారు. భీమిలి బీచ్ నుంచి ఎర్రమట్టి దిబ్బల వరకు రోడ్డు ఎక్కడ గుం టలు లేకుండా రోడ్డు వేసేందుకు సంకల్పించారు. జి-20 సదస్సు పుణ్యమా అని భీమిలి బీచ్‌కు మహా దశ పడుతుంది. ఈ సందర్భంగా ఇ.ఇ. మత్స్యరాజు మాట్లాడుతూ 2.70 లక్షలతో భీమిలి బీచ్ సుందరీకరణకు మంజూరు చేశామన్నారు. వీటితో పనులు ప్రారంభిస్తామన్నారు.


## 24న సంతోష్ మాత తీర్థ మహోత్సవం



మాడుగుల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజ పురం జంక్షన్‌లో వేంచేసియున్న శ్రీ సంతోషి మాతా అమ్మవారి తీర్థ మహోత్సవం ఈనెల 24న నిర్వహించినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ళ అమ్మ తల్లి నాయుడు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఉత్సవ సందర్భంగా మధ్యాహ్నం భక్తు లకు సుమారు 5000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో కేజేపురం విద్యార్థి లక్ష్మీ సూర్య ప్రతిభ



మాడుగుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జేఈఈ మెయిన్స్ పరీక్షలో మాడుగుల మండలం కేజీపురం గ్రామానికి చెందిన కాళ్ళ లక్ష్మి సూర్య అత్యుత్తమ ప్రతిభ సాధించాడు. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందిస్తున్నారు. బీజాపూర్ గ్రామానికి చెందిన కాళ్ల చిన్నప్పలనాయుడు, ఉదయశ్రీ దంపతుల కుమారుడైన కాళ్ళ లక్ష్మి సూర్య ఈ ఏడాది జనవరి 31న విజయవాడలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో నూటికి 99.96 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు పొందాడు. అతడు ఆరో తరగతి నుంచి కూడా గుంటూరు భాష్యం విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్నాడు. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నేపథ్యంలో విజయవాడలో జరిగిన జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధిం చిన లక్ష్మి సూర్య మీలో జరనున్న అడ్వాన్స్ పరీక్షలకు కూడా సిద్ధమవుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో సూర్య పెదనాన్న కాళ్ల అప్పల నాయుడు, చిన్నాన్న కాళ్ళ అచ్చం నాయుడు, ఇద్దరు కుటుంబ సభ్యులు గ్రామస్తులు సూర్యకి అభినందనలు తెలియజేస్తూ అడ్వాన్స్ పరీక్షలు కూడా ఉత్తమ ఫలితాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్... గడ్డి ట్రాక్టర్ దగ్ధం

(కోటవురట్ల - ప్రభాతవార్త)



మండలంలోని ఏ.ఎస్.పేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామానికి చెందిన రైతు గడ్డి నిమిత్తం ఎస్.ఆర్.పేట గ్రామానికి వెళ్ళి గడ్డి కొని తన గ్రామానికి తరలిస్తుండగా ఏఎస్ పేట వద్దకు వచ్చేసరికి విద్యుత్ తీగలు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ చక్కచక్యంతో గ్రామ శివారు కాళీ ప్రదేశంలో ఆపి వేయగా, ఈ విషయం గమనించిన స్థానికులు ఫైర్ ఇంజిన్‌కు ఫోన్ చెయ్యగా తుని నుండి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ సంఘటనలో ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని మాజీ సర్పంచ్ సత్తిబాబు స్థానికులు విలేకరులకు తెలియజేశారు.

## భావన ఋషి స్వామిని దర్శించుకున్న కొప్పిశెట్టి



నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మార్కండేయ భావన ఋషి శులాల సంబరం మహోత్సవం సందర్భంగా పట్నంలోని పల్లి వెలివీధిలో ఉన్న స్వామివారి పీఠాన్ని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ హేమ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం జరిగిన సంబరం సందర్భంగా పద్మశాలీల కులదైవం భావన ఋషి స్వామివారిని, దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వెంకటేష్ అన్నారు. ముందుగా ఆల యానికి వచ్చిన కొప్పిశెట్టి దంపతులకు ఆలయ నిర్వాహకులు మా డెం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, గిడుతూరి నాగబాబు, మేడేటి శంకర్ గిడుతూరి వెంకటరమణ (గీతా బాబ్జి) తెడ్ల బాల, త్రిమూర్తులు, చంటి, మామిడి వరహాలబాబు గిడుతూరే శ్వరరావు, గుతకాల రాజు, నారాయణరావు, స్వామివారి చిత్రపటంతో సత్కరించారు. వీరితోపాటు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్ బాబు వైశ్యులు ప్రతినిధి బంకు శ్రీను దర్శించుకున్నారు.

## గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ



అరకులోయ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోని పలు గ్రామాల గిరిజనులకు మంగళవారం పద్మాపు రం సచివాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా పంచాయితీ పరిధిలోకి వచ్చే పద్మాపురం, రణజిల్లెడ, ప్రధాని పుట్టు, దుమ్మ గుడ, దుమ్మ గుడకాలనీ, పింపులు గుడ, బొండాగూడ, భీముడు వలస తదితర గ్రామాలకు చెందిన గిరిజనులకు సర్పంచ్ పెట్టలి సుస్మిత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలసి అందజేశారు. సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చా రని ఆమె తెలిపారు. దీంతో ఇప్పటివరకు గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు పంపిణీతో తొలగి పోయాయన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుక్ర పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు కోరుతూ స్పందనలో ఫిర్యాదు

అరకులోయ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

సమాచార హక్కుచట్టం 2005ను అల్లూరి జిల్లాలో అమలు చేయాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా నాగేశ్వరావు విలేకరులతో మాట్లాడు తూ జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో సమా చార హక్కు చట్టం 2005 అమలు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలని డివిజనల్ పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. ఒక వ్యక్తి సమాచారాన్ని కొరినప్పుడు దర ఖాస్తు దారునికి లిఖిత పూర్వకంగా తగు సమయంలో చట్టమునసరించి 30 రోజుల్లో తెలియజేయా లని, కానీ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు జవాబు దారులుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## కాలుష్య భూతాన్ని పారద్రోలాలి.. పచ్చని పల్లెలను చూద్దాం...

### ప్రజల ఆరోగ్యాలకు రక్షణగా ఉందాం : జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి

నక్కపల్లి, ఫిబ్రవరి 7ప్రభాతవార్త



ఇంటిని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న కాలుష్య భూతాన్ని పారద్రోలేందుకు ఆ దశలో పచ్చని పల్లెలను తయారుచేసి ప్రజలకు ఆరోగ్యాల విషయంలో రక్షణ కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కలసి కృషి చేద్దామని సంపద కేంద్రాలు జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. నక్కపల్లిలో మండల స్థాయి సంపద తయారీ శిక్షణా కేంద్రం వద్ద ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పర్యవేక్షణలో, ఈవోపిఆర్ డి.వెంకట్ నారాయణ సారథ్యంలో, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముందుగా ఈ కేంద్రం నిర్వహణకు సంబంధించి మంగళవారం ట్రయల్ రన్ నిర్వహించారు. నాగలక్ష్మి మాట్లాడుతూ కాలుష్యభూతం, మానవ స్వయంకృతాపరాధాల వల్ల అనేక విపత్తులు సంభవిస్తున్నాయని చెప్పారు. సంపద కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించే ఉద్యమంలో శానిటేషన్ సిబ్బందికి వాలం టీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆమె సూచించారు. నక్కపల్లి కేంద్రంలో సుమారుగా మొదటి దశలో 12 మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సెక్రటరీలు, శాని టేషన్ సిబ్బందికి శిక్షణ వుంటుందని చెప్పారు. తడి, పొడి చెత్త ఏరివేత, సంపద కేంద్రాల్లో వాటిని ఏ రూపంలో ఎలా భద్రపర్చాలి? వర్మీ కంపోస్ట్ తయారీ ఎలా చేయాలనేదానిపై ఆమె అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తే పల్లెలు ఆరోగ్యవంతంగా ఉంటాయని అన్నారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ఇంత అందంగా తీర్చిదిద్దే విషయంలో కృషిచేసిన మండల స్థాయి అధికారులకు, పం చాయితీ పాలకవర్గానికి, ఈవో పీవీపీ రాజశేఖర్లకు నాగలక్ష్మి అభినందనలు తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్ర నిర్వహణ శిక్షణ విషయమై జిల్లా స్థాయిలో నక్కపల్లి సచివాలయం పరిధిలో ఈ సంపద కేంద్రాన్ని ఎంపిక చేసి శిక్షణ సెంటర్లుగా తయారు చేయడం ఎంతో గర్వకారణం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ డిపిఓ సీఈవో కో ఆర్డినేటర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఎంపీ పీ ఏనుగుపల్లి రత్నం, ఉప సర్పంచ్ వీసం రాజు, సెక్రటరీ పీవీపీ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ జే ఈ నాగ భూషణం, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కొలనాటి నానాజీ, కే. దుర్గా ప్రసాద్ పంచాయితీ సిబ్బంది కుమారస్వామి పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పథకానికి శంకుస్థాపన

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివా రు గోకులపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకా నికి పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబురావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ జలజీవన్ మిషన్ పథకానికి ప్రభుత్వం ముప్పై ఎనిమిది లక్షలు మంజూరు చేసిందని ఈ పథకం ద్వారా ప్రజలకు ఇక నీటి కష్టాలు తీరినట్లేనని ఇటువంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని ఆయన అన్నారు. ఈ పథకం పనులను వెంటనే మొదలుపెట్టి త్వరతగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. పార్టీ సీనియర్ నాయకులు నూకినాయుడు, పెద ఈశ్వరరారావు, దుబాసి సాయి, సర్పంచ్ కర్రి సత్య న్నారాయణ, మల్లె లోవరాజు, రమణ, అధికారులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే



ఎస్.రాయవరం,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


మండలంలోని సోముదేవపల్లి గ్రామంలో సోమ వారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పో యిన బాధితులను ఎమ్మెల్యే గొల్ల బాబురావు పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటా మని ఆయన భరోసానిచ్చారు. కట్టుబట్టలతో మిగిలిన ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం నలుగువేల రూపాయల నగదుని అందించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రామచంద్రమూర్తికి హౌసిం గ్ ఏఈలకు పరిస్థితిని వివరించి తక్షణమే ఆ కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఆదేశిం చారు. ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈయన వెంట పార్టీ నాయకులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ.. అధికారుల తీరుపై సంతృప్తి

నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నక్కపల్లిలో మంగళవారం జడ్పీ సీఈవో శ్రీరామ్మూర్తి పర్యటించారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయాన్ని తనిఖీ చేశారు. నక్కపల్లిలో నెలకొల్పిన మండల స్థాయి సంపద తయారీ శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మొదటిసారిగా సంపద కేంద్రంలో చెత్త నుంచి సంపద తయారీ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎండిఓ సీతారామరాజు, ఈవోపీఆర్ డి.వెంకట్ నారాయణ, కార్యదర్శి పిపి రాజశేఖర్, సర్పంచ్ నేతలు జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, పంచాయితీ పాలకవర్గాన్ని అభినందించారు. శానిటేషన్ సిబ్బంది సేకరించిన తడి, పొడిచెత్తల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ కేంద్రంలో సేంద్రియ ఎరువులు ఎలా తయారవుతాయో జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి వివరించారు. ఆయన వెంట ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీ నానాజీ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, సెక్రటరీ రాజశేఖర్ వున్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం



నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని కాగిత గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేద్దామని సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ కోరారు. కార్యదర్శి నరసింహారాజు ఆధ్వర్యంలో గృహసారధులతో సమావేశం అయ్యారు. ఈ సం దర్భంగా రాజేష్ మాట్లాడుతూ పాయక రావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నియమితులైన సచివాలయ కన్వీనర్లు అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని కోరారు. కాగిత సచి వాలయంలో బూత్ కన్వీనర్ వాలంటీర్లతో సమావేశం జరిగింది. సర్పంచ్ పోతం శెట్టి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజేష్, బాబ్జిలు మాట్లాడారు. పార్టీ బలోపేతం చేయ డానికి గృహ సారధు లను నియమించడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు దేవరపు శివ, అనపర్తి పాండు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాడుగుల సాగరం రహదారి పనులు ప్రారంభం

మాడుగుల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మాడుగుల నుంచి సాగరం వరకు నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణపు పనులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మాడుగుల శ్రీదేవీ ఆడిటోరియం నుంచి మొదమాంబ కాలనీ మీదుగా ఈ రహదారి పనులు ప్రారంభించారు. ఇందువల్ల మోదమాంబ కాలనీవాసులకు, సాగరం రహదారిలో పొలాలకు వెళ్లి రైతులకు ఎంతో వెసులుబాటు కడగాలదు. రూ.68 లక్షలతో 580 మీటర్ల పొడవు 18 అడుగుల వెడల్పుతో తొలి విడతలో కాలనీ శివారు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడతారు. తదుపరి అక్కడ నుంచి సాగరం వరకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ముందుగా రైతులు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో ఈ రోడ్డు నిర్మా ణం చేపడుతున్నారు. గతంలో ఎక్కడ కూడా నిర్మించిన విధంగా సుమారు 70-80సం.లు నిలిచిపోయే విధంగా రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్టు ఎంపీపీవీ రామ ధర్మజ చెప్పారు. మోదమాంబ కాలనీకి వెళ్ళేందుకు రహదారి నిర్మించడం పట్ల కాలనీవాసులు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## పార్లమెంట్ సాక్షిగా ఏపీకి ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు

7వపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు ఒప్పుకున్నారని సాయిరెడ్డి విమర్శించారు. కేంద్రం ఇచ్చిన ప్యాకేజీని ఒప్పుకుని చంద్రబాబు పెద్ద తప్పుచేశారన్నారు. మరోవైపు టీడీపీ ప్రభుత్వంలో పరిమితికి మించి తీసుకున్న అప్పులపై ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంపై ఆంక్షలు విధిస్తున్న కేంద్రం గతంలో వైఎస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువగా తీసుకున్న అప్పులకు ఇప్పుడు తమను ఎందుకు కనికరించడం లేదని ప్రశ్నించారు.

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చదరంగ క్రీడాకారిణి కోలగట్ల అలనమీనాక్షి

7వపేజీ తరువాయి

నెంబర్ 1 అండర్ 12 గర్ల్స్ చెస్ 2023 (ఫిడే ర్యాంకింగ్) వరల్డ్ నెంబర 1 అండర్ 11 గర్ల్స్ చెస్ 2022, వరల్డ్ నెంబర్ 2 అండర్ 10గర్ల్స్ చెస్ డిసెంబర్ 2021 ఉమెన్ ఫిడే మాస్టర్ 2021 టైటిల్స్ గెలుచుకోవడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లలో పలు పతకాలు సాదించిన విషయానిన ముఖ్యమంత్రితో పంచుకున్న మీనాక్షి తల్లిదం డ్రులు ఆమె ప్రతిభను ప్రసంసించిన జగన్మోహన్‌రెడ్డి. వివిధ క్రీడారంగాల్లో ప్రతి కనబరిచి ఆంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతలు అంతర్జాతీయ వేదికలపై చాటుతున్న క్రీడాకారులకు తమ ప్రభుత్వం పూర్తి అండదండలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

## 2024లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్ అడుగులు



పాయకరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. 175 అసెంబ్లీనియోజకవర్గాల్లో 175 స్థానాలు గెలిచి రికారు ్డ సృష్టించాలని జగన్ పట్టదలతో ఉన్నారు. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో 175 నియోజకవర్గాలపై తన అనుయ వర్గాల ద్వారా ప్రత్యేకసర్వేనిర్వహించుకుని ఈ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది నియోజకవర్గాల్లోఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలను ఏవిధంగా ఆకట్టుకుంటున్నారని అలాగేప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి ఏస్థాయిలో తీసుకువెళుతున్నారోఇవన్నీ బేరీజు వేసుకుని సీఎం జగన్ టికెట్ ఇచ్చే విషయంలో అడుగులు వేస్తారనిఇప్పటికే ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అంతేకాక పార్టీలో వయోభారంతో ఉన్నవారిని తప్పించి ఆస్థానాలలో యువతకు టికెట్ ఇవ్వాలని సీఎం జగన్ భావిస్తున్నట్లుతెలిసింది. జగన్ స్వయంగా నిర్వహించుకుంటున్న సర్వేలో గెలుపు అవకాశాలు లేవనితెలిసి అభ్యర్ధులకు తన మన అనే తారతమ్యం లేకుండా నియోజకవర్గ భాద్యతల నుండి తప్పించి కొత్తవారిని ఇంచార్జులుగా నియమించి ఏడాది ముందునుంచే జనంలోనికి అభ్యర్థివెళ్ళి ప్రజలను ఆకట్టుకునేవిధంగా జగన్ పక్కాప్లాన్‌తో వెళుతున్నట్లు తెలిసింది. వీటన్నిటి నేపధ్యంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు మళ్ళీ 2024 ఎన్నికల్లో టికెట్ఇస్తారా,, లేదా అనే సందేహాలు నియోజకవర్గంలో ప్రతినోటా వినిపిస్తున్నాయి. గడప గడపకుకార్యక్రమం నిర్వహణలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు సీయం దృష్టిలో మంచి మార్కులుపడినట్లు తెలిసింది. అదే సమయంలో నియోజకవర్గంలో కొంతమంది ాయకులుకార్యకర్తలను ఆకట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే పట్ల అసంతృప్తితో ఉన్న నాయకులు మళ్ళీ ఇదే ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే ఎంతవరకూ పనిచేసే అవకాశాలు ఉన్నాయనిఒకవేళ ఆనాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పనిచేస్తే పార్టీపరిస్థితి ఏమిటన్న ఆలోచనలఅధిష్టానం ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా 2024 ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థి చురుకుఉషారుగా ప్రచారం చేయాలన్న ఆలోచనలో అధిష్టానం ఉంది. వయోభారంతో ఉన్న గొల్లఅంత యాక్టివ్‌గా నియోజకవర్గంలో తిరిగి ప్రచారం చేయగలరా అనే సందేహాలు లేకపోలేదుఅదేవిధంగా మంత్రివర్గంలో స్థానం లభించకపోవడంతో పూర్తిఅసహనానికి లోనై అప్పటోఅధిష్టానంపై కాస్త ఘాటయిన వాఖ్యలుచేసి అసంతృప్తి ఎమ్మెల్యేగా అధిష్టానదృష్టిలో ముద్రపడ్డారు. ఆకర్షించే చిరునవ్వుతో అమాయక హావభావాలతో కొంతమేర ప్రజలనుఆకట్టుకుంటున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అసమ్మతి నాయకులు ఏమాత్రం ఆకట్టుకోవడంఆయనకున్న పెద్దమైనస్ మొన్న జరిగిన పాయకరావుపేట వైస్ ఎంపీపీ-2 ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్ల బీఫారం ఇచ్చిన సతీష్‌రాజును అభ్యర్దిని కాదని పార్టీలో కొంతమంది నేతలుఎమ్మెల్యేకు వ్యతిరేకంగా చక్రం తిప్పి వైసీపీ రెబల్ అభ్యర్థి మణికంఠస్వామిని రంగంలోదింపిఏకగ్రీవంగా ఎన్నికయ్యేవిధంగా ప్రత్యర్ధులు చక్రం తిప్పారు. దీంతో ఎమ్మెల్యే గొల్లబాబూరావుకుపాయకరావుపేట మండలంలో భారీషాక్ తగిలింది. అదేవిధంగా కోటవురట్ల మండలంలోమండల వైసీపీ అధ్యక్షులు పైలారమేష్ సూచించిన వ్యక్తికి కోఆప్షన్ మెంబర్ ఇవ్వకుండాఎమ్మెల్యే ఒవ్యక్తి బలపరచే కోఆప్షన్ మెంబర్‌గా ఎన్నుకున్నారు. దీంతో అక్కడి పార్టీ మండలాధ్యక్షులు పైలారమేష్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో ఫోన్లో మాట్లాడి తీవ్ర ఆగ్రహంతోఎమ్మెల్యేపై చిందులు వేసిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుపై చాపకింద నీరులా అసమ్మతి సెగలు రోజురోజుకూ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. జెడ్పీటీసీబరిలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి 2024 ఎన్నికల్లో గొల్ల బాబూరావును అఖండ మెజార్టీతో గెలిపించండి అన్న మాటలతో ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్యే వర్గీయులలో కూడా మళ్ళీ టికెట్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకే అనే ధీమాలోఉన్నారు. టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి నిజంగా సీఎం జగన్ మనసులో మాటచెప్పారా లేక క్యాజువల్‌గా అలా మాట్లాడారా అనేవారు లేకపోలేదు. ఇదిలా ఉండగాతెలుగుదేశం జనసేన పొత్తు కుదిరితే ఈ నియోజకవర్గంలో ఈ పొత్తుతో రంగంలోనికి దిగేఅభ్యర్థికి రెండుపార్టీల సపోర్టుతో ఊహించని స్థాయిలో బలం చేకూరే అవకాశాలు ఉన్నాయిఈ నేపధ్యంలో అలాంటి అభ్యర్థిని ఢీకొని సత్తా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థిని వైసీపీరంగంలోనికి దించుతుంది. ఈ పొత్తును ఢీకొట్టే సత్తా ప్రస్తుత ఎమ్మెల్యే గొల్లబాబూరావుకుందా లేదా అనే అంశాలను బేరిజు వేసుకుని అధిష్టానం అభ్యర్థిని రంగంలోనికి దించబోయినట్లే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే సుమారు పదిమంది అభ్యర్థులు వైసీపీటికెట్ రేసులో ఉన్నారు. ఇందులో మాజీఎమ్మెల్యే చెంగలవెంకట్రావు కూడా ఒకరు. ఎన్నికలు 15 నెలలు ఉండగానే చెంగల వెంకట్రావు నియోజకవర్గంలో వైసీపీ తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. టికెట్ రేసులో ఉన్న పదిమంది అభ్యర్థుల్లో అప్పుడే చెంగల వెంకట్రావుప్రచారం కూడా మొదలు పెట్టారు. జగన్‌తో ఉన్న సాన్నిహిత్యాలవలన వైసీపీలో కొంతమందినాయకుల పరిచయాలు వెంగలకు టికెట్ ఇచ్చే విషయంలో ఎంతవరకూ దోహదపడతాయోవేచిచూడాలి.

## వైఎస్ఆర్‌సీపీ ద్వితీయ శ్రేణి నేతలకు గుడ్ న్యూస్

7వపేజీ తరువాయి

కూడా వారిని కలవలేదని తెలిసింది. దీంతో అలాంటి గ్యాప్ ఉంటే ఎప్పటికైనా నష్టమేనని భావించి ఇక నుంచి సందర్భం వచ్చినప్పుడల్లా ద్వితీయ శ్రేణి నేతలతో సమావేశం కావడం, పార్టీలో వారికి మరింత ప్రాధాన్యత ను పెంచాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

## ఘనంగా ముగిసిన శూళాల సంబరం

నక్కపల్లి, ఫిబ్రవరి 7,(ప్రభాతవార్త):



పద్మశాలీల కులదైవం శ్రీ భావనఋషి స్వామి శూళాల సంబర మహోత్సవం ఘనంగా ముగిసింది. పట్టణంలోని పలివెలివల వీధిలో సాగిన తీర్థంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆచార సాంప్రదాయాల ప్రకారం శూళాలు ధరించి, నృత్యప్రదర్శనలు చేశారు. యువకులు మొదలుకొని, వృద్ధుల వరకు శూళాలు ధరించి నిలిపేతను చాటుకున్నారు. అన్నివిధాలు సంబరంతో కళకళ లాడాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తుల్లు,మంగళవారం తెల్లవారుజాము వరకు స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో ఈ ఏడాది సంబరాన్ని నిర్వహించడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాలు, ఉమ్మడి కోస్తా జిల్లా నుంచి వచ్చిన పద్మశాలీ కులసభ్యులు, నక్కపల్లి ప్రజలకు మార్కండేయ స్వామి ఉత్సవకమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదమరిస్తే అంతేసంగతులు

**- పట్టుతప్పితే పరలోకానికే - ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం**

**- ప్రైవేటు వాహనాలను నియంత్రించలేకపోతున్న అధికారులు**

ముంచంగిపుట్టు, ప్రభాతవార్త

వేలకురాని బస్సులు వచ్చిన బస్సుకూడా ఏదోపోట మరమ్మతులకు గురై నిలిచిపోవటంతో పాటు తారురోడ్డు ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయం లేకపోవడంతో విసిగిపోయిన ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలో బరడ, లక్ష్మీపురం, వనుగుమ్మ, పెదగూడ, కిలగాడ, సుజనకోట, సుజనపేట, దోడిపుట్టు వంటి యతీలకు పక్కా తారురోడ్డు ఉన్నాయి. ఐతే ఈ పంచాయతీలకు అనుబంధ వనుమలసుల్లో గ్రామాలు ఉన్నాయి. తరురోడ్డు సదుపాయం ఉన్నా రవాణా సదుపాయం లేకపో వటంతో ఆయా గ్రామాల ప్రజలు వారపు సంతనాడైనా, ఇతరసమయాల్లో మండల కేంద్రానికి చేరాలంటే ప్రైవేటువాహనాలను ఆశ్రయించుకోవాల్సివస్తుంది. ఇదేఅదనుగా చేసుకుని ప్రైవేటు వాహనదారులు అధికమొత్తంలో డబ్బులు గుంజుటమే కాకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నారు.

## చీడికాడ వాసవి క్లబ్ నూతన పాలకవర్గం ఏర్పాటు



మాడుగుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం వాసవి క్లబ్ నూతన పాలకవర్గ ఎన్నికలు మంగళవారం జి.కొత్తపల్లి వాసవిమాత ఆలయంలో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బత్తుల కొండల రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చీడికాడ వాసవి క్లబ్ నూతన అధ్యక్షునిగా వాకపల్లి చెందిన పుట్ట నానాజీ, కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎస్ పరమేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పుట్టా ఈశ్వరరావు ఎన్నికవగా వారి జాత జిల్లా గవర్నర్ పిఎస్ వరహాలరావు పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని సభ్యుల సంఖ్య పెంచాలని, ప్రతి ఒక్కరు కుటుంబ సురక్ష పథకంలో చేరాలని, కెసిజిఎఫ్‌లో చేరాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు ముఖ్యఅతిథిగా నూతన పాలకవర్గానికి దిశా నిర్దేశం చేశారు. అలాగే సభ్యులందరూ క్లబ్బు ఉన్నతికి పాటుపడాలని నిత్యం అమ్మ వారి ఆశీస్సులు కోసం సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. క్లబ్బు క్యాబినెట్ సెక్రటరీ ఎస్వీ మధు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో క్యాబినెట్ కోశాధికారి కేపి వి.స్వామి, జిల్లా ఉప గవర్నర్ వై.నర్సిం గరావు, రీజనల్ చైర్మన్ కే నాగేశ్వరరావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ పుట్ట మల్లికార్జునరావు, తదితరులు పాల్గొని మాట్లాడారు. సభ్యుల్లో ఐక్యత పెంపొందాలని తద్వారా సేవా కార్యక్రమాలు ముమ్మరం చేయా లని కోరారు. నూతన పాలకవర్గాన్ని పలువురు సాలువులతో సత్కరించగా, ముఖ్య అతిథులను చీడికాడ వాసవి క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్బు నూతన అధ్యక్షుడు నానాజీ మాట్లా డుతూ వాసవి క్లబ్ అభివృద్ధికి సభ్యులందరూ సంపూర్ణ సహకారం అందించాలని, ఈ ఏడాది మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాడు గుల, ఎం.కోడూరు, కింతలి, గాదిరాయి, మాడుగుల వనితక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయిన పాలకుర్తి సర్వారావు, పుట్టా సప్తగిరి, పుట్ట మాధవి, మేడిశెట్టి అర్జున్ రావు, మేడిశెట్టి మణికంఠ, జోన్ చైర్మన్ శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, రావాల సతీష్, పుట్ట నాగేశ్వరరావు, కొండారావు, బత్తుల సత్యారావు తదితరు లను ఘనంగా సత్కరించారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇటీవల కాలంలో దివంగతులైన క్లబ్బు ప్రతినిధుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం తెలియజేశారు.

## ఘనంగా శ్రీ కోదండ సీతారామ ఆంజనేయ స్వామి వారి తీర్థం

మాడుగుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చీడికాడ మండలం ఖండివరం గ్రామంలో మంగళ వారం నిర్వహించిన శ్రీ కోదండ సీతారామ ఆంజ నేయ స్వామి వారి తీర్థం సందర్భంగా ఖండివరం గ్రామానికి చెందిన ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులకు (గ్రీన్ అంబాసిడర్) ఖండివరం ఎస్.ఎస్.ఆర్ వైఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో కె కోటపాడు, సి.ఐ తాతా రావు, చీడికాడ ఎస్.ఐ సుధాకరరావు చేతులమీదగా పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను సిఐ అభినందించారు. వైసిపి సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు వేచలపు కామేష్, సుంకర కొండబాబు, షేక్ సూర్యనారాయణ, బొడ్డకాయల నాయుడు, సింగంపల్లి ముత్యాల నాయుడు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ఆలోచనలు ఆదర్శనీయం




మాడుగుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న సీఎం జగన్ ఆలోచనలు అందరికీ ఆదర్శనీయమని మాడు గుల నియోజకవర్గ వైఎస్ఆర్ వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త ఈర్ల అనురాధ అన్నారు. మంగళవారం మాడు గుల నియోజకవర్గ కె.కోటపాడు మండలం గుల్లిపల్లి గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రజల సమస్యలను అడిగి తెలు సుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పాడేరులో షూటింగ్ సందడి

పాడేరు, ఫిబ్రవరి7,ప్రభాతవార్త



పాడేరుకు సమీపంలో ఉన్న మోదాపల్లి, కాఫీ తోటలు, ఘాట్‌లో ఉన్న పోతురాజు స్వామి గుడి పతిసర ప్రాంతాల్లో హీరో శ్రీకాంత్, హీరోయిన్ రాజశేఖర్ కుమార్తె శివాణి, నటీనటుల వరలక్ష్మి తదితర నటీనటులతో షూటింగ్ సన్నివేశాలను మంగళవారం చిత్రీకరించారు. దీంతో షూటింగ్ ను చూసేందుకు పాడేరు నుంచి, చుట్టు ప్రక్కల గ్రామాల నుండీ జనం రావడంతో ఆప్రాంతాలన్నీ సందడిగా మారింది. బుధవారం వరకూ ఈ ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించనున్నారు. హీరో శ్రీకాంత్ నటీనటులను చూసేందుకు జనం షూటింగ్ స్పాట్‌కు తరలిరావడంతో సందడిగా మారింది.

## పాడేరు జిల్లా ఆసుపత్రిలో హృదయ విదారక ఘటన



పాడేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆసుపత్రి బాత్రూమ్‌లో ఆడ శిశువుని ప్రసవించి గుర్తు తెలియని మహిళ వదిలేసింది. ఆరోగ్యం బాగోలేదంటూ ఆసుపత్రికి వచ్చిన మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చింది. నవజాత శిశు కేంద్రంలో శిశువుకి రక్షణ కల్పిస్తున్న ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

## అక్రమ మద్యం విక్రయాలపై కొరడాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. గంజాయి విక్రయాలు, రవాణాపై నిఘా పెట్టి నిందితులను అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 6న ఇసుక, మద్యం, ఎన్.డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. హార్బర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్డిపిఎస్ కేసులో ఒకరిని అరెస్టు చేసి 4 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి రూ. 34,180లు స్వాధీనం చేసుకున్నారు. అన్నీ పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 320 వెహి కల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాలలో 256 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవ గాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అక్రమ మద్యం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి 12.45 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పలు ప్రాంతాలలో ఫిర్యాదుల కొరకు సెబ్ టోల్ ఫ్రీ 14500 నం బరును తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 107 మందిపై కేసులు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేశారు. ఆటో వైలేషన్ కేసులు 159, ఆర్.టి.సి బస్ వైలేషన్ కేసు నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1617 కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 242 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. నగరంలో జాతీయ మహిళా కమి షన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన మహిళా ఎమ్మెల్యేల సదస్సులో మహిళా రక్షణ కోసం ఆంధ్ర ప్రదేశ్ పోలీసుశాఖ ప్రారంభించిన దిశ సంబంధిత కార్యాక్రమాలను వివరిస్తూ నగర పోలీసులు దిశ స్టాల్‌ను ప్రదర్శిస్తూ, దిశా యాప్ గురించి వివరించి, దిశా యాప్‌ను డౌన్లోడ్ చేయించి ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రాముఖ్యతను వివరించారు.

## ఆరోపణల నేపథ్యంలో బదిలీలు


విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఒక ఎస్సై, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, ఒక కానిస్టేబుల్‌ను ఆకస్మికంగా బదిలీ చేశారు. దువ్వాడ లా అండ్ ఆర్డర్ ఎస్సై ఎమ్.రాధ కృష్ణను విఆర్‌కు బదిలీ చేయగా, దువ్వాడ లా అండ్ ఆర్డర్ హెచ్సి ఎమ్.సూరిబాబు, పద్మనాభం లా అండ్ ఆర్డర్ హెచ్సి టి.కాంతారావు, పెందుర్తి లా అండ్ ఆర్డర్ పీసీ ఆర్.సంతోష్ కుమార్‌లను ఏఆర్‌కు బదిలీ చేశారు. ఈ నలుగురిపై పలు ఆరోపణలు రావడంతో క్రమశిక్షణ చర్యగా పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ నలుగురిని బదిలీ చేసినట్టు సమాచారం.

## దాబా హెూటళ్లలో పోలీసుల ఆకస్మిక దాడులు

### మద్యం సేవిస్తే కఠిన చర్యలు - నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జాతీయ రహదారికి ఇరువైపులా గల దాబా హెూటళ్లలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. దాబా హెూటళ్లలో బహి రంగంగా మద్యపానం సేవిస్తున్నారని కొంత మంది నుంచి అందిన ఫిర్యాదులపై తీవ్రంగా స్పం దించిన డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎస్.రాయవరం పోలీసులు మంగళవారం రాత్రి సంబంధిత దాబా హెూటళ్లపై దాడులు నిర్వహించారు. ఈ దాడులు నక్కపల్లి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తమ పోలీస్ సిబ్బందితో మండలంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అడ్డు రోడ్డు జంక్షన్‌లోని కుమార్ దాబా, కోకిల దాబా సహా ధర్మవరం, గోకులపాడు తదితర దాబా హెూటళ్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా పోలీసులు దాబా హెూటళ్లలో ఎట్టి పరిస్థితుల్లోను మద్యం సేవించరాదని, అందుకు అవకాశం కలిగినట్ల యితే హెూటల్ యాజమానులకు తీవ్రంగా హెచ్చరించారు.

## గోడు వినేదెవరు ..!

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

సామాన్య ప్రజానీకం పోలీస్‌స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదు చేస్తే వాళ్ళ గోడు వినే నాథులే లేరంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్లను కలిసి సమస్యను విన్నవించుకోవాలన్నా సదరు అయ్యవార్లు పోలీస్ స్టేషన్లకు ఎప్పుడొస్తారో..? ఎప్పుడెల్తారో తెలియక పాపం ఫిర్యాదు దారులు రోజులపాటు పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆవేదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర రాజధానిగా మారబోతున్న విశాఖలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మిగిలిన చోట్ల ఇంకెంత ఘోరంగా ఉంటుందో అంటూ ప్రజలు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసలు పోలీస్ స్టేషన్లకు సంబంధిత ఎస్.హెచ్.ఓలు, ఎస్సైలు ఏ సమ యానికి వస్తుంటారు..? ఏ సమయానికి వెళ్తుంటారో వాళ్ళకే తెలియదంటూ తోటి పోలీసులే చెప్పడం విస్మయం కలిగిస్తుంది.

**బందోబస్తులకే పరిమితమౌతున్న పోలీస్ అధికారులు..**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, ద్వారకా, హార్బర్ మొత్తం కలిపి ఆరు సబ్ డివిజన్లు ఉన్నాయి. అన్నీ సబ్ డివిజన్లలో కలిపి మొత్తం 22 లా అండ్ ఆర్డర్, 22 క్రైమ్, 22 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటుగా దిశా, సైబర్ క్రైమ్, సిటిఎఫ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటి ద్వారా ప్రజలు పోలీస్ సేవలను అందిస్తూ ఉంటారు. పోలీస్ స్టేషన్లకు రాలేని వారి కోసం వాట్సప్, ఈ మెయిల్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదులను స్వీకరించి కేసులను పరిష్కారం చేస్తుంటారు. వీటితో పాటుగా ఆపత్కర, విపత్కర సమయాల్లో ప్రజలు పోలీసుల సేవలను డయల్ 100 అందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. పోలీస్ స్టేషన్లలో మాత్రం సామాన్య ప్రజలు పోలీసుల సేవలు సత్వరం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదుదారులు గంటలు లేదా రోజుల తరబడి తమ సమస్యలు పరిష్కారం కాక విసుగు చెందుతున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల ను కలవాలంటే కుదరటం లేదని, ఎస్సై స్థాయి అధికారులను కలిసి సమస్యలను విన్నవిస్తే గబ్బర్ సింగ్ ల్లా ఫీల్ అయ్యి మిడిమిడి జ్ఞానం ప్రదర్శిస్తూ ఓవర్ యాక్షన్ చేసే వాళ్ళే ఎక్కువంటూ ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. బందోబస్తులు, వీఐపీ, వీవీఐపీ సేవలకు పోలీస్ అధికారులు ఎక్కువ సమయం కేటా యించడం వలన సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్లో పడిగాపులు పడాల్సిన పరిస్థితులు ఎదురౌతున్నా యని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా అధికారికంగా విశాఖను రాజధానిగా ప్రకటించకుం డానే ఈ పరిస్థితి ఎదురైతే, ప్రకటిస్తే ఆ పరిస్థితే వేరంటూ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎస్.హెచ్.ఓలు ఎప్పడొస్తారో.. ఎప్పుడెల్తారో....?**

విశాఖ నడిబొడ్డులో ఉన్న ఓ పోలీస్ స్టేషన్లో ఓ ఫిర్యాదుదారుడు గత నెల రోజుల క్రితం ఒక ఫిర్యాదు చేశాడు. మొదట ఆ ఫిర్యాదును ఎస్సై పరిశీలించి మాట్లాడుదాం.. మాట్లాడుదాం అని కాలం వెళ్లబుచ్చా రు. తర్వాత ఆ ఫిర్యాదు స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి వెళ్లడంతో 5ని.లు కేటాయించి తర్వాత పిలిపించి మాట్లాడదామని హడావిడిగా వెళ్లిపోయారు. ఆ తర్వాత బందోబస్తు అని ఒకరోజు, వీఐపీలొచ్చారని ఒకరోజు, మంత్రులొచ్చారని ఒకరోజు, విజువల్ పోలీసింగ్‌లో ఉన్నారని ఒక రోజు ఇలా దాటేస్తూ వచ్చారు. దీంతో ఆ ఫిర్యాదుదారుడు విసుగుచెంది ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్తాములే అని ఉండి పోవడం తప్పా ఏమీ చేయలేని పరిస్థితి. ఇది విశాఖ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఓ పోలీస్ స్టేషన్ పరి స్థితి. దాదాపు అన్నీ పోలీస్ స్టేషన్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుందని ఆరోపణలు లేకపోలేదు.

**పట్టించుకొనే నాథుడే లేడాయే..**

అధికారం, పలుకుబడి ఉన్న వాళ్లకే పోలీసుల సేవలు సత్వరం అందుతాయని, కానీ సామాన్యులకు మాత్రం ఆ సేవలు పొందాలంటే రోజుల తరబడి నిరీక్షించాలంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్లో పట్టించుకోకపోతే స్పందనకు వెళ్లినా తూతూ మంత్రంగా ఫిర్యాదులను పరిశీలించి తిరిగి అదే పోలీస్ స్టేషన్లకు పంపుతున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ అధికారులు వీఐ పీల బందోబస్తులకే పరిమితమైతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని..? ప్రసంగాలు వినిపిస్తున్నాయి. పట్టించుకొనే నాథుడే లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు పేరుకుపోతున్నాయని ఆరోపణలు విని పిస్తున్నాయి. ఉన్నతాధికారులు పోలీస్ స్టేషన్లను సందర్శించి రిస్ప్షెన్ కౌంటర్లలో ఉన్న ఫిర్యాదులను పరిశీలించినట్లతే ఏం జరుగుతుందో తెలుస్తుందంటూ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

విమానాశ్రయ పర్యావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించిన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, పోర్టు, జివిఎంసి, ఇరిగేషన్ అధికా రులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో ప్రధానంగా ఎయిర్ పోర్ట్ లో పరివాహక ప్రాంతంలో వర్షం వల్ల నిల్వ అయిన నీటిని బయటకు పంపించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. ఐఎన్ఎస్ డేగాలో ఉన్నటు వంటి కాలువలను అవసరమైన చోట్ల మర మత్తులు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కొండగెడ్డ, మేఘాద్రి గెడ్డ లోకి వర్షం నీరు పంపుటకు కొండగెడ్డ వాగుని డీసెల్టింగ్ చేయటకు ప్రతిపాదనలు సిద్ధం చేయమన్నారు. ఈ నెల 10న ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యక్ష తనిఖీ చేసి అవసరమైన నివేదిక సమర్పించాలన్నారు. జ్ఞానాపురంలో ఉన్న ఎర్నిమాంబ దేవస్థానం పరిసర ప్రాం తాల్లో పేరుకుపోయిన చెత్తను తొలిగించి ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జీవి ఎంసి అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జివిఎంసి కమీషనర్ పి.రాజాబాబు, విమానాశ్ర య డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, పోర్ట్ ట్రస్ట్ ఎజిఎం, ఐఎన్ఎస్ డేగ అధికారి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, ఇరిగేషన్ మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అతిథి ఉపన్యాసకుని కొరకు దరఖాస్తుల ఆహ్వానం

అరకులోయ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి నందు కంప్యూటర్ సైన్స్ బోధించుటకు అతిధి ఉపన్యాసకుల కొరకు అర్హులైన అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలిపారు. ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంజిఎ అర్హత గల అభ్యర్థులు కళాశాలను సంప్రదించ వలసిందిగా తెలిపారు.

## నింగినేలా ఒకటాయేలే..

మోతుగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఒకప్పుడు కెమేరాలో ఎదుట కనబడే దృశ్యాలను ఎంత దూరన వున్న జూమ్ చేసి ఆ దృశ్యన్ని కెమేరాలో బంధించే వాళ్లం! అది చూసి చాలా బాగుందని ఆనంద పడే వాళ్లం. కాని కాలం మారిందిగా.. భువి దివి ఒక్కటైయ్యేలా నేటి తరంలో ఎన్నో విధాల గ్రాఫిక్‌లు చేస్తూ ఆ దృశ్యాలను చూసి సంబర పడు చున్నాం. కాని సీలేరు మన్యంలో ప్రకృతి ఒడిలో ఎన్నెన్నో అందాలు పురుడు పోసుకున్నాయి. అందులో ఇదోకటి. పోరుబాయి పవర్ కెనాల్ బెల్మోతు బ్రిడ్జి ప్రాంతం ఇది. డ్రోన్ కెమేరాలో బంది అయిన ఈ దృశ్యం చూస్తూంటే ఏమనాలీ అనిపిస్తుంది మీకు!! ఇంకేమంటామ్ నింగీ నేలా ఒకటాయేలే అనేలా వుంది అని అనాలి అనిపిస్తుంది కదూ... ఈ దృశ్యం పాఠకుల కోసం.


## అక్రమ అరెస్టులు దారుణం : కొప్పిశెట్టి

నక్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అన్యాయంగా రాష్ట్ర మాజీ మంత్రి బీసీ నేత కొల్లు రవీంద్రను అరెస్టు చేయడం దారుణమైన విషయ మని, ఇటువంటి అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నా రు. నక్కపల్లిలో విలేకర్లతో మంగళవారం మాట్లా డుతూ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై, బీసీలకు జరు గుతున్న అన్యాయాలపై ప్రశ్నించే హక్కు లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే మీరు చేసిన దుర్మార్గపు ఆలోచనలకు కోర్టులు మందలిస్తున్నప్పటికీ మీ పద్ధతిని మార్చుకోకపోవడం దారుణమని, ఇదే పద్ధతి కొనసాగిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు మాట్లాడుతూ జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తే అరెస్టులా ప్రధానంగా బీసీలను అణగదొక్కాలని చూస్తే అంతపైకి లేస్తామని భవిష్యత్తులో బీసీల సత్తా చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకటరమణ, బీసీ నాయకులు గోసల చినతాతారావు, పల్లా రాం బాబు, గింజాల శ్రీను, ఎంపీటీసీ కొండ్ర కనకారావు, గరికిన సింహాద్రి, పాపారావు ఏడిద సత్య నారాయణ, జేసీపల్లి శివాజీ, పిక్కి గంగరాజు, కొదండరావు, వాసుపల్లి రాము పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్‌ను కలిసిన యూ.కె. డిప్యూటీ బ్రిటిష్ హై కమిషనర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జివిఎంసి స్మార్ట్ సిటీస్ నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను యూ.కె. డిప్యూటీ బ్రిటిష్ హై కమీషనర్ గేరత్ విన్న్ ఓవెన్ వారి బృందంతో జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు వివరించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో న్యూ డిప్యూటీ హై కమిషనర్ ఆంధ్రప్రదేశ్ వారి బృందం కలిసి స్మార్ట్ సిటీస్ పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీస్ పనులలో భాగంగా నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బ్రిటిష్ హై కమిషనర్ వారికి కమిషనర్ వివరించారు. నగరంలో పలు స్కూళ్ళు, పార్కులు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు, రోడ్లు, స్మార్ట్ స్ట్రీట్ల అభివృద్ధి తదితర అంశాలను కమిషనర్ వారికి వివరించారు. ప్రస్తుతం చేపడుతున్న పనులు దాదాపు 80శాతం పూర్తయ్యాయని ఇంకా పలు అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉందని కమిషనర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సమావేశం లో స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద పాల్గొన్నారు.

## ప్లాస్టిక్, వ్యర్ధ రహిత నగరంగా విశాఖను తీర్చిదిదేందుకు యువత ముందుకు రావాలి

### అదనపు కమీషనర్ డా.వి.సన్యాసిరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి7 ప్రభాతవార్త

నగర పరిశుభ్రతలో భాగంగా జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు ప్లాస్టిక్ నిర్మూలన కొరకు గీతం విశ్వా విద్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై జరిగిన కార్యక్రమంలో మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై యువతకు ప్రత్యేక దృక్పథం కలిగి ఉన్నారని, చాలా మందికి ప్లాస్టిక్ కాలుష్యం ఒక ప్రధాన పర్యావరణ సమస్య అయ్యిందని, వ్యర్థాలను తగ్గించడానికి, పర్యావరణన్ని రక్షించడానికి ప్లాస్టిక్ నిషేధా నికి మద్దతుగా వారి రోజు వారీ అలవాట్లలో మార్పులు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

# కొత్తవలస బిసి గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్



**కొత్తవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలో కొత్తవలస బిసి గర్ల్స్ హాస్టల్‌లో 24 మంది విద్యార్థినులకు మంగళవారం ఉదయం అల్పాహారంగా బెల్లం చెక్కి, పులిహోర తిన్న తరువాత ఫుడ్ పాయిజన్ జరిగి వాంతులు చేసు కోవడంతో, కొందరు స్కూల్‌కు వెళుతున్న మార్గ మధ్యలో తల తిరిగి సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. బీసీగర్ల్స్ హాస్టల్ సిబ్బంది వెంటనే విద్యార్థినిలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు తీసుకొనివెళ్ళడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న ఎస్.కోట నియోజవర్గ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్ కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీలైతే విద్యార్థినులకు మెరుగైన చికిత్స కోసం వేరొక ఆసుపత్రికు తరలించాలని వైద్యులకు సూచించారు. ఇందులో ఏడుగురు విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురవడంతో వారిని వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం ముగ్గురు విద్యార్థినులను శృంగవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు, నలుగురు విద్యార్థినులను పెందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు అంబులెన్సు ద్వారా తరలించడం జరిగింది. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి అవాంఛమైన చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా ఎం.ఈ.ఓ, స్కూల్ హెచ్.ఎం, హాస్టల్ వార్డెన్‌లను కోరడం జరిగింది. అదేవిధంగా విద్యార్థినులకు మెరుగైన చికిత్స, ఆరోగ్యం కలిపించాలని వైద్యులను కోరారు. బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులకు గతంలో చంద్రబాబు ప్రభుత్వం హయాంలో చేసినట్లుగా కాస్మొటిక్ ఛార్జీల ధరలు పెంచడంగానీ, నాణ్యమైన ఆహారం గానీ, సకాలంలో పిల్లలకు పాఠ్యపుస్తకాలు గానీ వంటివి ఏవీ కూడా ఈ వైసీపీ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమములో టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, అయ్యారక సాధికార సమితి డైరెక్టర్ పెదిరెడ్ల వీరపాత్రుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట రత్నాజీ, తెలుగుయువత చిన్నా, దన్నిన శ్రీను, సోంపురం గోర్రుపాటు ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను ప్రోత్సహించేవారితో దూరంగా ఉండాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలోని ఆరికతోట గ్రామంలో మంగళవారం సిఐ తిరుమలరావు, ఎస్ఐ సురేంద్రనాయుడు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలో మధ్యవర్తులు అనే రూపంతో కక్షలు, నేరాలు ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం. ఇవి పురస్కరించుకుని గ్రామంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, ఆడపడుచుల వివక్షత చూపడం, చిన్న చిన్న భూమి తగాదాలు, తలెత్తకుండా అందరూ జాగ్రత్త వహించాలని అవగాహన కల్పించారు. నేర పరిస్థితులు అనేవి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. నేరాలను ప్రోత్సహించే వారిని అందరూ కలిసి బహు దూరంగా ఉంచాలని, మంచి వాతావరణం తేవాలని సిఐ తిరుమలరావు, ఎస్ఐ సురేంద్రనాయుడు అన్నారు.

# డంపింగ్ యార్డ్ అభివృద్ధికి పలు సూచనలు

## – మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు



**సాలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ శంకరరావు సమక్షంలో మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ (విశాఖపట్నం) జి.నాగరాజు పరిశీలించారు. అందులో భాగంగా మున్సిపల్ రిసోర్స్ పార్కును సందర్శించి స్వచ్ఛంద కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తడి చెత్త కుండీలలో తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియను పొడిచేత్త ను వేరు చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని పరిశీలించి పట్టణ పరిధిలో గల ప్రతి ఇంటి నుండి వంద శాతం సోర్స్ సిగ్రిగేషన్ ఇంటింటి చెత్త సేకరణ జరగాలని అలాగే డంపింగ్ యార్డ్ లో తీసుకోవల సి న జాగ్రత్తలు సూచనలన చేసారు. ఇందులో ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలకు హెల్త్ ఇన్స్పెక్టర్ రాజీవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులందరూ ఇకెవైసీ చేయించుకోవాలి




**పార్వతీపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జిల్లాలో రైతులు అందరూ ఇకెవైసీ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. పి.ఎం.కిసాన్, వై.ఎస్.ఆర్.రైతుభరోసా, ఇతర ప్రభుత్వ పథకాలు పొందుటకు రైతులందరూ తప్పనిసరిగా ఇకెవైసీ చేయించుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులతో మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ శాఖలైన ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖలలో అమలవుతున్న పథకాల పురోగతిని కలెక్టరు సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు పి.ఎం.కిసాన్, రైతు భరోసా, ఇతర సంక్షేమ పథకాలు పొందుటకు ఇకెవైసీ తప్పని సరిగా చేయించాలని, లేనిచో వారు పథకాలు పొందుటకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉండ వచ్చని తెలిపారు. ప్రతి రైతు సచివాలయంలో గల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఇకెవైసీ చేయించుకోవాలన్నారు. మార్చి మొదటి వారం నుండి రైతు భరోసా కేంద్రాలలో కస్టమర్ హైరింగ్ సెంటర్లు పనిచేయుటకు ఏర్పాట్లు చేయాలని, కస్టమర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయుటకు సంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. మొదటి విడతగా జిల్లాలో 142 సెంటర్లకు బ్యాంకు అకౌంట్లు తెరచి, రుణం మంజూరు చేయాలని, మార్చి మొదటి వారం నాటికి పరికరాలు తెప్పించాలన్నారు. రబీ పంటకు సంబంధించి ఇ-పంట నమోదు పూర్తిచేయాలని, వి.ఆర్.ఓ. వి.ఎ.ఎ.లచే ధృవీకరణ చేయాలన్నారు. రైతుభరోసా కేంద్రాల పనితీరును క్రోడీకరించడా నికి ఏర్పాటుచేసిన వై.ఎస్.ఆర్.యాప్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్, కౌలు రైతులకు పంట రుణాలు మంజూరులో దృష్టి సారించాలని ఆదేశించారు. మత్స్యశాఖకు సంబంధించి జనవరి నెలకు 68 యూనిట్లు లక్ష్యం కాగా 42 యూనిట్లకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన యూనిట్లకు కూడా వెంటనే రుణం మంజూరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సంక్షేమ పథకాలన్నీ చారిత్రాత్మకమైనవే

## – ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం చారిత్రాత్మక మైనదేనని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిద లోని తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని పథకాలను రూపకల్పన చేసి అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి ఆర్థిక స్థాయిలను పెంచారని అన్నారు. మూడు రోజుల క్రితం ప్రారంభించిన జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ప్రతిష్టాత్మకమైనదని అన్నారు. ఈ పదకంలో లక్షలాది రూపాయిల నిధులను పార్టీలకు, వర్గాలకు అతీతంగా మంజూరుచేశారని అన్నారు. ఈ ఘనత సిఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అన్నారు. జగనన్న విద్యాదీవెన పదకం కింద తెలుగుదేశం పార్టీ నేత కుమార్తె కూడా లబ్దిపొందిందని దీన్ని బట్టి పార్టీలకు అతీతంగా పథకాలు అమలు అవుతున్న విషయాన్ని స్పష్టమవుతున్నదని డాక్టర్ సురేష్‌బాబు వివరించారు. జగన్‌మోహనరెడ్డి దూరదృష్టితో పాలన సాగిస్తున్నారని అన్నారు. నవరత్నాలు గొప్ప పదకాలని అన్నారు. ఒకే ఇంటిలో మూడు, నాలుగు పథకాల లబ్దిదారులు ఉన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న పథకాలు దేశంలో మిగిలిన రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో జగన్ చేపట్టిన పాదయాత్రకు, ప్రస్తుతం కొనసాగుతున్న టిడిపి నేత నారా లోకేష్ పాదయాత్రకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని ఆయన అన్నారు. జగన్ పాదయాత్రలో వేలాది మంది పాల్గొంటే, లోకేష్ పాదయాత్రలో కనీసం వంద మంది కూడా పాల్గొనడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో జగన్‌మోహనరెడ్డి మరిన్ని పథకాలు అమలు చేయనున్నారని సురేష్‌బాబు అన్నారు. ప్రజలు జగన్‌ను బలపరిచి మళ్లీ సిఎంగా జగన్‌కు మద్దతు నివ్వాలని ఆయన సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి : టీడీపీ



**చీపురుపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేయడం దారుణమని విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పూర్తిగా చేయకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేయడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని ప్రభుత్వం ప్రకటనలివ్వడం తప్పా ఆచరణ మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. పండించిన పంటను ఇటు భద్రపరచలేక, అటు దళారులకు అమ్మలేక రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావని ఆవేదన వ్యక్తంచేశారు. వైసిపి ప్రభుత్వం రైతుల వద్ద నుండి ఇప్పటికీ పూర్తిస్థాయిలో దాన్యం కొనుగోలు చేయలేదని, రైతులు కష్టపడి పండించిన పంటను నష్టపోవాల్సి వస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు పైల బలరాం, సారేపాక సురేష్, మహంతి రమణ మూర్తి, రాయపురెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లించాలి : మున్సిపల్ ఆర్‌డి



**బొబ్బిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఆస్తి పన్ను చెల్లించాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు వెల్లడించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాయానికి విచ్చేసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రీజనల్ పరిధిలో 12వేల76 కోట్లు డిమాండు .ఉందని జిఎంసిదే 1161 కోట్లు ఉందన్నారు. యలమంచిలి 52 శాతం 287కోట్లు క్రింది 364 కోట్లు రీజనల్ పరిదిలో చేయాలని అన్నారు.విజయనగరం 66కోట్లు డిమాండు కాగా 30.61 కోట్లు వస్లూళ్ళు అయ్యాయన్నారు. బొబ్బిలి 4.75 కోట్లు డిమాండ్ కాగా 2.44 వసూళ్ళు జరిగిందని అన్నారు.నెలిమర్ల 4.08 కోట్లు కాగా 0.99 వలూళ్ళు అయింది అన్నారు. రాజాం 2.37 కోట్లు డిమయాండు కాగా 1.34 వస్లూళ్ళు అయింది. విజయనగరం 22శాతం, బొబ్బిలి 23శాతం నెలిమర్ల 51శాతం వసూలు అయిందని అన్నారు. రోడ్లు రిపేర్లు చేయాలని టెండర్లు కూడా పివడం జరుగుతుందని అన్నారు. ఇదంతా జనరల్ ఫండు నుంచి చేపట్టాలని అన్నారు . బొబ్బిలిలో 24 ప్యాచ్‌వర్కులు చేపట్టాలని అన్నారు. రిపేర్లు కౌన్సిల్ ఆమెదం 3428 పనులు జరిగిందని దానిని తెంటర్లు పిలిచి చేపడతామని అన్నారు. వాటర్ బిల్లు 94 కోట్లు డిమాండ్ ఉండగా 23 కోట్లు వస్యూఅయిందని అన్నారు. వీటిని మార్చి నాటికి శత శాతం పూర్తి చేయాలని అన్నారు. వీటిపై ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమీనర్ ఎస్.శ్రీనివాసరావు ఉన్నారు.

# క్షయ రోగులకు ఉచితంగా సరుకులు పంపిణీ



**విజయనగరం రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** విజయనగరం మండలం రాకోడు పిహెచ్‌సి పరిధిలో క్షయ రోగులకు సరిపడే సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. అరవిందోఫార్మా ఫార్మా ఫౌండే షన్ (హైదరాబాదు) క్షయ రోగులను దత్తత తీసుకోని వారికి ప్రతీనెల సరిపడా గ్రాసం (పప్పులు,నూనె,వేరు సెనగ పప్పులు,సోడి పిండి,బెల్లం,కర్జూరం,బూస్ట్) సరఫరా చేస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం జిల్లా క్షయనివారణ , ఎయిడ్స్, లెప్రసీ నివారణ అధికారి రామేశ్వరి ప్రభు, పిహెచ్ సి వైద్యాధికారులు జగదీష్ ,శ్రావణి, సిహెచ్ ఓ మాణిక్యం, ఎంపిహెచ్‌ఓ రాజు, పిహెచ్‌ఎన్ రాముడమ్మ, సూపర్ వైజర్లు శ్రీరామమూర్తి, టి.బి.సూపర్ వైజర్లు పైడిరాజు, వీరాస్వామి, ఎఎన్ఎం, హెచ్‌వి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందనకు అధికారులు స్పందన



**కురుపాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కురుపాం ప్రధాన రహదారి ఇరువైపులా రోడ్లు భవనాలు శాఖకు సంబంధించి స్థలాన్ని గుర్తించేందుకు రోడ్లు భవనాల శాఖ అధికారులు రెవిన్యూశాఖ అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.నాగమోహన్ మాట్లాడుతూ కురుపాంనకు చెందిన వ్యక్తి స్పందనలో ఆర్ అండ్ బి స్థలాన్ని గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ని కోరారని దాని భాగంలోనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ సర్వేయర్‌తో ఆర్ అండ్ బి స్థలాన్ని గుర్తిస్తున్నట్లు తెలిపారు .39 కోట్లతో తోటపల్లి కురుపాం రహదారి వెడల్పు భాగంగా బీటీ రోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయని కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం జరుగుతుందని, అలాగే రహదారికి అవసరమైన స్థలాన్ని గుర్తించి రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కురుపాంలో దూళికేశ్వర ఆలయం నుంచి 14 కిలోమీటరు రాయి వరకు సి.సిరోడ్డు, కాలువలు నిర్మాణము జరుగుతుందని, రోడ్డు నిర్మాణానికి రోడ్డు మధ్య నుంచి 8 మీటర్ల రోడ్డు నిర్మాణానికి ఇరువైపుల అవసరమన్నారు. ఈ పనులు మార్చి నెలలో ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

# బాలికలను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రిలో కొత్తవలస బిసి హాస్టల్‌కు సంబంధించి చికిత్స పొందుతున్న నలుగురు బాలిక లను మంగళవారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు పరామర్శించారు. కొత్త వలసలో బీసీ హాస్టల్ కు సంబంధించి 24మంది బాలికలు ఉదయం అల్పాహారం తీసుకుని అనంతరం స్కూల్‌కు వెళుతుండగా మార్గమధ్యలో కొందరు బాలికలు ఒక్కసారిగా సొమ్మసిల్లి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానికులు వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఇందులో ఏడుగురు బాలికలకు మెరుగైన చికిత్స కోసం ముగ్గురుని పెందుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరో నలుగురును ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు బాలికలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితులను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్‌లో ఆహార నాణ్యతలపై నేరుగా బాలికలను అడిగి తెలుసుకున్నారు.అయితే బాలికలు ఆహారం తీసుకోవడం వలన అస్వస్థతకు గురికాలేదని ,మాములు పరిస్థితులు కారణంగా అస్వస్థతకు గురైయ్యారని వైద్యులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కడుబండి, రఘురాజులకు తెలిపారు. ప్రస్తుతం బాలికలు కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. అదేవిధంగా స్థానిక టీడీపీ నేతలు కూడా చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు.

# ధాన్యపు నిల్వలపై ప్రత్యేక అధికారి తనిఖీలు



**గజపతినగరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయగా, మిగిలిన ధాన్యం నిల్వలు ఏ మేరకు రైతులు వద్ద ఉన్నాయన్న దానిపై విశాఖపట్నం పౌరసరఫరాలశాఖ జోనల్ మేనేజర్ సుబ్బరాజు మంగళవారం మండలంలోని గంగచోళ్ళపెంట, కొనిశ, కొత్తబగ్గాం, శాలిపేట గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. మిగులు ధాన్యం కొనుగోలు విషయమై గజపతి నగరం, దత్తిరాజేరు మండలాలకు ప్రత్యేక అధికారి జోనల్ మేనేజర్ సుబ్బరాజు నియమితుల య్యారు. అందులో భాగంగానే రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు పొటోలు ద్వారా యాప్‌లో అప్లోడ్ చేసిన ధాన్యాన్ని రైతులు కళ్లాల్లోకెళ్ళి తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో పలు విషయాలపై ప్రశ్నించి సంతృప్తి చెందారు. మండలంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మొత్తం 5700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పొటోలు పెట్టి యాప్‌లో అప్లోడ్ చేయగా, 1496 మెట్రిక్ టన్నులు గత వారంలో ప్రొక్యూర్‌మెంటు అయినట్లు మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మి ప్రత్యేక అధికారి తెలిపారు. రైతుల వద్ద సుమారు నాలుగు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా అందుబాటులో ఉన్నట్లు ఆమె ప్రత్యేక అదికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉప తహశీల్దార్ రవిశంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కరిష్మా, బార్గవి, సౌజన్య, మస్తాన్, గ్రామ సర్పంచ్‌లు రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 08 ఫిబ్రవరి 2023

# ధాన్యం కొనుగోలులో సమస్యలు పరిష్కరించాలి

## – జనసేన నాయకుడు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల సక్రమంగా జరగడం లేదన్నారు. పండించిన పంటను అమ్ముకోలేక రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. లక్ష్యాలు పూర్తయ్యాయని, ట్రక్కు షీట్లు ఇవ్వకుండా రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండగ నుంచి సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాత్రీపగలూ కళ్లాల్లో కాపలా కాసుకోవాల్సి న దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి ఖర్చులు వచ్చే ఆస్కారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుంద న్నారు. ప్రభుత్వం ఇచ్చిన విత్తనంతోనే సాగు చేశారని, ఇప్పుడు ధాన్యం కొనుగోలుకు రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది కళ్లాల్లోనే ధాన్యం తూకం వేసి మిల్లర్ల వద్దకు చేర్చడంతో పాటు 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు వేస్తారని ముఖ్యమంత్రి చెప్పారని.. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా జరుగుతోందన్నారు. మిల్లర్లు రైతులకు సహకరించలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు గడువు పెట్టడం దారుణమన్నారు. రైతుల పక్షాన జనసేన పోరాటం చేస్తుందని, సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

# గృహసారథులు, కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రజా సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో గ్రామ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నగరం లోని సుజాత కన్వెన్షన్ హాల్లో వివిధ డివిజన్ల పార్టీ శ్రేణులు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ దేశం గర్వపడే విధంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లాల్సి న బాధ్యత వైసిపి శ్రేణులపై ఉందన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న అన్న నినాదంతో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న లబ్ధిదారులకు జగనన్న ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను వివరించాలని కోరారు. 2024లో గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పాలనతో ఒకవైపు, నియోజకవర్గస్థాయిలో కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న అభివృద్ధి మరోవైపు మొత్తంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షులు ఆసపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, జోనల్ ఇన్‌ఛార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తుగ్లక్ పాలన కొనసాగుతోంది



**వేపాడ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, తుగ్లక్ పాలన కొనసాగడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని శృంగవరపుకోట నియోజక వర్గం టిడిపి నాయకులు గొంప కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు వేపాడ మండలం ఆకుల సీతంపేట గ్రామంలో టిడిపి వేపాడ మండల అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మూడున్నర ఏళ్ల కాలంలో అభివృద్ధి శూన్యమని ప్రశ్నించిన ప్రజలు నాయకులను, వేధింపులకు గురి చేస్తూ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పాలనపై ప్రజల విసిగిపోయారని ఒక్క అవకాశం అంటూ నమ్మించి మోసం చేశారని విమర్శిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో బుద్ధి చెబుతామని ప్రజలంతా బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారని స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేశారని పోలవరం అమరావతి నిర్మాణాలను గాలికి వదిలేసారని ఆయన మండిపడ్డారు. ఎడాపెడా అప్పులు చేసి సంక్షేమ పథకాలను అందిస్తు న్నారు తప్ప కనీసం అభివృద్ధిపై దృష్టి సారించలేదని తద్వారా నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని అప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఓం మందిరం వార్షికోత్సవ వేడుకలు



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నగరంలోని సాయినాథ్ కాలనీలో భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వ ర్యంలో ఓం మందిరం 25వ వార్షికో త్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9వ తేదీ వరకు వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని భగవాన్ శ్రీసత్యసాయిసేవాసమితి కన్వీనర్ జి.సన్యాసి నాయుడు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీరోజూ పలు అధ్యాత్మిక, సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం ఉదయం ఓంకారం సుప్రభాత నగర సంకీర్తన పల్లకి సేవ కార్యక్రమలతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు శ్రీ సత్యసాయి ప్రశాంత పతాకావిష్కరణ, జ్యోతి ప్రజ్వలన, పూలమాల అలంకరణ కార్యక్రమాలను శ్రీసత్యసాయి సేవాసంస్థల జిల్లా కన్వీనర్ వి.వి.ఎస్.ఎస్.సునీల్‌కుమార్ రథో ప్రారంభించారు. కలియుగ వైకుంఠదైవం శ్రీ వెంకటేశ్వర కల్యాణోత్సవం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ వేడుకల్లో కె.కోటేశ్వరరావు, మదన్‌మోహన్, ప్రదీప్, అప్పలనాయుడు, కోరాడ రమణ, పైడి శ్రీనివాసరావు, లక్ష్మీకాంత్ తదితర సేవాదళ్ సభ్యులు సేవలను అందించారు.

# ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి



**పాచిపెంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలోని పాచిపెంట గురువు నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని పీహెచ్‌సీలు ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు నాయకులు కోరాడ మాట్లాడుతూ నిరంతరం చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఆశ వర్కర్లు జీతాలను పెంచాలని ఏఎన్ఎం ట్రైనింగ్ కు సీనియార్టీ ప్రకారం అర్హత కల్పించాలని సకాలంలో ప్రతినెల జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి పైసమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాలను సంబంధిత వైద్యాధికారు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆశాలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి రుణాలు పంపిణీ



**సాలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రతిభావంతులైన దివ్యాంగులకు ఎన్‌హెచ్‌ఎఫ్ డిఎస్ రుణాలు చెక్కులు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం రాజన్నదొర చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం రాజన్న దొర నివాసం వద్ద మ పార్వతీపురం మన్యం జిల్లా ది వ్యాంగుల సహాయ సంస్థ జిల్లా ఏడి ఎం.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎనిమిది మంది ప్రతిభవంతులైన దివ్యాంగులకు 22 లక్షల రూపాయలు చెక్కులను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిభవంతులైన దివ్యాంగులు ఈ రుణాలను వారి రంగాలలో ఉపయోగించుకొని అభివృద్ధి పథంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీడ్ డైరెక్టర్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరినోటా జగనన్న మాటే.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏప్రాంతానికి వెళ్లినా అందరి నోటా జగనన్న మాటే వినవస్తుందని మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద సచివాలయం కన్వీనర్లు, గృహసారధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ సాగిస్తున్న పరిపాలనా విధానం, అభివృద్ధి, సంక్షేమ పథకాలుకు సంబంధించి ప్రజల వద్దకు వెళ్లి నేరుగా నివేదించేలా ఈసచివాలయ కన్వీనర్లు, గృహసారధులను నియమించడం జరిగిందన్నారు. ప్రజల కష్టాలు, సమస్యలను ఇంకా తెలుసుకునేందుకు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా వీరిన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోని ఏరాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలును సీఎం జగన్ మన రాష్ట్రంలో అమలుచేసి ఈరోజు పేదలపాలిట పెన్నిధిగా నిలిచేరన్నారు. గడపగడపకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో సీఎం జగన్ కు ప్రజల నుంచి మంచి మద్దతు వస్తుందని సీఎంగా మరోసారి జగనన్నే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరకీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు అధికారంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే తప్పా పథకాలు అందేవికాదన్నారు. ఈరోజు పైసా అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలకు డబ్బులు జమచేస్తున్న సీఎం జగన్ ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా విశ్వాసంతో ఉన్నారన్నారు. అలాగే కన్వీనర్లు, గృహసారధులు వైసీపీ ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా పూర్తి విశ్వాసంతో పనిచేయాలని తెలిపారు. ఏదిఏమైనా రాష్ట్ర ప్రజలు మల్లి సీఎం జగనన్నే కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ పార్టీ ఎన్నికల పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలన చూసి ప్రతిపక్షాలకు చెమటలు పడుతున్నాయని, టీడీపీపార్టీ ఎన్ని దొంగ యాత్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో 175/175 సీట్లు సాదించాలనే కృతనిశ్చయంతో సీఎం జగన్ ఉన్నారని అందుకు సమీష్టిగా కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం గృహ సారధులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడరాంబాబు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఏఎంసి డైరెక్టర్ పార్వతి, వైస్ సర్పంచ్ మోపాడ కుమార్, ఎస్.కోట పట్టణ వైసీపీ అధ్యక్షుడు రెహమాన్, వైసీపీ నేతలు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### ఫుడ్ పాయిజన్‌కి గురైన విద్యార్థులకు

## మెరుగైన వైద్యం అందించాలి : ఎస్ఎఫ్ఐ



**కొత్తవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న బీసీ ప్రీ మెట్రిక్ అమ్మాయిల హాస్టల్‌లో ఫుడ్‌పాయిజన్ జరిగిన విద్యార్థులను ఆసుపత్రిలో ఎస్ఎఫ్ఐ నాయకులు పర్యటించి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో వార్డెన్ అలసత్వం ఉందన్నారు. విద్యార్థులకి ముందు రోజు వండిన అన్నంని మరుసట ి రోజుకి పెట్టడం వలన విద్యార్థులు ఇబ్బందులుకి గురతున్నారని అన్నారు. ఉదయం టిఫిన్ పులిహోర తినేసిన తర్వాత స్కూల్ కి వెళ్తున్న నేపధ్యంలో విద్యార్థులు మార్గం మధ్యలో వాంతులు, కడుపునొప్పితో బాధపడి అస్వస్థతకు గురయ్యారని దీనికి కారణం, పూర్తి భాద్యత హాస్టల్ వార్డెన్ దేనని మండిపడ్డారు. అదేవిధంగా హాస్టల్‌లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో వార్డెన్ లోపంలో ఉన్నారన్నారు. హాస్టల్, పక్క హాస్టల్‌కి మధ్యలో ఉన్న నూతిలో చెత్త పడేయడంతో విద్యార్థులకు రకరకాల జబ్బులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం అందించాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టల్స్‌లో అధికారులు తనిఖీలు చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తక్షణమే హాస్టల్‌లో మౌలిక సదుపాయలు కల్పించి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, వెంటనే బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని ధర్నా చేశారు. లేనిపక్షాన జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను ఐక్యంగా పోరాడుతామన్నారు.

## జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు దుర్గాప్రసాద్ ఎంపిక



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో ఈ నెల 18,19 తేదీల్లో జరగునున్న జాతీయ స్థాయి సీనియర్స్ త్రోబాల్ పోటీలకు నెల్లిమర్లలోని శ్రీచక్ర జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.దుర్గాప్రసాద్ ఎంపికయ్యారని ఆ కళాశాల కరస్పాండెంట్ రవి కుమార్, ప్రిన్సిపాల్ పతివాడ శంకరరావు చెప్పారు. విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో దుర్గాప్రసాద్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వారు తెలిపారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్‌ను రవికుమార్, పతివాడ శంకరరావులతో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## వాసవీక్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**పార్వతీపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** యిందు పూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పి మహేష్ అధ్యక్షతన నారాయణ రాజేష్ పార్వతీపురం వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ యిందు పూరు గున్నేస్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రియతమా ముఖ్యమంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు పార్వతీపురం రాజకీయంలో మొట్టమొదటిగా ఆర్యవైశ్యులకు మున్సిపాలిటీలో స్థానం కల్పించడం జరిగింది రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యేని గెలిపించుకోవాలని ఐక్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**సంతకవిటి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలో మంగళవారం రోజు జడ్పీ హైస్కూల్ సంతకటిలో ఎంపీడీఓ రఘునాథ ఆచారి హైస్కూల్ తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల పిల్లలకు భోజనం సరిపడినంత పెడుతున్నారా లేదా అని పరిశీలించడం జరిగింది మెనూ ప్రకారమే ఉండాలని చెప్పారు అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు ఆధర్ డ్రైవ్ పెట్టడం జరిగింది పిల్లలందరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని చెప్పడం జరిగింది 10 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా బయోమెట్రిక్‌తో సహా ఆధార్ అప్డేట్ అయి ఉండాలని ఆయన సూచించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### – మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి మాస్టర్‌ను గెలిపించాలని మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి మేధావులు చట్టసభలకు వెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ అతనికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీతాల కోసం మున్సిపల్ ఉద్యోగుల ఎదురుచూపులు

**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లాలోని మున్సిపల్ ఉద్యోగులు జనవరి నెల జీతాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నెల 7వ తేదీ గడచినా ఇంతవరకు జీతాలు జమ కాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. విజయనగరం నగరపాలక సంస్థతో పాటు బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగరపంచాయతీ ఉద్యోగులు జీతాలు ఎప్పుడు వస్తాయోనని ఆశతో ఉన్నారు. వీరితోపాటు ప్రధానంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా వేతనాలు చెల్లింపు వ్యవహారంలో ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రతీ నెల 1,2 తేదీల్లో జీతాలు విడుదల అయ్యేవి. అయితే రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత గత కొద్ది నెలల నుంచి జీతాలు చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. దీంతో జీతాలు కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉద్యోగులకు దాపురించింది. జనవరి నెలకు సంబంధించిన జీతాలు ఇంతవరకు విడుదల కాకపోవడంతో ఇంటిఅద్దెలు, ఇతర రుణాలకు సంబంధించి అనేక ఇబ్బందులు పడవలసి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంపై గత కొద్ది నెలలుగా ఉద్యోగులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రతీ నెల జీతాలు కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి వస్తోందని వారు వాపోతున్నారు. జీతం ఎప్పుడు వస్తుందో, ఏ తేదీన వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని వారంటున్నారు. జీతాలు రాకపోవడంతో తమ దైనందన కార్యక్రమాలకు సంబంధించిన అవసరాలను తీర్చుకునేందుకు అష్టకష్టాలు పడవలసి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల చెల్లింపు కంటే సంక్షేమ పథకాలు, నగదు బదిలీ పథకాలకే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని వారు చెబుతున్నారు. అయితే తమ జీవన స్థితిగతుల గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ఇప్పటికే ఏపి చీఫ్ సెక్రటరీకి కె.ఎస్.జవహర్‌రెడ్డికి ఏపి ఎన్జీఓల సంఘం విజ్ఞప్తి చేసింది. ఇప్పటి వరకు వేతనాలు ఉద్యోగుల ఖాతాల్లో జమ కాలేదని వారు చీఫ్‌సెక్రటరీ దృష్టికి తీసుకెళ్ళారు. ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు విడుదల కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు వివరించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం జయప్రదం చేయండి



**గుర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నేడు గుర్లలో జరగబోవు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయాలని పలాస నియోజకవర్గం పరిశీలకుడు కె.వి సూర్య నారాయణరాజు పిలుపు నిచ్చారు. మంగళవారం గుర్లలో కార్యకర్తలు, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లాపరిషత్ చైర్మన్ చిన్న శ్రీను పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పులిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు ప్రమీల, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు , పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారు నాయుడుగారు, గ్రామ సర్పంచ్ ప్రసాద్ ఎంపీటీసీ సభ్యులు సీతారాం, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో ముద్దాయికి జీవితఖైదు

**కురుపాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది జనవరి ఒకటిన జరిగిన అత్యాచారం కేసులో ముద్దాయికి యవజీవజైలు శిక్ష,,20వేల రూపాయలు జరిమానా విధిస్తూ.విజయనగరం ఎస్సీ, ఎస్టీ కోర్టు అండ్ ఇన్చార్జ్ స్పెషల్ ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ జడ్జి షేక్ సికిందర్ భాషా మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది జనవరి ఒకటి న కురుపాం సమీపంలో ఇద్దరు గిరిజన బాలికలపై చిన్నమేరంగి గ్రామానికి చెందిన వెలగడ రాంబాబు అత్యాచారం చేసారు. బాధితులు పిర్యాదు మేరకు కురుపాం పోలీసులు, ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ టివి తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. పలు సెక్షన్ లతో కేసు పెట్టడం అప్పట్లో జరిగింది. మంగళవారం సెక్షన్ 376 ఐ.పి.సి అండ్ సెక్షన్ 4 ఆఫ్ ఫోక్సో ఏక్ట్ లో జీవిత ఖైదుగా, రూ.20,000లు జరిమానా విధిస్తూ, విజయనగరం ఎస్సీ, ఎస్టీ కోర్టు అండ్ ఇన్చార్జ్ స్పెషల్ ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ జడ్జి షేక్ సికిందర్ భాషా మంగళవారం తీర్పు చెప్పారు.. ఈ కేసులో బాధితులకు ఒక్కొక్కరికి రూ.5,00,000లు చొప్పున ఇద్దరికి రూ.10,00,000లు నష్టపరిహారం అందించాల్సిందిగా తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. శంకరరావు ప్రభుత్వం తరపున కేసును వాదించారు. ఈ కేసును అప్పటి సిఐ టి.వి. తిరుపతిరావు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేశారు.

## రైస్ మిల్లరుపై చర్య తీసుకోండి!



**గరివిడి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కోనూరు శ్రీరామ తులసి రైస్‌మిల్లు యజమాని, మాజీ ప్రాదేశిక సభ్యుడు మీసాల సూర్యనారాయణ అకృత్యాలు, అవినీతిపై జిల్లా ఎస్పీకి ఆ గ్రామ సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు, గ్రామ బాధితులు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. కోనూరులో ధాన్యం అమ్మే రైతులకు డబ్బులు చెల్లించపోవడం, తూనికల్లో లోపాలు, భూ అక్రమాలకు పాల్పడటం, దౌర్జన్యం చేయడం వంటి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాపంపిణీలో బియ్యం కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసి సూర్యనారాయణ అమ్మకాలు చేస్తున్నారని వారు ఫిర్యాదులో ఆరోపించారు. రైసుమిల్లు యజమాని, అవినీతి అక్రమాలు భూదందా దౌర్జన్యాలపై తక్షణ దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శ్రీరాములునాయుడు, కె.నాగేశ్వరరావు, కె.రామునాయుడు, ముద్దాడ సూర్యనారాయణ, నక్కాన సామాలి, మజ్జి రమణ, మీసాల వరహాలు తదితరులు కోరారు.

## 73 వేలకు సంగమేశ్వరుని లడ్డు వేలం



**వంగర, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** దేశంలో పేరెన్నికగన్న దేవాలయాల్లో సంగాం సంగమేశ్వర దేవాలయం ఒకటని చెప్పక తప్పదు. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం సంగమేశ్వర స్వామివారి దేవాలయం ఆవరణలో జరిగిన స్వామి వారి లడ్డు ప్రసాదం పాటను బోను అప్పలనాయుడు 73 వేల రూపాయలకి దక్కించుకున్నారు. మంగళవారం ఈ లడ్డుప్రసాదం వేలం పాటను నిర్వహించారు. సంగమేశ్వర ఆలయ ఇవో శ్యామలరావు, ఆలయ చైర్మన్ బోను ఆనందరావు సమక్షంలో లడ్డుప్రసాదం వేలం జరిగింది. అయితే ఈ వేలం పాటలో బోను అప్పల నాయుడు అధిక ధర 73 వేల రూపాయలకు పాటపాడి లడ్డుప్రసాదం పాటను దక్కించుకున్నారని ఆలయ ఇవో శ్యామలరావు తెలియజేశారు. దీంతో లడ్డు వేలం పాటను అప్పల నాయుడు దక్కించుకున్నారు. ఈ నెల 18 నుండి,24 వరకూ జరిగే జాతరఉత్సవాల్లో భక్తులకు ఈయన లడ్డు ప్రసాదాన్ని విక్రయిస్తారు. టటవిక్రయించుటకు జరిగిన వేలం పాటలో బోను అప్పలనాయుడు విక్రయించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పొన్నాడ శ్యామలరావు మాధవ రావు, చైర్మన్ బోను ఆనందరావు, ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతి రావు, గ్రామపెద్దలు డాక్టర్ ముత్యలరావు, కృష్ణ, సూర్య నారాయణ, ఎర్రంనాయుడు, అర్చకులు పాల్గొన్నారు.

## పార్వతీపురం జిల్లాలో ఏనుగుల దాడిలో ట్రాకర్ మృతి





**పార్వతీపురం (ప్రభాత వార్త) :** పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రజలు ఏనుగుల భయంతో బెంబేలెత్తి పోతున్నారు. ఒక ఏనుగు కాదు.. రెండు ఏనుగులు కాదు.. ఏకంగా ఏనుగుల గుంపుల సంచారంతో గజగజ వణికి పోతున్నారు. దీంతో వీటి నుంచి ప్రజలను కాపాడటానికి ట్రాకర్ల బృందం బరిలోకి దిగుతోంది. తాజాగా ఏనుగుల గుంపు జనవాసంలోకి రాగా.. వాటిని తరిమికొట్టేందుకు ట్రాకర్ల బృందం సిద్ధమైంది. ఈ క్రమంలో ఏనుగులు వారి పైకి దూసుకురావటంతో.. వాటి దాడికి ఓ ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. ఇంతకీ ఏమైందంటే.. పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల దాడిలో లక్ష్మీ నారాయణ అనే ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రాత్రి వేళ పసుకిడి గ్రామ సమీపంలో జరిగింది ఈ ఘటన. సోమవారం సాయంత్రం పసుపుడి గ్రామానికి సమీపంలోకి ఏనుగులు గుంపు వస్తోందని ట్రాకర్ల బృందానికి సమాచారం అందింది. సమాచారం రావటంతో ట్రాకర్ల బృందం అక్కడికి చేరుకుంది. ఏనుగుల గుంపును గ్రామం నుంచి దూరంగా తరిమి కొట్టేందుకు ట్రాకర్ల బృందం ప్రయత్నించింది. దీంతో ఏనుగుల గుంపు ట్రాకర్ల బృందం వైపు దూసుకొచ్చింది. ఏనుగులు దూసుకురావటం గమనించిన ట్రాకర్లు ఏనుగుల నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఆ ప్రాంతంలో పత్తి పంటలు ఉండటంతో పరుగెత్తడం ట్రాకర్లకు కష్టమైంది. పత్తి మొక్కలు వారి కాళ్లకు అడ్డు తగిలాయి. పత్తి చేనులో లక్ష్మీనారాయణ వేగంగా పరుగెత్తలేక కింద పడిపోయారు. వెంటనే అతనిని ఏనుగుల గుంపులోని ఓ ఏనుగు తొక్కింది. దీంతో అక్కడికక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ రేంజ్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల సంచారంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మృతుడు లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సవర తిడ్డిమి గ్రామం. ఇతను అటవీ శాఖలో పొరుగు సేవల ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడను కున్న కుమారుడు మరణించటంతో అతని తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు.

## అభివృద్ధి జాడే లేని వైసీపీ ప్రభుత్వ పాలన

### టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జున విమర్శ



**గరివిడి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జాడ లేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. మండలంలోని తాటిగూడ, గెడ్డపువలస గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి నాగార్జున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి నాగార్జున వీధుల్లో తిరిగి ప్రజలతో మాట్టాడారు. వైసిపి ప్రభుత్వ పాలనా తీరుపై ప్రజలనుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత లోపించిందని, కాలువలు నిర్మించడం లేదని విమర్శించారు. గుంతలతో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే పున: ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు పైల బలరాం, సారేపాక సురేష్‌బాబు, మహంతి రమణమూర్తి, వెంపడాపు రమణమూర్తి, శనపతి సన్యాసినాయుడు, గంట్యాడ పైడినాయుడు, సంతోష్, కుమరాపు రమణ, తుమ్మగంటి గోవింద తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వీరఘట్టం విద్యార్థులు





**వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జేఈఈ మెయిన్స్‌లో మంగళవారం వెలువడిన ఫలితాల్లో వీరఘట్టం విద్యార్థులు తమ సత్తాను చాటారు. వారణాశి శ్రీనివాసరావు, శ్రీదేవి కుమారుడు వారణాశి దినేష్ 99.96 శాతం మార్కులతో తన ప్రతిభను కనబర్చాడు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు పార్వతీపురం సురేష్ స్కూల్‌లోను 6 నుంచి ఇంటర్ వరకు గుంటూరులోని భాష్యం విద్యా సంస్థలో విద్యనభ్యసించాడు. అలాగే వద్దాది రవిరామ్ వసుదారాణి కుమారుడు వద్దాది శ్రీసూర్యగుణవంత్ 99.14 శాతం మార్కులతో ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. ఒకటి నుంచి 6వ తరగతి వరకు రాజాం డిఏవి పాఠశాలలోను, 7నుంచి ఇంటర్ వరకు వైజాగ్ శశి విద్యా సంస్థలోనూ విద్యనభ్యసించాడు. ఇంతటి ఘనత సాధించి వీరఘట్టానికి వన్నె తెచ్చిన ఇద్దరి విద్యార్థులను ఈ ప్రాంత ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

## గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**గుర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలో గూడెం గ్రామంలో మంగళవారం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందనలభించింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు ప్రాం భించారు. ఈ వైద్య శిబిరం నెల్లిమర్ల మిమ్స్, విజయనగరం తిరుమల ఆసుపత్రి సయుక్తంగా నిర్వహించారు. సుమారు రెండు వందల మంది రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన కంటి రోగులకు ఉచితంగా మిమ్స్‌లో ఆపరేషన్‌కు పంపించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి వత్తాసుగా ఉన్న సమగ్ర శిక్ష ఏపిసిని సస్పెండ్ చేయాలి

### సిపిఎం నేత తమ్మినేని సూర్యనారాయణ



**విజయనగరం (ప్రభాత వార్త) :** అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వత్తాసు పలుకుతూ అధికారిగా ఉన్న సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి స్వామినాయుడుని సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎల్‌బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ... ఆదివారం అధికార వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఓట్లు వేయాలని జెడ్పీ సమావేశ మందిరంలో కెజిబివి ఉద్యోగులతో సమావేశం పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి, ఇలాంటి చర్యలు సరికాదన్నారు. అధికార పార్టీ మీద అభిమానం ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి పని చేయాలన్నారు. ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలు మానుకోవాలన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఎపిసిని సస్పెండ్ చేయాలని సూర్యనారాయణ మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

## శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక దృష్టిపెట్టాలి



**వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** శిశుమరణాలు జరగకుండా ఆశా వర్కర్లు ప్రత్యేక దృష్టి కనబర్చాలని వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఆశా వర్కర్లే ప్రధాన పాత్రను పోషించాలని అన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించాలని ఆయా కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. రోగాల బారిన పడి ఉంటే తక్షణమే ఎఎన్ఎంల ద్వారా స్థానిక పిహెచ్‌సికి సమాచారాన్ని అందించాలన్నారు. గర్భవతులు, బాలింతల పట్ల ప్రత్యేక దృష్టి కనబర్చాలన్నారు. వారికి సరైన పౌష్టికాహారాన్ని తీసుకుంటే వచ్చే లాభాలను వివరించాలన్నారు. గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవించే విధంగా చూడాలన్నారు. వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. రోగాలు లేని మండలంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని చెబుతూ యాప్ గురించి వారికి ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఓ జనార్ధనరావు, హెచ్.వి. ఓ.శాంతికుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్ ఎన్.పార్వతి, ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా 'రైటర్ పద్మభూషణ్' ప్రదర్శన

## -దిస్వీట్ సర్‌ప్రైజ్ ఈవెంట్‌లో యూనిట్

మహిళలకు రైటర్ పద్మభూషణ్ గౌరవంతో ఇచ్చే కానుకను యూనిట్ ప్రకటించింది.. బుధవారం తెలుగు రాష్ట్రాల్లోని 39 థియేటర్లలో ఈచిత్రాన్ని మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. వివరాలిలా ఉన్నాయి.. టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్బమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్ నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించారు.. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు,. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు.




ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈచిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. తాజాగా యూనిట్ ది స్వీట్ సర్‌ప్రైజ్ పేరిట మీడియాతో మాట్లాడింది. నిర్మాత శరత్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదైన తర్వాత ఓ మంచి ఆలోచన వచ్చిందన్నారు. ఈ ఆలోచన ఎవరి ద్వారా జనాల్లోకి వెళ్లాలి అని ఆలోచించినపుడు తెలుగ రాష్ట్రాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో గౌరవించి, ఆదరించే సుమ గారి ద్వారా ఈ ఆలోచన చెప్పటం మంచిది అని భావించామన్నారు. సుమగారు అందరికీ తెలుసని, మేం పిలవగానే వచ్చిన సుమగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రం చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. ఇది ఫ్యామిఎలీస్ అందరూ కలిసి చూసేసినిమా అన్నారు. మొదటి నుంచి మేం ఇదే చెబుతున్నామని అన్నారు. చాలా అద్భుతంగా స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలు చాలా గొప్పగా స్ఫూర్తిపొందుతున్నారని అన్నారు. చాలామంది ఫ్యామిలీతో వస్తున్నారని చెప్పారు. సినిమా చూసిన తర్వాత థియేటర్‌లో మా మా అమ్మగారు నన్ను గట్టిగా హత్తుకున్న క్షణం నా జీవితంలో బెస్ట్ మూమెంట్ అన్నారు. ఇంతలా ఆకట్టుకుంటోందన్నారు. బుధవారం ఇరు తెలుగు రాష్ట్రాలతో దాదాపు 39 థియేటర్లలో నాలుగు షోలను మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామన్నారు.చాలా గౌరవంగా ప్రేమతో ఇన్వాల్వ్ చేస్తున్నామని తెలిపారు. మహి ళలు తప్పకుండా చూడాల్సి న సినిమా అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, బుధవారం మహిళలం దరికీ ఉచితంగా ఈచిత్రాన్ని చూపిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో అనురాగ్, షణ్ముఖ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# 'దేశం కోసం' రిలీజ్ డేట్

రవీంద్ర గోపాల దర్శకత్వంలో ఆయనే హీరోగా నటించిన చిత్రం దేశం కోసం.. ఈచిత్రం ఆడియో విడుదలై మంచి స్పందన అందుకుంది. ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు అన్ని పూర్తి చేసుకని ఈనెల 10న విడుదలకు సిద్ధమైంది., రవీంద్ర గోపాల్ ఈసినిమాలో ఏకంగా 14 మంది స్వాతంత్ర్య యోధుల పాత్రలు చేశారు. ఎంతో నమ్మకం ఉంటే కానీ ఇదిసాధ్యం కాదన్నారు.



ఈసినిమా తన కోసం కాదని, దేశం కోసం చేసిన సినిమా అన్నారు. నేటి తరానికి గాంధీ, భగత్‌సింగ్ అంటే ఎవరో తెలియని పరిస్థితి అన్నారు. కాబట్టే ఇలాంటి సినిమాలు వస్తే ఎంతో మంది త్యాగఫలం మన స్వాతంత్ర్యం అనే విషయం తెలియజేయటం ఈచిత్ర కథాంశమన్నారు. ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగిన మీడియా సమావేశంలో యూనిట్ సభ్యులు మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు.



సబ్‌టైటిల్స్ కూడ చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ఈ టైటిల్ దాసరి నారాయణరావు కోసం నేను రిజిస్టర్ చేయించి టైటిల్ కానీ, రవీంద్రబాబుగారు ఫోన్‌చేసి అడిగారన్నారు. ఈచిత్రం బయటకు రావటానికి ఎంతో ఇబ్బంది పడ్డారో తెలుసన్నారు. 14 క్యారెక్టర్లు ఒక వ్యక్తి చేయటం అంటే టెన్షన్ మామూలుగా ఉండదన్నారు. ఈనెల 10న విడుదల అవుతోందన్నారు. దేశంమీద ప్రేమ మీకు ఉంటే ఈచిత్రం తప్పకుండా చూడాలన్నారు. ఈమూవీ మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో రామసత్యనారాయణ, సూర్యప్రకాష్,సంగీత దర్శకుడు , రాఘవేంద్ర, రవీంద్ర గోపాల్, డిస్ట్రిబ్యూటర్ శంకర్ తదితరులు మాట్లాడారు.

# 'శాకుంతలం' రిలీజ్ డేట్ వాయిదా



సాత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు , దేవ్ మోహన్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం శాకుంతలం.. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ పాన్‌ఇండియా మూవీగా తెరకెక్కుతోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడి పాత్రలో దేవ్ మోహన్ నటించారు.. తాజాగా చిత్రం విడుదలతేదీ వాయిదా పడింది.. ఇదే విషయాన్ని తాజాగా మేకర్స్ ప్రకటించారు.. ఈమేరకు మేకర్ ప్రకటన జారీ చేశారు.. రాబోయే రోజుల్లో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈసినిమాలో మోహన్‌బాబు దుర్వాసుడిగా నటిస్తున్నారు. అల్లు అర్జున్ కుమార్తె అర్హ భరతుడిగా కన్పించనుంది.. గుణటీం వర్క్స్ బ్యానర్‌పై దిల్ రాజు ప్రొడ క్షన్స్ బ్యానర్‌పై సంయుక్తంగా చిత్ర నిర్మాణం జరుపుకుంటోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# సిఎస్ఐ సనాతన్...రిలీజ్ డేట్

హీరో ఆదిసాయికుమార్ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం సిఎస్ఐ సనాతన్. మార్చి 10న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో చిత్రంపై అంచనాలు పెరిగాయి. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్య కేసును ఛేదించే వరకు రంగంలోకి దిగిన క్రైమ్‌సీన్ ఆఫీసర్‌గా ఆది సాయికుమార్ ఇంటెన్స్




పెర్ఫామెన్స్ తో గ్రిప్పింగ్ సన్నివేశాలు ఉండునున్నాయి. ఉత్కంఠభరితంగా సాగసున్న ఈచిత్రానికి శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు.,. మార్చి 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈసినిమాపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.



న్యూ ఫొటోలుక్ ప్రజ్ఞాజైశ్వాల్

# 'హెబ్బులి' గీతాలు విడుదల

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం,మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎస్.కృష్ణ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. కిచ్చసుదీప్ , అమలా పాల్ నటించారు..ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి ప్రశంసలు అందుకుంది. ఈచిత్రం బాక్సా ఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈచిత్రం తెలుగులో డబ్బింగ్ పనులు , సెన్సా ర్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈమేరకు



నిర్మాతలు ప్రకటించారు. ఈసందర్భంగా యూనిట్ ఆడియోను విడుదలచేసింది. ట్రైలర్‌ను సి. కల్యాణ్ విడుదల చేశారు. మొదటి పాటను ప్రసన్నకుమార్ విడుదల చేశారు.. తుమ్మలపల్లి సత్య నారాయణ రెండో పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. నిర్మాత సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ, కన్నడలో హెబ్బులి సూపర్ కలెక్షన్లు సాధించిందన్నారు కాబట్టి నేను కూడ ఓ ఫ్యాన్సీ రేటు ఇచ్చి ఇక్కడకు తీసుకొచ్చానన్నారు. బాపిరాజు మాట్లాడుతూ, విక్రాంత్ రోణా కంటే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఫిబ్రవరి 25న రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామన్నారు. మరో నాలుగైదు చిత్రాలు విడుదల కావాల్సి ఉందన్నారు. అవన్నీ కూడ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు, సి,కళ్యాణ్, ప్రసన్నకుమార్, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు. ఈచిత్రంలో వి.రవిచంద్రన్, పి.రవిశంకర్, కబీర్ నటించారు. కబీర్ దుహస్ సింగ్,. రవికిషన్ తదితరులు ప్రసంగించారు. కన్నడలో విడుదలై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించిన ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. డబ్బింగ్ , సెన్సా ర్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

# అమిగోస్.. అన్నయ్యకు మైలురాయి

మా కుటుంబంలో ఎంతమంది నటీనటులున్నా అందరి కంటే ఎక్కువ ప్రయోగాత్మక చిత్రాలు చేసింది ..అన్నయ్య కళ్యాణ్‌రామ్ అన్నారు. కథానాయకుడు ఎన్టీఆర్ ఆయనతాజాగా హైదరాబాద్‌లో జరిగిన అమిగోస్ విడుదల ముందస్తు వేడుకల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయం చేసిన చిత్రమిది . రాజేంద్రరెడ్డి తెరకెక్కించారని అన్నారు. మైత్రీ మూవీ




మేకర్స్ సంస్థ నిర్మించింది.. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది. ఈసినిమా ఈనెల 10 ప్రేక్షకల ముందుకు రాబోతోంది, ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. ఎన్టీఆర్ మాట్లా డుతూ, నేను జై లవకుశలో త్రిపాత్రాభినయం చేశానని అన్నారు. అది ఇతం కష్టమో నాకు తెలుసన్నారు. ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నామన్నారు. మైత్రీ మూవీస్ అంటే నాకుటుంబ మని పేర్కొన్నారు,. వాళ్ల నుంచి వస్తున్న అమిగోస్ విజయం సాధించాలని అన్నారు. . కార్యక్రమంలో హీరో కణ్యాణ్‌రామ్, తదితరులు పర్యవేక్షిస్తున్నారు.మార్చి 20లోగా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతామన్నారు. వచ్చే నెల్లో ఏపిల్ అమిగోస్ విజయం సాధిస్తున్ననే థీమా వర్క్ అవుతుంద న్నారు. కార్యక్రమంలో హీరో సుహాస్‌లో కల్యాణ్‌రామ్ తో ఎప్పట్లుంచో సినిమా చేయాలను కున్నా మని అన్నారు. ఇది కచ్చితంగా ఆడియెన్స్‌ను సమకూరుస్తుందని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం



యాక్టర్ స్క్రీన్ రైటర్‌గా క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా మీరు తీర్పు తీసుకున్నారని అఆన్నరు. యంగ్ టాలెంటెడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ ఆయన సతీమణి డీజ టిల్లు స్పెషల్ ప్లేస్ ఉంటుందన్నారు. ఇసిద్ధు జొన్నల గడ్డ మంళవారం అందిస్తున్నారు. శిల్ప జొన్నలగడ్డ నటించి 8వ సినిమా అన్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ గారు మాట్లాడారు. సిద్ధు జొన్నలగడ్డ పుట్టిన రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ ఈ చిత్రంలో యూనిట్ బర్త్‌డే వేడుకలను జరుపుకుంది. సిద్ధు జొన్నలగడ్డ నటించిన 8 సినిమా ఇది. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ రాబోతోంది. ఇండియన్ రాబిన్‌హుడ్ గా పేరుగాంచిన సువార్టుపురంకు చెందిన వ్యక్తిని ఈ టైగర్ నాగేశ్వరరావు .. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం భారీ స్థాయిలో జరగుతోంది.. త్వరలో ఈసినిమా నుంచి ఫస్ట్‌లుక్ ను రిలీజ్ చేయనున్నారు. కాగా ఈసినిమాలో దొంగతనం చేసే సన్నివేశాలు చాలా బాగుంటాయని, అలాగే టైగర్ నాగేశ్వరరావు పాత్ర తాలూకు సన్నివేశాల్లో మంచి ఫన్ ఉంటుందన్నారు.. గజదొంగ



గా రవితేజ కామెడీ బాగా చేస్తాడనే నమ్మకం ఉందన్నారు. సువర్ట్‌పురంకు చెందిన ఈ టైగర్ నాగేశ్వరరావు 1980-90ల్లో స్టూవర్ట్‌పురం గజదొంగగా నేషనల్ స్థాయిలో పేరు తెచ్చుకున్నా రన్నారు. మరిఅలాంటి టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ అంటే అప్పటి విషయాలు బాగానే ఇంట్రెస్టింగ్ గా ఉంటాయన్నారు. ఈసినిమాకు ప్రముఖ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారన్నారు. ఈసినిమాలో రేణుదేశాయ్ చాలా కాలం తర్వాత కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. హేమలత లవణం అనే పాత్రలో ఆమె నటిస్తోందన్నారు. పాన్‌ఇండియా సినిమాగా తెరకెక్కనున్న ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# ఘనంగా తెలుగు సినిమా పండుగ

నేస్తం ఫౌండేషన్ తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో జివి మోహన్ గౌడ్, పి.విజయశర్మ , ఆం వివిఎన్ వరప్రసాద్ . మిత్రాన ఈశ్వరరావు నిర్వహణలో తాజాగా తెలుగు సినిమా పుట్టినరోజు వేడుకను హైదరాబాద్ ప్రసాదల్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. మురళీ మోహన్, ఆలీ, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగుఫిల్మ్ అధ్యక్షుడు కొత్త బసిరెడ్డి, సుఖీభవ ప్రాపర్టీస్



అత్తారి గురురాజ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి చేతులమీదుగా అందరూ సీనియర్స్‌కు అవార్డులను అందజేశారు. అవార్డు గ్రహీతల్లో 2022 జాతీయ అవార్డు గ్రహీతల్లో కలర్‌ఫొటో టీం, బెస్ట్‌కొరియోగ్రఫీ సంధ్యారాజు బెస్ట్ మేకప్‌మెన్ రాజబాబుతోపాటు సీనియర్ ఆర్టిస్టులు శివకృష్ణ, నరసింహరాజు, సంగీత, అన్నపూర్ణ, నిర్మాతలు కెవివి సత్యనా రాయణ, కాకర్ల కృష్ణ, దర్శకుడు దవళ సత్యం., పి.సాంబశివరావు, ఎగ్జిబిటర్స్,పంద గోపాల్, లక్ష్మీనరసింహం, డిస్ట్రిబ్యూటర్లు డి.రామాచారి, వి.జనార్ధనరావు, స్టూడియో విభాగంలో సారధి స్టూడియోస్, సేవా విభాగంలో ఎస్,గోపాలకృష్ణ , జర్నలిస్టు కె.ఉమామహేశ్వరరావు, రైటర్ తోటపల్లి సాయినాథ్, కెమెరామెన్ యం.వి.రఘు, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు, మేకప్ మాధవరావు తదితరలు సహకారం అందించారు.

14th page©:Layout 1 2/8/23 1:18 AM Page 1



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉన్నతస్థానాలు అధిరోహించాలి

ఆమదాలవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా రీజనల్ ఇంటర్మీడియెట్ అధికారి ఎస్.తవిటినాయుడు అన్నారు. మంగళవారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యార్థుల కోసం ఎంతో నిధులు వెచ్చిస్తున్నాయని వాటి ద్వారా విద్యార్థులకు విద్యను అందిస్తుందని తద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకుని కళాశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఖ్యాతిని ఆర్జించి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా కళాశాలలో ఉపాధ్యాయులు చెప్పేవి శ్రద్ధగా వినాలని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని నైపుణ్యం, సామర్థ్యం విద్యార్థులకు ఉండాలని సూచించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో క్రమశిక్షణతో కూడిన అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థి దశ నుంచి బయట ప్రపంచంలో వెళ్లేటప్పుడు క్రమశిక్షణ ఎంతో ఉపయోగంగా ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంకిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తవిటినాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారి జె.రవికుమార్, అధ్యాపకులు ఎస్.రాజా, సురేష్, నారాయణరావు, బి.ఎ.స్వామి, పద్మ, పుష్పలత, చంద్రశేఖర్, పుష్ప, రమణమూర్తిలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత కొత్తవలస గ్రామంలో అగ్నిప్రమాదం

ఆమదాలవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కె.మునగవలస పంచాయతీ పరిధిలోని సంత కొత్తవలస గ్రామంలో అగ్నిప్రమాదంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన బూరవెల్లి అప్పలనాయుడు మరియు బూరవెల్లి అసిరయ్యకు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న యువ నాయకులు చిరంజీవినాగ్ ఆ కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. కష్టపడి సంపాదించుకున్న నగదు, బట్టలు, వస్తువులుకాలిపోయాయని బాధితులు చిరంజీవినాగ్ ముందు రోధించారు. బాధిత కుటుంబాలకు 20వేల రూపాయలు సాయాన్ని చిరంజీవినాగ్ అందించారు. ప్రభుత్వం నుంచి అందవల్సిన సాయాన్ని అధికారులతో మాట్లాడి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చిరంజీవి నాగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న జిల్లా టీడీపీ విస్తృతస్థాయి సమావేశం



పలాస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా తెలుగుదేశం పార్టీ 80 ఫీట్ కార్యాలయం నందు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన జరుగుతుందని పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్ తెలియజేశారు. జిల్లాలోని 10నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులుమరియు ఇన్‌చార్జ్‌లు, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు మాజీ కార్పోరేషన్ చైర్మన్లు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న సభ్యులు, ఇతర రాష్ట్ర అనుబంధ సంఘాలలో మరియు జిల్లా తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి సభ్యులు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నియోజకవర్గస్థాయి వివిధ కమిటీల అధ్యక్షులు అందరూ విధిగా హాజరు కావాలని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మార్పు మరియు లోకేష్ పాదయాత్ర యువగళంపై సమావేశంలో చర్చ జరగనుందని ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వైకాపా ప్రభుత్వం బెదిరింపు రాజకీయాలు చేస్తోంది

మందస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో బెదిరింపు రాజకీయాలు చేస్తుందని మందస మండలం టీడీపీ కార్యాలయంలో ఐటిడిపి పలాస నియోజకవర్గం అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయరావు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంత్రి అప్పలరాజు నియోజకవర్గంలో ఒక్క పని కూడా చేయలేదని, టీడీపీ ప్రభుత్వ హయాంలో శివాజీ అఫ్‌షోర్ రిజర్వాయర్‌కి రూ.500 కోట్లు, ఉద్దానం మంచినీటి పథకానికి రూ.120 కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. తిత్లీ తుపాన్ సమయంలో మంత్రి అప్పలరాజు ఎక్కడున్నారో తెలియదని, రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని గౌతు శిరీష గెలుపు తథ్యమని టీడీపీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని తెలియజేశారు.

## కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి



మందస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

దున్నవూరు పంచాయతీ దుమ్మువాళ్లూరు గ్రామంలో ఎంపల్ల మోహనరావు అనే వ్యక్తి మంగళవారం ఉదయం కిడ్నీ వ్యాధితో మరణించారు. మోహనరావు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మోహనరావుకి ఇద్దరు కుమారులు మరియు భార్య ఉన్నారు. ఇద్దరు కుమారులు మురళి మరియు లక్ష్మణ్‌లు పోలీసులుగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో మంచి విలువలతో ఉన్న వ్యక్తిగా, అందరికీ మంచి మార్గదర్శిగా ఉండేవారని మోహనరావుకి గ్రామస్తులు లక్ష్మీనారాయణ, శ్రీను, శంకరరావు, త్రినాథ్‌లు శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలో నౌపడ పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై లావణ్యను మండల వైసీపీ నాయకులు, నౌపడ వైసీపీ యువ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ ప్రజల సహకారంతో నేరాలు జరగకుండా చేసి ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్‌గా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోత సతీష్, పిలక రవికుమార్‌రెడ్డి, లోపింటి రాములు, బుడ్డ మోహన్‌రెడ్డి, బత్సల సుధాకర్, నక్క భీమారావు, సంజీవ్, నారాయణ, నౌపడ ఎంసి విద్యాకమిటీ చైర్మన్ నీలాపు లింగరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పిట్టా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్రఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలో నౌపడ పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై లావణ్యను మండల వైసీపీ నాయకులు, నౌపడ వైసీపీ యువ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ ప్రజల సహకారంతో నేరాలు జరగకుండా చేసి ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్‌గా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోత సతీష్, పిలక రవికుమార్‌రెడ్డి, లోపింటి రాములు, బుడ్డ మోహన్‌రెడ్డి, బత్సల సుధాకర్, నక్క భీమారావు, సంజీవ్, నారాయణ, నౌపడ ఎంసి విద్యాకమిటీ చైర్మన్ నీలాపు లింగరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పిట్టా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్ర పిహెచ్‌సిని జెడ్పీటిసి ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ బోరుభద్ర పిహెచ్‌సి 24 గంటలు సేవలందించాల్సి ఉన్నప్పటికీ, వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే ఆసుపత్రిలో ప్రధాన సమస్యలు, ప్రజలకు అందుతున్న వైద్య వైద్య సేవలపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికైనా పిహెచ్‌సి పరిధిలోని ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొందల రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మలగాం సర్పంచ్ సూరాడ వెంకటేష్, స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంతం, సూర్య, ముద్దపు కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓ సుడిగాలి పర్యటన

సారవకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా ఎంఆర్‌సి సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న పనులలో ప్రగతిని సమీక్షించారు. అనంతరం సారవకోట జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి బైజ్యూస్ టాబ్‌ల వినియోగాన్ని గురించి పరిశీలించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి శతశాతం ఫలితాల సాధనకు అవసరమైన సలహాలు, సూచనలు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది. ఉపాధ్యాయులతో కూడా మాట్లాడి శతశాతం ఫలితాలు సాధించి జిల్లాకు పేరు వచ్చే విధంగా పని చేయాలని కోరారు. అనంతరం నవతేజ ప్రైవేటు పాఠశాలను కూడా సందర్శించి నర్సరీ, ఎల్‌కెజీ, యుకెజీ చదువుతున్న విద్యార్థులందరి పేర్లను చైల్డ్ ఇన్ఫోలో అప్లోడ్ చేయవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. నౌతల ఎంపియుపి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి అనంతరం ఉపాధ్యాయుల లెసన్‌ప్లాన్‌లు, టీచింగ్ డైరీలను పరిశీలించారు.

## మింత్రా బ్రాండ్ అంబాసిడర్‌గా తమన్నా భాటియా

ఎల్.ఎన్.పేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మింత్రాతో ప్రముఖ నటి, ఫ్యాషనిస్టు తమన్నా భాటియా బ్రాండ్ రాయబారిగా తన భాగస్వామ్యాన్ని ప్రకటించగా, ఇది భారతదేశంలోని అగ్రగామి ఫ్యాషన్, బ్యూటీ మరియు జీవనశైలి షాపింగ్ డిఎస్టినేషన్లలో సెలబ్రిటీ కోషియంట్‌ను మరింత వృద్ధి చేసింది. తమన్నా త్వరలోనే ప్రసారమయ్యే మింత్రా వారి సరికొత్త బ్రాండ్ క్యాంపెయిన్‌లో కనిపించనున్నారు. మింత్రా బ్రాండ్ రాయబారిగా కొనసాగుతున్న విజయ్ దేవరకొండతో తన ఫ్యాషన్ అభిప్రాయాలను పూజించే ప్రజాదరణ పొందిన ఈనటులు వారి నటనా ప్రతిభతో మింత్రాకు విశిష్ట మరియు పరిణామకారి బ్రాండ్ క్యాంపెయిన్‌ను సృష్టించేందుకు సిద్ధమయ్యారు. మింత్రా సరికొత్త బ్రాండ్ క్యాంపెయిన్, బి ఎక్స్‌ట్రార్డినరీ ఎవరీడేలో ఫ్యాషన్ ఎప్పుడూ కేంద్రస్థానంలో ఉంటుండగా, ఇది దేశ వ్యాప్తంగా ఫ్యాషన్ కోసం వేసి చేసే కొనుగోలుదారులను దృష్టిలో ఉంచుకుని మింత్రాను ప్రజలకు, వారి దైనందిన ఫ్యాషన్ మరియు స్టైల్‌ను ఉన్నతీకరించడం ద్వారా వారికి బ్రాండెడ్ ఫ్యాషన్‌లో అత్యుత్తమైన దాని లభించేలా చేస్తుంది.

## బాధితునికి కింజరాపు యువదళం సాయం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రహదారి ప్రమాదంలో గాయపడి ఇబ్బందులు పడుతున్న ఆర్‌హెచ్‌పురం గ్రామానికి చెందిన మామిడి సోమేష్‌కు కింజరాపు యువదళం మంగళవారం సాయం అందించారు. గాయపడిన సోమేష్ ఇంటికే పరిమితం కాగా కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయం తెలిసిన జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు బాధితుని ఇటీవల పరామర్శించారు. ఈ విషయం సంతబొమ్మాళి కింజరాపు యువదళం దృష్టికి తేగా వారు స్పందించి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో యువదళం సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు, పంటలు ధ్వంసమవుతున్నా చోద్యం చూస్తున్న పాలకులు

కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఏనుగుల గుంపుతో ప్రజల ప్రాణాలకు మరియు పంటలకు ముప్పు వాటిల్లుతున్నా పాలకులు మాత్రం చోద్యం చూస్తుండడం పట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ తప్పుబట్టారు. ఈ మేరకు మంగళవారం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ మన్యంలో గత 15 సంవత్సరాలుగా ఏనుగులు అలజడి తీవ్రమై ప్రజలు ప్రాణాలు, ఆస్తులు, పంటలు ధ్వంసం అవుతున్నా పాలకులు ఏనుగుల గుంపును శాశ్వతంగా తరలించకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. గత 15 ఏళ్లలో 14 మంది విలేకర్లతో సహా మరణించారన్నారు. ఏనుగులు దాడికి గురై మరణించిన వారిని మరువకముందే మన్యం జిల్లా భామిని మండల తాలాడ గ్రామానికి చెందిన వ్యక్తి ఏనుగుల దాడికి గురై మరణించారు. సోమవారం మన్యంలో భామిని మండలం పసుకిడి గ్రామం వద్ద ఏనుగులు ట్రాకర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం నవర తిడ్డిమి గ్రామవాసి గిరిజన యువకుడు లక్ష్మీనారాయణ ఏనుగులు మూకుమ్మడి దాడికి గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏనుగులను శాశ్వతంగా తరలించాలని ఏనుగులు దాడి వల్ల మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఏనుగులు వల్ల పంటలు నష్టపోయిన రైతులకు అధికారులు పంట నష్టం నమోదు చేసి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మండలంలో ముమ్మరంగా సిరిపురం 'మిత్రబృందం' ప్రచారం

కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా సిరిపురం మిత్రబృందం సభ్యులు మంగళవారం ఇంటింటికి సిరిపురం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మండలంలోని గూనభద్ర, కొత్తూరు, కుంటిభద్ర, నివగాం, సిరుసువాడ, పారాపురం, బలద, శ్యామలాపురం, కడుము, హంస తదితర గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి సిరిపురం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అలాగే రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న సిరిపురం తేజేశ్వరరావు రాకకు గల కారణాలను ప్రజలకు వివరిస్తూ పలు గ్రామస్తులను కలియ తిరిగారు. వీటితో పాటు నియోజకవర్గం అభివృద్ధికి తన విధి విధానాలను ప్రజలకు వివరించారు. కావున రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిరిపురం తేజేశ్వరరావుకు మీ అందరి సహాయ సహకారాలు అందించి ఆశీర్వచనాలు అందించాలని గ్రామస్తులను కోరారు. స్థానికేతర, వారసత్వ రాజకీయ నాయకుల వలన నియోజకవర్గం వెనుకబడి పోయిందని, ఉన్నత విద్యావంతుడైన ఆయనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్న భరోసా ప్రజలకు ఇచ్చారు. అనంతరం సిరిపురం తేజేశ్వరరావు ప్రవేశపెట్టిన పంచమంత్రాల మేనిఫెస్టోల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో సరాళి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, దారపు గోవిందరావు, లింగాల వెంకటకృష్ణ, పైల భాస్కరరావు, నాగలపల్లి నాగేశ్వరరావు, మామిడి చిన్నబాబు, తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామం లబ్బలో పదకొండో వారం వైఎస్సార్ పొలంబడి

కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గిరిజన గ్రామమైన లబ్బలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు పదకొండో వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈ మేరకు ఎంటి సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులంతా తమ తమ పంట పొలాల్లో వచ్చే తెగుళ్ల పురుగుల గురించి తెలుసుకుని వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే వాటి నివారణకు అవసరమయ్యే కాషాయాలు, ద్రావణాలు గురించి రైతులు నేర్చుకుని వారి సమస్యలను వారే నివారించుకోగలిగే శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలన్నారు. అలాగే పంటల్లో ఏక పంట పద్దు బహుళ (అంతర) పంటల పద్దులు వేసుకునే విధానం అవలంభించాలని రైతులకు సలహాలు, సూచనలు ఎంటి సూర్యనారాయణ అందించారు. కార్యక్రమంలో ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఇతర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన తెదేపా రాష్ట్రప కార్యదర్శి కలమట సాగర్

కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మహారాపురం గ్రామానికి చెందిన కొల్లి శంకరరావు తన స్వగ్రామమైన మహారాపురం వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యాడు. అనంతరం ఆసుపత్రి పాలై సర్జరీ చేసుకుని గ్రామానికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ తన అనుచరులతో కలిసి క్షతగాత్రుడు కొల్లి శంకర్‌ను మంగళవారం పరామర్శించారు. జరిగిన విషయాన్ని తెలుసుకుని శంకర్ క్షేమ సమాచారాన్ని సాగర్ అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుడు కొల్లి శంకర్‌ను పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ చోడవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లిరోజు శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి

మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డిల పెళ్లిరోజు శుభాకాంక్షలు పలువురు మంగళవారం తెలిపారు. మండలం కొత్తపేటలోని తన స్వగృహంలో పుష్పగుచ్ఛాలు అందజేశారు. వీరిలో పిఎసిఎస్ అధ్యక్షులు బాదాన మురళి, జెసిఎస్ కోఆర్డినేటర్ గద్దవలస నాగభూషణరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, వైసీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, అక్కయ్యవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, అక్కురాడ సురేష్, ఎం.శ్రీను, ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని శ్రీజగన్నాథపురం గ్రామానికి చెందిన కూన వెంకటరావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను సోమవారం పలువురు టీడీపీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, పూజారి శైలజా సత్యన్నారాయణ, శిమ్మ నారాయణరావు, నంబాళ్ల శ్రీనివాసరావు, గుండ లక్ష్మణరావు, కర్రి అప్పారావు, పైల తవిటయ్య, సానుమంతు ఆనందరావు, తదితరులు ఉన్నారు.



## ఆశ కార్యకర్తలతో సమీక్ష

మెళియాపుట్టి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పని చేయడం వలన ప్రజలకు మరింత చేరువగా వైద్యం అందుతుందని మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ గ్రీష్మ అన్నారు. సోమవారం మెళియాపుట్టి పిహెచ్‌సిలో ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీ స్త్రీల నుంచి రక్త, మూత్ర పరీక్షలు, బీపీ హెచ్‌పిఎస్ ఏజ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అవసరమైతే ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయవలెనని తెలియజేశారు. ఏఎన్ఎం ఆశాలు మాతా శిశు సంరక్షణ సేవలను ప్రజలకు అందించే విధానంను, అదే విధంగా వారితో రోల్‌ప్లే ద్వారా అవగాహన కల్పించడం గర్భిణీ స్త్రీలు, జన్మించిన శిశువుల సేవలు, టీకా సేవలను ఆర్‌సిహెచ్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి అప్‌డేట్ చేయవలెనని అన్నారు. రానున్న వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలను, లక్షణాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే విధంగా ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పిహెచ్ఎస్ సుహాసిని, ఈఓ భోగిరాం తదితర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాతిక వికాసకేంద్రాలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

దేవాలయాలు ఆధ్యాత్మిక వికాస కేంద్రాలని విశాఖపట్నం రీజనల్ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత అన్నారు. ఆమె స్థానిక జగన్నాథస్వామి ఆలయాన్ని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. పూర్ణకలశంతో స్వాగతం పలికి అనంతరం జగన్నాథస్వామి పూజలు నిర్వహించారు. నిత్యపూజలు, కైంకర్యాలు గురించి అడిగి తెలుసుకునానరు. రథోత్సవ వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రామారావు, సూపరింటెండెంట్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, రాంప్రసాద్ సిద్ధాంతిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్వే నిర్వహించండి

మెళియాపుట్టి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మహిళా సంరక్షణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్వే తప్పనిసరిగా నిర్వహించాలని మెళియాపుట్టి ఎంపీడీఓ వడాల చంద్రకుమారి అన్నారు. మంగళవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలసల నివారణ అదే విధంగా గర్భిణీ స్త్రీల వివరాల నమోదు మొదటిరోజు నుంచి ఐదు సంవత్సరాల పిల్లల పూర్తిస్థాయి వివరాలు, అలాగే ఆరు నుంచి 19 సంవత్సరాల పిల్లల వివరాలు ప్రభుత్వం ఇచ్చిన యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉందని అన్నారు. ఈసర్వేలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో మండల పరిపాలన అధికారి తిరుపతి పట్నాయక్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు లోపభూయిష్టం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయని సామాజిక తనిఖీ నివేదికలో వెల్లడించింది. 21 గ్రామ పంచాయతీల్లో 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు జరిగిన పనులపై ఈ ఏడాది జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు గ్రామస్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించి నివేదికను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివరించారు. 435 పనులకు గాను 8.2 కోట్ల పనులు, 7.95లక్షల మెటీరియల్, 29 పంచాయతీరాజ్ పనులకు గాను 1.65 కోట్ల పనులు, 2 గ్రామీణ నీటి సరఫరా పనులకు గాను 5.21లక్షల పనులు చేపట్టారు. మొత్తం 58.07 పనిదినాలకు గాను చేపట్టిన సామాజిక తనిఖీలో ప్రొసిడింగ్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.మురళీకృష్ణ, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ బి.లవరరాజు వ్యవహరించారు. 5750 మొక్కలకు గాను 780 మొక్కలు పాతగా 4970 మొక్కలున్నట్లు వీటి కోసం 6.84 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. 466 పనులకు 9.81 కోట్లతో పనులు నిర్వహించినట్లు చెప్పారు. పాయితారి పంచాయతీలో వలవల తులసి అనే మహిళ గ్రామీణ బ్యాంకు సిఎస్‌పిగా పని చేస్తూ జాబ్‌కార్డు కలిగి ఉపాధి వేతనం పొందుతున్నట్లు రికార్డు నమోదు చేసారని సామాజిక తనిఖీలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఎపిడి అమ్మినాయుడు, ఎంపిపి బోర పుష్ప, ఎస్ఆర్‌పి సూర్యనారాయణ, ఎపిఓ శ్రీనివాస్, ఈసీ సురేష్, ఎపిఓ బి.వి.వి.ఎస్.దొర, డిఆర్‌పిలు కె.శ్రీనివాస్, ప్రసాద్, కె.అశోక్‌కుమార్, పి.పోతురాజు, ఎం.రాజ్‌కుమార్, ఎం.కృష్ణవేణి, జి.వరహాలమ్మ, తదితరులు వ్యవహరించారు.

## బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన అవసరం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



దేశ బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన అవసరమని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బడ్జెట్‌పై అవగాహన కల్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా బిజేపీ కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్ ముఖ్య వక్తగా పాల్గొని సూచనలు, సలహాలిచ్చారు. విద్యార్థులకు సందించిన ప్రశ్నలకు జవాబు ఇచ్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అట్టాడ రవిబాబ్జీ, మహిళా కార్యదర్శి మంగి లక్ష్మి, సాలిన ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.తోటూరు రైల్వే అండర్ పాసెజ్ నిర్మాణానికి హామీ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నార్త్‌కేబిన్ రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద ఎం.తోటూరు అండర్ పాసెజ్ నిర్మాణానికి రైల్వే అధికారులు హామీ ఇచ్చారని జనసేన నియోజకవర్గ నాయకులు దాసరి రాజు చెప్పారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జనరల్ మేనేజర్ మనోజ్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారి నరోత్తమ్ సింగ్ తో సమావేశం ఏర్పాటు చేసి సాంకేతిక సిబ్బందిని అడిగి అండర్‌పాసెజ్ నిర్మాణానికి ఎటువంటి అభ్యంతరం లేదని ఫీజుబులిటీ ఉందని చెప్పడంతో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని అనంతరం ఖుర్దా డిఆర్ఎం ఎస్‌కె శ్రీవాత్సవతో కూడా సమావేశమైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు తిప్పన దుర్యోధనరెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, నాగుల హరిబెహరా, నిమ్మన రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలకు సత్యసాయి విద్యార్థిని

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఈ నెల 10న బీహార్ పాట్నాలో జరగనున్న జాతీయస్థాయి క్రీడలకు ఎం.తోటూరు సత్యసాయి పాఠశాల పదో తరగతి విద్యార్థి నీలాపు దివ్య ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా క్రీడా సంఘం టీషర్టును అందించారు. మేనేజ్‌మెంట్ ఎస్.కృష్ణమూర్తి, హెచ్ఎం కిరణ్‌కుమార్ లిమాయి, పిఇటి సాన్యాజ్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఇచ్ఛాపురం నుంచి ముగ్గురు విద్యార్థులు:ఈ నెల 12 నుంచి 18 వరకు జాతీయ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ మీట్‌కు మండపల్లి ఉన్నతపాఠశాల నుంచి గీతా బెహరా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కె.సత్యశ్రీ కూడా ఎంపికయ్యారు. వీరికి హెచ్ఎం డివి త్రినాధరావు, యాజమాన్య కమిటీ చైర్మన్ కంబాల భీష్మ, జోన్ 1 పిఇటి సంఘం అధ్యక్షులు కె.పద్మనాభరెడ్డి, యాదవరావు, సయ్యద్ షాజన్, గణేష్, బత్తుల రామారావు, తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
మహారాణిపేట బ్రాంచి, డోర్ నెం.13-26-2,
అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం, ఆం.ప్ర-530020.
ఫోన్ : 0891-27406218. ఇ-మెయిల్ : VJVISH@bankofbaroda.com

(APPENDIX-IV) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట శాఖ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **తేది.31.03.2021 నాటికి రూ.22,56,883.54 పై (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ + ఇతర ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : మెస్సర్స్ నీలవేణి ఆక్వా ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ **శ్రీ గేదెల శ్రీనివాస్, తండ్రి. గేదెల అప్పల నాయుడు,** నివాసం డి.నెం.1-180, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం-532407 హామీదారు : **శ్రీ మతి గేదెల మంగమ్మ, భర్త. అప్పల నాయుడు,** నివాసం డి.నెం.1-180, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం-532407 మరియు వార్లను కోరుతూ **తేది.06.04.2021 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / హామీదారులు / తనఖాదారులు మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము సందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను **తేది.07.02.2023 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/తనఖాదారుకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.31.03.2021 నాటికి రూ.22,56,883.54 పై (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే) + తేది.21.07.2022** నుండి వడ్డీ + ఇతర ఛార్జీలతో కలిపి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1 : శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, వెంకటాపురం గ్రామం వద్ద గల 290.40 చ॥గ॥లు విస్తీర్ణం నందు సర్వే నెం.105-118 లోని ప్లాంట్ మరియు మిషనరీతో పాటు భూమి మరియు భవనం కలదు. స్థలం హద్దులు : **ఉత్తరం :** గేదెల సిమ్మి నాయుడు భూమి, **దక్షిణం :** కాసూరి నారాయణరావు భూమి, **తూర్పు :** గేదెల సిమ్మి నాయుడు గారికి చెందిన ఆస్తి, **పడమర :** సుభద్రపురం నుండి చీపురుపల్లి మెయిన్ రోడ్డు.

ఆస్తి-2 : శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, వెంకటాపురం గ్రామం వద్ద గల 484 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలంలోని 1290 చ॥అ॥లు నిర్మాణంతో గల దగ్గరలో గల డి.నెం.1-180, సర్వే నెం.60-12 భాగంలోని నివాసయోగ్యమైన భవనం. హద్దులు : **ఉత్తరం :** పొదుగు రాజు, దాబా భవనం, **దక్షిణం :** బురద చిన్నారావు గారికి చెందిన భవనం, **తూర్పు :** సంబాన అప్పలసూరి గారికి చెందిన ఆస్తి, **పడమర :** సుభద్రపురం నుండి చీపురుపల్లి మెయిన్ రోడ్డు.

తేది : 07.02.2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# టీం కోసం త్యాగానికి సిద్ధం



**నాగ్‌పూర్:** ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమ్ మేనేజ్‌మెంట్ కోరితే తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేసేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని టీమిండియా వైస్ కెప్టన్ కెఎల్ రాహుల్ తెలిపాడు. జట్టు అవసరం కోసం మిడిలార్డర్‌లోనైనా బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. ఈ సిరీస్ గెలవడం తమకు చాలా ముఖ్యమని, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే తమ లక్ష్యమని రాహుల్ స్పష్టం చేశాడు. నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమిండియా కనీసం రెండు విజయాలు సాధిస్తేనే డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్ దక్కుతోంది. ఈ క్రమంలోనే విజయం కోసం ముమ్మర సాధన చేస్తోంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసేది ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో సెంచరీల మోత మోగించిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడించాలని హర్భజన్‌సింగ్ వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ఇక తొలిటెస్ట్ నేపథ్యంలో కెఎల్ రాహుల్ మీడియాతో మాట్లాడాడు. తుది జట్టు ఎంపికతో పాటు తన బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

## గెలవడమే మా లక్ష్యం: కెఎల్ రాహుల్

ఇంకా తొలి టెస్టు ఆడే తుది జట్టును నిర్ణయించలేదు. టీమ్‌లో ఇంకా కొన్ని ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. నేను ఓపెనర్‌గానే రావాలని అనుకోవడం లేదు. జట్టు కోరితే మిడిల్ ఆర్డర్‌లో ఆడడానికి కూడా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. భారత్‌లో టర్నింగ్ ఉంటాయి కాబట్టి ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలని మాత్రం అనుకుంటున్నాం. అయితే మ్యాచ్ ప్రారంభ రోజు పిచ్‌ను చూసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటాం. పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేస్తాం. స్వేచ్ఛగా షాట్లు ఆడే అవకాశం ఉంటే దూకుడుగా ఆడుతాం. లేదంటే రెగ్యులర్ టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ టెంప్లెట్ ఉపయోగిస్తాం. ఒక ప్లాన్‌తో బరిలో దిగి అలాగే ఆడాలని ఆనుకోవడం లేదు. గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత ప్లాన్‌లో మార్పులు చేయాల్సి వచ్చినా చేయడానికి సిద్ధంటాఉంటాం. ఆస్ట్రేలియా టీమ్‌ప్రాక్టీస్ గేమ్స్ ఆడటం లేదు. అయితే ప్రాక్టీస్ గేమ్స్ ఆడాలా? వద్దా? అనేది వారిఇష్టం. వార్మప్ మ్యాచ్‌ల వల్ల పెద్దగా ఒరిగేదీ ఏమీ ఉండదని నా అభిప్రాయం. వాళ్ల టీమ్ పటిష్టంగా ఉంది. ఎలాప్రాక్టీస్ చేయాలో వాళ్లకు తెలుసు. ఆస్ట్రేలియాలో చాలా మంది లెఫ్ట్ హ్యాండర్లుఉన్నారు. ఇది మాకుసవాల్‌గా మారవచ్చు. అయితే మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లపై మంచి రికార్డు ఉంది. వారిని చక్కగా వాడుకుంటాం. ఈ సిరీస్ తప్పకుండా గెలవాలి. అందుకే స్పిన్నర్లను ఎదుర్కొవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆడటం లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలనుకుంటున్నాం అని రాహుల్ చెప్పుకొచ్చాడు.


## మియాందాద్‌కు వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్!



**ముంబయి:** పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్‌కు టీమిండియా మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియాకప్ వేదికను మార్చడంలో బిసిసిఐ కీలకపాత్ర పోషించిందంటూ అసహనం వెళ్లగక్కిన మియాందాద్ పాక్‌లో ఆడడానికి నిరాకరిస్తున్న టీమిండియాను గోటూ హెల్ అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నాడు. క్రికెట్‌లో పెద్దన్నలా వ్యవహరించాల్సిన ఐసిసి బిసిసిఐకి తొత్తుగా మారిందన్నాడు. బిసిసిఐచెప్పినట్లు ఆడిగే ఐసిసి ఉండి ప్రయోజనం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. మియాందాద్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న వెంకటేశ్ ప్రసాద్ ట్విటర్ వేదికగా భగ్గుమన్నాడు. పాకిస్తాన్‌తో ఆడకపోవడం వల్ల టీమిండియాకు ఒరిగేదేం ఉండదు. ఎటొచ్చి మనతో వాళ్లు ఆడకపోతే వాళ్లే తీవ్రంగా నష్టపోవడం ఖాయం. ఈ విషయం తెలుసుకుంటే బెటర్. మీ వ్యాఖ్యలతో పాక్ క్రికెట్‌ను మరింత ఊబిలోకి నెట్టేస్తున్నారు. నరకానికి వెళ్లేది మేం కాదు మీరే. సిద్ధంగా ఉండండి. ప్రపంచ క్రికెట్‌ను బిసిసిఐ శాసిస్తుందని నిరాధార ఆరోపణలు చేయడం తగదు. మీ వైఖరిని మార్చుకోండి. ప్రస్తుతం మీ దేశంలో శాంతి భద్రతలు సరిగా లేవు. సెక్యురిటీ కారణంగానే టీమిండియా ఆడేందుకు నిరాకరించింది. ఇదే విషయాన్ని కేంద్ర క్రీడామంత్రి అనురాగ్‌ఠాకూర్ కూడా పేర్కొన్నారు. తటస్థ వేదికపై ఆడేందుకు భారత్ అంగీకరించినట్లు గుర్తించడం మానేసి ఇలా పనికిమాలిన ఆరోపణలు చేయడం సరికాదు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## సీల్ తీయని ఫోన్ పోగొట్టుకున్న కోహ్లి

### ఈ బాధ వర్ణనాతీతం అంటూ ట్వీట్!.. జొమాటో ఫన్నీ కామెంట్!




**నాగ్‌పూర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తన కొత్త మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్ గవాస్కర్ సిరీస్ కోసంనాగ్‌పూర్‌లో ఉన్న కోహ్లి నెట్స్‌లో చెమ టోడ్చుతున్నాడు. అయితే మంగళవారం కోహ్లి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కొత్త ఫోన్‌ను కనీసం అన్‌బాక్స్ చేయకుండానే పోగొట్టుకోవడం కంటే బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. మీరు ఎవరైనా ఆ ఫోన్‌ను చూశారా? అని విరాట్ కోహ్లి ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి ఫోన్ పోయిందనే ఈ ట్వీట్ క్షణాల్లో వైరలవగా అతని అభిమానులు అతన్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఫుడ్ డెలివరి సంస్థ జొమాటో విరాట్ కోహ్లికి అదిరిపోయే బదులిచ్చింది. బాబీ ఫోన్‌నుంచి ఐస్‌క్రీమ్ ఆర్డర్‌ఇచ్చేందుకు ఏమాత్రం సందేహించొద్దు. అది ఖచ్చితంగా నీకు సాయపడుతుంది అని రిప్లే ఇచ్చింది. ఈ ట్వీట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఫ్రీగా తమ బిజినెస్‌ను అడ్వైజ్ చేసుకుంటుందని కొందరు ఫ్యాన్స్ కామెంట్ చేయగా మరికొందరు మాత్రం జొమాటో ఆర్డర్ చేయడం కంటే ఐస్‌క్రీం తినకుండా ఉండటం మేలని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి కోహ్లి మొబైల్ ఫోన్ పోవడం ఏమో కానీ జొమాటో వార్తల్లో నిలిచింది. విరాట్ కోహ్లి తన ఫ్యామిలీ మెంబర్స్ కోసం ఆ ఫోన్‌ను కొనుగోలు చేయగా ఆ మొబైల్‌ను కనీసం ఓపెన్ చేయకుండానే వాళ్లు తీసుకెళ్లిపోయినట్లు నెటిజన్లు అంచనావేస్తున్నారు. మరికొందరు మాత్రం ఏ మొబైల్ కోసం ఈ పెయిడ్ ట్వీట్ అని విరాట్‌ను ప్రశ్నిస్తున్నారు. వివో ఫోన్ ప్రమోషన్స్‌లో భాగంగానే ఈ ట్వీట్ చేశాడని కామెంట్ చేస్తున్నారు. అయితే విరాట్ తన ట్వీట్‌లో ఎలాంటి బ్రాండ్ మెన్షన్ చేయలేదని, నిజంగానే అతని మొబైల్ పోయినట్లుందని మరికొందరు అంటున్నారు.

# భారత్‌తో తొలి టెస్ట్‌మ్యాచ్‌కు కామెరూన్ గ్రీన్ దూరం



**హైదరాబాద్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. గురువారం నుంచి నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ నాలుగు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇరు జట్లు తమ సన్నాహకాలను పూర్తి చేసుకున్నాయి. 2004 నుంచి సొంతగడ్డపై టీమిండియాను ఓడించలేకపోతున్న ఆస్ట్రేలియా ఈ సారి ఆ ముచ్చట తీర్చుకోవాలనుకుంటుంది. ఈ క్రమంలోనే భారత కండిషన్స్‌కు తగ్గట్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బెంగళూరు సమీపంలో ప్రాక్టీస్ క్యాంప్‌లో చెమటోడ్చింది. వారం రోజుల శిక్షణ అనంతరం నాగ్‌పూర్ చేరుకుంది. అయితే టీమ్ కాంబినేషన్ ఇప్పుడు ఆ జట్టుకు సమస్యగా మారింది. వేలి గాయానికి గురైన కామెరూన్ గ్రీన్ తొలి టెస్ట్ ఆడటం లేదని ఆ జట్టు సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దాంతో తుది జట్టు ఎంపిక ఆసీస్‌కు సవాల్‌గా మారింది. ముఖ్యంగా మూడు సమస్యలు ఆ జట్టును వేధిస్తున్నాయి. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో మాథ్యూరేన్‌షాను ఆడించాలా? లేక పీటర్ హ్యాండ్‌స్కోంబ్‌కు అవకాశం ఇవ్వాలా? అనేది ఆసీస్ మేనేజ్‌మెంట్ తేల్చుకోలేకపోతోంది. ఇక ఎడమ పాదం గాయంతో జోష్ హాజెల్ వుడ్ కూడా తొలి టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ అతను దూరమైతే అతని స్థానంలో లాన్స్ మోరీస్, స్కాట్ బోలాండ్‌లో ఎవర్నీ ఆడించాలనేది కూడా తేల్చుకోలేకపోతోంది. టర్నింగ్ ట్రాక్‌లపై స్పెషలిస్ట్ స్పిన్నర్ నాథన్ లియోన్‌కు జతగా ఎవర్నీ ఎంపిక చేయాలనే కూడా ఆసీస్‌మేనేజ్‌మెంట్‌కు సమస్యగా మారింది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్‌లు బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ సొంతగడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చారు. అదే జోరును భారత్‌లోనూ కొనసాగించాలనుకుంటున్నారు. భారత పరిస్థితులపై వార్నర్‌కు మంచి అనుభవం ఉంది. మిడిలార్డర్‌లో మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్ ఆడనుండగా కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలోకి దిగనున్నాడు. స్మిత్ సూపర్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో పీటర్ హ్యాండ్‌స్కోంబ్ ఆడే అవకాశం ఉంది. గ్రీన్ గైర్హాజరీతో ఆసీస్‌కు ఓ బౌలింగ్ ఆప్షన్ తగ్గనుంది. జోష్ హాజెల్ వుడ్ గాయంపై క్లారిటీ లేకపోయినప్పటికీ దూరమైతే స్కాట్ బోలాండ్ జట్టులోకి రానున్నాడు. అతనికి అన్‌క్యాప్ ప్లేయర్ లాన్స్ మోరీస్ పోటీ ఎదురవనుంది. నాథన్ లియోన్‌కు అండగా అష్టన్ అగర్, అనామక ప్లేయర్ టోడ్ మర్ఫీ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసీస్ సైతం ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గ్రీన్ స్థానంలో ఆల్‌రౌండర్ కావాలనుకుంటే ట్రావిడ్ హెడ్ జట్టులోకి వస్తాడు. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, అలెక్స్ క్యారీ, ట్రావిస్ హెడ్, అష్టన్ అగర్, నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్, టోడ్ మర్ఫీలు తుది జట్టులో ఉంటారని అంచనా.

# టీమిండియా, ఆస్ట్రేలియా టెస్టు

## వన్డే సిరీస్ పూర్తి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** ఈ నెల 9 నుంచి భారత్‌లో ఆస్ట్రేలియా జట్ట పర్యటన షురూ కానుంది. ఒకటిన్నర నెల పాటు ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య 4 టెస్టులు, 3 వన్డేలు జరగనున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగే తొలి టెస్టుకు నాగ్‌పూర్ వేదిక కానుంది. టెస్టుల్లో ప్రస్తుతం ఆస్ట్రేలియా నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతుండగా, టీమిండియా రెండో స్థానంలో ఉంది. ఈ టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంటే ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం లభిస్తుంది. ప్రస్తుతం ఐసిసి ప్రపంచ టీ20, వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియానే నెం.1 స్థానంలో ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్ కూడా నెగ్గితే అయిదు రోజుల ఫార్మాట్లోనూ అగ్రపీఠం భారత్ వశమవుతుంది.

టీమిండియా, ఆసీస్ మధ్య మ్యాచ్‌ల వివరాలు తొలి టెస్టు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండో టెస్టు ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఢిల్లీలో ఉంటుంది. మూడో టెస్టు మార్చి 1 నుంచి 5 వరకు ధర్మశాల వేదిక కానుంది. నాలుగో టెస్టు మార్చి 9 నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లో ఉంటుంది. తొలి వన్డే మ్యాచ్ మార్చి 17న ముంబయిలో జరగనుంది.

రెండో వన్డే మార్చి 19న విశాఖపట్నంలో, మూడో వన్డే మార్చి 22 చెన్నైలో జరుగుతుంది. చివరిసారిగా భారత్, ఆసీస్ మధ్య 2020, 21లో టెస్టు సిరీస్ జరగ్గా 2,1తో భారత్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన ఈ సిరీస్ భారతటెస్టు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది.

అంతకుముందు, 2018,19లో 2,1తోనూ, 2016,17లో 2,1తోనూ ఆస్ట్రేలియాపై భారత్ సిరీస్‌లను కైవసం చేసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై జరగనున్న 4 టెస్టుల సిరీస్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది.

# వాణిజ్యం

## ఎయిరిండియా విస్తరణకు టాటాల ఫోకస్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఎయిరిండియా టాటాల గూటికి తిరిగొచ్చి యేడాది గడుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థను కాపాడే బాధ్యతను తిరిగి టాటాలే తీసుకున్నారు. తమ మహారాజాను తిరిగి వెనక్కి కొనుగోలు చేసిన టాటా గ్రూప్ దానిని లాభదాయకమైన కంపెనీగా మార్చే పనిలో పడింది. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఎదిగే క్రమంలో కంపెనీ భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ఇందుకోసం బోయింగ్, ఎయిర్ బస్ సంస్థలకు పెద్ద ఆర్డర్లను అందించింది. వారి నుంచి దాదాపు 200 ఎయిర్ క్రాఫ్టలను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎయిరిండియా దేశీయ దిగ్గజ ప్రభుత్వ బ్యాంకులైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా నుంచి సుమారు రూ.18వేల కోట్ల రుణాన్ని పొందాలని యోచిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రస్తుతం కంపెనీకి ఉన్న అప్పుల స్వల్పకాల రీఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని టాటలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీర్ఘకాలిక రుణ వ్యూహాన్ని ఖరారు చేసే వరకు ఈ చర్యలు ఉపయోగపడతాయని నివేదిక పేర్కొంది. టాటాలు ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన తర్వాత ముందుగా ఫోకస్ పెట్టింది దాని పనితీరును మెరుగుపరచడంపైనే.



ఆన్-టైమ్ పనితీరును మెరుగుపరచడానికి, విమాన వ్యవధి ఆధారంగా భోజనం, సేవా స్థాయిలను ప్రామాణీకరించడానికి ఖాళీలను పూరించింది. దీనికి తోడు ఆపరేటింగ్ ఎఫీషియన్సీని పెంచేందుకు విమానయానంలోని తన అన్ని కంపెనీలను ఏకతాటిపైకి తెచ్చి ఒకటే సంస్థగా మార్చాలని నిర్ణయించింది. దీని వల్ల టాటాలకు ఖర్చులు కూడా తగ్గుతాయి.

## భారత్‌లో వోల్వో ఈవీ ప్లాంట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ వోల్వో ఇండియా దేశీయంగా తన కొత్త ఎలక్ట్రిక్ వాహన తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అధిక డీజిల్, పెట్రోల్ వాహనాల ధరల కారణంగా ఈ యేడాది ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే చైనాకు వెలుపల తమ ఈవీ తయారీ ప్లాంట్ కోసం ప్రణాళిక కలిగి ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ప్లాంటు ఏర్పాటు ఎక్కడ ఉండాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, భారత్‌లో ఏర్పాటు అవకాశాలున్నాయని కంపెనీ గ్లోబల్ సిఇఒ అన్నారు. ప్రధానంగా లాజిస్టిక్ ఖర్చులు, ఇతర ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని ఆసియాలో అవకాశాలను అన్వేషిస్తున్నామని జిమ్ రోవాన్ వెల్లడించారు. గతేఆది కంపెనీ భారత మార్కెట్లో తన వ్యాపారాన్ని విస్తరించాలని ప్రకటించింది. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాల విభాగం నుంచి మూడింట ఒక వంతు ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది.




ఇప్పటికే ఈ విభాగం కింద రెండు డీలర్‌షిప్‌లతో దేశీయంగా ప్లాట్‌ఫామ్‌ను కంపెనీ ప్రారంభించింది. కంపెనీ అంచనాల ప్రకారం సాంప్రదాయ ఇంధన వాహనాలు, ఈవీల ధరలు 2025 నాటికి ఒకే స్థాయిలో ఉండనున్నాయి. దీనివల్ల ఎక్కువ మంది వినియోగదారుల వద్ద ఈవీలు అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది.

## పసిడి ధరలు పైపైకి

**ముంబై, ఫిబ్రవరి 7:** బంగారం కొనే వారికి ఇది ఊహించని షాక్ అనే చెప్పాలి. రికార్డుస్థాయిలో ధరలు పెరుగుతున్నాయి. ఇక మంగళవారం కూడా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి హైదరాబాద్‌లో 10గ్రాముల



బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.250 పెరిగింది.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. కిలో వెండి ధర రూ.74 వేలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,590గా ఉంది. వెండి ధర రూ.71,200గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 57,440రూపాయలుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర 74వేల రూపాయలుగా ఉంది.

## అదానీ పోర్ట్స్ లాభాల్లో 16% క్షీణత

**ముంబై, ఫిబ్రవరి 7:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పోర్ట్స్ వ్యాపారం కూడా మంచి పనితీరుతో ముందుకు సాగుతోంది. అయితే హిండెన్‌బెర్గ్ ఉదంతాం తర్వాత షేర్ల తాకట్టు నుంచి విడిపించాలని గ్రూప్ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం కొంతమేర పెరిగింది. దీంతో చాలా అదానీ కంపెనీల షేర్లు మంగళవారం లాభాల్లోకి వచ్చాయి. అయితే మూడో త్రైమాసిక ఫలితాలను అదానీ పోర్ట్స్ మంగళవారం విడుదల చేసింది. అయితే ఇవి అంచనాలకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోవడంలో పూర్తిగా కంపెనీ వెనకబడింది. విడుదలైన ఫలితాల ప్రకారం త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం మేర క్షీణించి రూ.1,316 కోట్లుగా నమోదైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కంపెనీ ఈ యేడాది నిరాశపరిచినప్పటికీ గత యేడాది ఇదే కాలంలో రూ.1,567 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్కెట్లో బ్రోకరేజ్ సంస్థలు సగటున కంపెనీ మూడవ త్రైమాసికంలో 11.8 శాతం మేర పెరిగి రూ.1,647.1 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశాయి. అయితే యేడాది ప్రాతిపదికన ఆదాయం 25శాతం మేర పెరిగి రూ.4,753 కోట్లకు చేరుకుంది.



కంపెనీ కార్గో వాల్యూమ్ త్రైమాసికంలో ఒక్క శాతం మేర పెరిగి 75.43 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. కంటైనర్ వాల్యూమ్ కూడా రెండు శాతం మేర పెరిగిది. ముంద్రా పోర్టు కాకుండా మిగిలిన కార్గో రవాణా దాదాపుగా 7శాతం మేర పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే ముంద్రా పోర్టు ద్వారా కార్గో రవాణా 4శాతం మేర తగ్గినట్లు తేలింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీలు భారీ రుణ భారాన్ని మోస్తున్నాయని హిండెన్ బెర్గ్‌తో పాటు మరింత మంది చెబుతున్న సంగతి విదితమే. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారం ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని కంపెనీ తన రుణాల చెల్లింపునకు వినియోగించాలని నిర్ణయించింది. దీని ద్వారా కంపెనీ దాదాపు రూ.5వేల కోట్ల రుణాన్ని గడువుకు ముందుగా చెల్లించాలనుకుంటున్నట్లు తెలిపింది.

## స్టాక్ సూచీలకు రెండోరోజూ నష్టాలే

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాలతో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,511.32 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 60,655.14–60,063.49 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 220.86 పాయింట్లు క్షీణించి 60,286.04 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 17,790.10 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి ఇంట్రాడేలో 17,811.15–17,652.55 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి నిఫ్టీ 43.10 పాయింట్లు క్షీణించి 17,721.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాన్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో మంగళవారం కొంత ఉపశమన ర్యాలీ కనిపించింది. తనఖా షేర్లను ముందస్తుగా విడిపించేందుకు రూ.9,200 కోట్ల చెల్లింపులు చేస్తామని అదానీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు మంగళవారం 15.36 శాతం పెరిగి రూ.1,814 వద్ద నిలిచింది. అదానీ విల్మర్ కూడా 4.99



శాతంపెరిగి రూ.399.40 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కూడా లాభాల్లో ముగిసింది.

రామ్‌కో సిమెంట్స్ మూడో త్రైమాసిక ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. లాభంలో 18 శాతం క్షీణత నమోదైంది. ఇంధనం, విద్యుత్ సహా నిర్వహణ వ్యయాలు పెరగడమే దీనికి కారణమని తెలిపింది. కంపెనీ షేరు 2.59 శాతం పెరిగి రూ.701.20 వద్ద నిలిచింది.

## చాట్‌జిపిటికు పోటీగా గూగుల్ బార్డ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గూగుల్‌కి సవాల్‌గా దూసుకొచ్చిన చాట్‌జిపిటికి షాకింగ్ న్యూస్. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులతో శరవేగంగా వస్తున్న చాట్‌జిపిటి ఓపెన్‌ఎఐకి చెక్ చెప్పేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. చాట్‌జిపిటికి పోటీగా సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సరికొత్త ఎఐ బేస్డ్ చాట్‌బాట్ 'బార్డ్'ను తీసుకొస్తోంది. దీనికి సంబంధించిన టెస్టింగ్‌ను కూడా మొదలుపెట్టింది. అతి త్వరలోనే దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది. వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ కోసం ఈ ఏఐ సర్వీస్ ఎల్ఎఎండిఎ (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్) ద్వారా అందిస్తోందని పేర్కొన్నారు. తమ విశాలమైన భాషా మోడల్స్ ఇది గొప్ప పవర్ ఇంటిలిజెన్స్, క్రియేటివిటీ కలబోతగా ఉంటుందన్నారు. కాగా టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లను అధిగమించి చరిత్రలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా చాట్‌జిపిటి వార్తల్లో నిలిచింది.




బార్డ్‌ను రిలీజ్ ఓపెన్ చేస్తున్నామని, దీని తర్వాత త్వరలోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రకటించిన ఆయన రానున్న కొద్ది వారాల్లోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని తెలిపారు. అలాగే ఏఐ వ్యవస్థలలో ఒకటైన ఆంత్రోపిక్‌లో గూగుల్ దాదాపు 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు పిచాయ్ చెప్పారు. నిజానికి ప్రయోగాత్మక సంభాషణ కృత్రిమ మేధతో కూడిన సర్వీస్ బార్డ్‌ను రెండేళ్ల క్రితమే గూగుల్ ఆవిష్కరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.